చైతన్యరథం

# ప్రగతి పథంలో ప్రజా ప్రభుత్వం

విధ్వంసం నుంచి వికాసానికి...

శిధిలాల నుంచి శిఖరాలకు...

నవ్యాంధ్ర నుంచి స్వర్ణాంధ్రకు...

5కోట్ల ప్రజల కలల సాకారానికి...

అన్నదాత సుఖీభవ

ఎన్టీఆర్ భరోసా

తల్లికి వందనం

దీపం 2.0

స్త్రీ శక్తి

మత్స్యకారుల సేవలో

మన ఇల్లు మన గౌరవం

## 2 ఏళ్ళ నమ్మకం

## అభివృద్ధి, సంక్షేమం

మనమిత్ర Whatsapp Governance

#డ్రగ్స్ వద్దు బ్రో DRUGS FREE ANDHRA

| ₹23 లక్షల కోట్ల పెట్టుబడులు | 20 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు |
|---|---|




## ఈ నమ్మకమే కూటమి ఘన విజయం

శుక్రవారం 12 జూన్ 2026
https://www.telugudesam.org



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





## నేడు విశాఖకు లోకేష్

మంత్రి నారా లోకేష్ శుక్రవారం సాయంత్రం 5 గంటలకు విశాఖపట్నం రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో జరిగే 'డిజీ100ఎక్స్ ఏపీ' సదస్సులో పాల్గొంటారు.



### వికసిత్ భారత్‌కు

# స్వర్ణాంధ్ర విజన్

వికసిత్ భారత్‌కు స్వర్ణాంధ్ర విజన్ అనుసంధానం ద్వారా భారత్‌ను ప్రపంచంలో పోటీ ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు రోడ్ మ్యాప్ సిద్ధం చేసినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో స్వర్ణాంధ్ర 2047 విజన్‌ను ఆవిష్కరించారు. ముందుగా 12 ఏళ్ల పాలనపై మోదీకి అభినందనలు తెలిపారు. భౌగోళిక రాజకీయ అనిశ్చితి పరిస్థితులు ఉన్నా భారత్ ప్రపంచం లోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవత రించింది. వికసిత్ భారత్ 2047 రూపకల్పనలో కేంద్ర, రాష్ట్రాల మధ్య నిరంతర భాగస్వామ్యం అవసరం. ఈ లక్ష్య సాధనకు నీతి ఆయోగ్‌తో కలిసి పనిచేసేందుకు ఏపీ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు.

- పోటీ ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు రోడ్‌మ్యాప్
- అభివృద్ధికి మానవ వనరులే పునాదిగా రూపకల్పన
- రియల్ టైమ్‌లో ప్రజలకు సమాచారం ఇస్తున్నాం
- పారదర్శకంగా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలు
- పెట్టుబడుల ఆకర్షణలో ఆరోగ్యకరమైన పోటీ ఉండాలి
- కేంద్ర, రాష్ట్రాల మధ్య నిరంతర భాగస్వామ్యం అవసరం
- నీతి ఆయోగ్‌తో కలిసి పనిచేసేందుకు ఏపీ సిద్ధం
- 11వ గవర్నింగ్ కౌన్సిల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు
- 12 ఏళ్ల ప్రస్థానంపై ప్రధాని మోదీకి అభినందనలు
- అనిశ్చితిలోనూ దూసుకెళుతున్నారని ప్రశంసల వర్షం

2



## రాజ్యసభకు కూటమి అభ్యర్థుల ఏకగ్రీవం

ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు టీడీపీ, జనసేనకు చెందిన నలుగురు అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. నామినేషన్ల ఉపసం హరణకు గడువు పూర్తి కావడం, నాలుగు స్థానాలకు నలుగురు అభ్యర్థులే పోటీలో నిలవడంతో వారి ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. టీటీపీ నుంచి సానా సతీశ్, బాష్యం రామకృష్ణ, చింతకాయల విజయ్ పోటీలో నిలవగా.. జనసేన నుంచి లింగమనేని రమేష్ నామినేషన్ వేశారు. పోటీలో నలుగురు అభ్యర్థులే ఉండడంతో వారి ఎన్నిక ఖరారైంది. కాగా బాష్యం రామకృష్ణ, చింతకాయల విజయ్ గురువారం సీఎం చంద్రబాబును క్యాంపుకార్యాలయంలో కలిశారు. వారిని సీఎం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

3

### మంగళగిరి లక్ష్మీ నరసింహస్వామి

## ఆలయ జీర్ణోద్ధరణ పనులకు శ్రీకారం

మంగళగిరి దిగువ సన్నిధిలోని ప్రసిద్ధ వైష్ణవ దివ్యక్షేత్రం లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం జీర్ణోద్ధరణ, పలు అభివృద్ధి పనులకు రూ.6 కోట్ల వ్యయంతో శ్రీకారం చుట్టారు. ఆలయ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యలపై ఉండవల్లి నివాసంలో అధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష నిర్వహించి పనులకు ఆమోదం తెలిపారు. జూలై 3వ తేదీన ఆయా పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

3

అధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష



## అక్టోబర్‌లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్

- డిసెంబర్‌లో పరీక్షలు..అభ్యర్థులు సన్నద్ధం కావాలి
- గత డీఎస్సీ ఎంపికల్లో అక్రమాలకు తావులేదు
- పూర్తి పారదర్శకతతోనే నియామక ప్రక్రియ
- రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్



రాష్ట్రంలో ఉపాధ్యాయ నియామకాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది నిరుద్యోగ యువతకు ప్రభుత్వం మరోసారి శుభవార్త చెప్పింది. జాబ్ క్యాలెండర్‌కు అనుగుణంగా అక్టోబర్‌లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించినట్టు విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. గురువారం సచివాలయం ప్రచార విభాగంలో రాష్ట్ర క్రీడల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, శాప్ వైస్‌చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ భరణితో కలిసి డీఎస్సీ-2025 నియామకాలపై మరొకసారి సమగ్ర వివరణ ఇచ్చారు. హారిజాంటల్ రిజర్వేషన్లు, స్పోర్ట్స్ కోటా, దివ్యాంగుల కోటాపై తప్పుడు ప్రచారాల్లో ఏమాత్రం నిజం లేదని స్పష్టం చేశారు.

6

### పారదర్శకతతో

## మెగా డీఎస్సీ



- 16,347 మంది కుటుంబాల జీవితాలు మారాయి
- దగా డీఎస్సీకి పాల్పడిన జగన్‌కు మాట్లాడే హక్కు లేదు
- వక్రీకరించడం యువతకు అన్యాయం చేయడమే
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆగ్రహం

7

## "నవ్వి పోదురుగాక.. నాకేటి సిగ్గు"



- ఇదీ జగన్‌రెడ్డి ప్రెస్‌మీట్ చందం
- గొడ్డలిపార్టీ కంటే తీవ్రవాదులు, ఉగ్రవాదులే నయం
- అత్యంత పారదర్శకంగా సాగిన డీఎస్సీపై విమర్శలా?
- రేపు తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో బహిరంగ చర్చకు సవాల్
- దమ్ముంటే రండి, లేకపోతే క్షమాపణ చెప్పండి
- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ధ్వజం
- స్పోర్ట్స్ కోటాపై ఆధారాలతో కౌంటర్

9

చైతన్యరథం




# వికసిత్ భారత్‌కు స్వర్ణాంధ్ర విజన్ మిళితం

- పోటీ ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు రోడ్‌మ్యాప్
- అభివృద్ధికి మానవ వనరులే పునాదిగా రూపకల్పన
- రియల్ టైమ్‌లో ప్రజలకు సమాచారం ఇస్తున్నాం
- పారదర్శకంగా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలు
- పెట్టుబడుల ఆకర్షణలో ఆరోగ్యకరమైన పోటీ ఉండాలి
- కేంద్ర, రాష్ట్రాల మధ్య నిరంతర భాగస్వామ్యం అవసరం
- నీతి ఆయోగ్‌తో కలిసి పనిచేసేందుకు ఏపీ సిద్ధం
- 11వ గవర్నింగ్ కౌన్సిల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు
- 12 ఏళ్ల ప్రస్థానంపై ప్రధాని మోదీకి అభినందనలు
- అనిశ్చితిలోనూ దూసుకెళుతున్నారని ప్రశంసల వర్షం



ఢిల్లీ: వికసిత్ భారత్‌కు స్వర్ణాంధ్ర విజన్ అనుసంధానం ద్వారా భారత్‌ను ప్రపంచంలో పోటీ ఆర్థిక వ్యవస్థగా మార్చేం దుకు రోడ్‌మ్యాప్ సిద్ధం చేసినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం గురువారం జరిగింది. 'వికసిత భారత్ 2047కోసం సమగ్ర మానవాభివృద్ధి' అనే ప్రధాన థీమ్‌తో జరుగుతున్న ఈ సమావేశానికి దేశంలోని ముఖ్యమంత్రులు హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాల నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు, రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. వికసిత్ భారత్‌తో పాటు స్వర్ణాంధ్ర 2047 విజన్‌ను తన ప్రసంగంలో చంద్రబాబు ఆవిష్కరించారు. ముందుగా ప్రధానమంత్రిగా 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న ప్రధాని నరేంద్ర మోదీకి అభినందనలు తెలిపారు. పాలసీ పెరాలసిస్ నుంచి గత దశాబ్దకాలంగా భారత్ పాలసీ గ్రోత్ వైపుగా అడుగు లు వేసింది. మోదీ హయాంలో డిజిటల్ ఇండియా, జన్‌ధన్, ఆధార్, యూపీఐ, మేక్ ఇన్ ఇండియా లాంటి కార్యక్రమాలు వచ్చాయి. సరళీకరణ, పాలనా సంస్కరణలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లు భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితి పరిస్థితులు ఉన్నా భారత్ ప్రపంచం లోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవత రించిందని పేర్కొన్నారు.

## వికసిత్ భారత్‌కు స్వర్ణాంధ్ర విజన్ అనుసంధానం

ప్రధాని మోదీ రూపకల్పన చేసిన వికసిత్ భారత్ 2047కు ఏపీ కూడా స్వర్ణాంధ్ర విజన్‌ను అనుసంధానం చేశాం. అభివృద్ధికి మానవ వనరులే పునాదిగా స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపకల్పన జరిగింది. పేదరిక నిర్మూలన, నైపుణ్యం, ఉపాధి, నీటి- ఇంధన భద్రత, అగ్రి-టెక్, గ్లోబల్ లాజిస్టిక్స్, డీప్-టెక్ లాంటి 10 సూత్రాలను భాగం చేశాం. ఈ లక్ష్యాలను చేరుకునేందుకు సాంకే తికత, పారదర్శక డేటా డ్రైవెన్ పాలనా వ్యవస్థను ఏర్పాటు చేశాం. ఆర్టీజీఎస్ ద్వారా కీ పెర్ఫార్మెన్సు ఇండికేటర్లను పర్యవేక్షి స్తున్నాం. వాతావరణం, పంటల స్థితిగతులు, భూగర్భ జలాల వంటి 41 రకాల సమాచారాన్ని రియల్ టైమ్‌లో విశ్లేషించి ప్రజలకు సమాచారం ఇస్తున్నామని వివరించారు.

## పారదర్శకంగా ప్రభుత్వ సేవలు

మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ యాప్ ద్వారా ప్రభుత్వ సేవలు పారదర్శకంగా ప్రజల ఇంటివద్దనే అందిస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో గడచిన రెండేళ్లలో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. పెట్టుబడులను ఆకర్షించటం లో రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని, అస్థిరమైన విధానాలు మేలు చేయవని తెలిపారు. అత్యుత్తమ స్థాయి మౌలిక సదుపాయాలు, వేగంగా అనుమతుల జారీ లాంటి స్థిరమైన వాతావరణం కల్పనపై దృష్టి పెట్టాలని రాష్ట్రాలకు సూచించారు. గృహ నిర్మాణం, పారిశుద్ధ్యం, కుళాయి నీరు, వంట గ్యాస్, విద్యుత్, డిజిటల్ కనెక్టివిటీ, డీబీటీ లాంటి అవసరాలను ప్రజలకు అందించాలన్నదే తమ లక్ష్యం. పీ4 లాంటి కార్యక్రమం ద్వారా సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించే ప్రయత్నం చేస్తున్నా మని వివరించారు.

## సంజీవనితో డిజిటల్ హెల్త్ రికార్డులు

ప్రజల వైద్యారోగ్య పరిరక్షణకు సంజీవని అనే వినూత్న కార్యక్రమం ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తున్నాం. ఆయుష్మాన్ భారత్‌తో అనుసంధానించటం ద్వారా ప్రతిఒక్కరికీ ఆరోగ్య రక్షణ అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. యోగా, మెడిటేషన్ లాంటి ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రజల్లోకి తీసుకె ళ్లేలా మానవ వనరుల అభివృద్ధిపై దృష్టిపెట్టాం. విద్యారంగంలో ప్రాథమిక అభ్యాసం నుంచి ఉన్నత విద్య వరకూ సమూల సంస్కరణలు చేపట్టాం. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంతో పాటు ఏఐ ఆధారిత అడాప్టివ్ లెర్నింగ్ వ్యవస్థలతో ఫలితాలను మెరుగుపరుస్తున్నాం. వర్క్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ మోడల్ విద్యార్థు లు చదువుకుంటూనే నైపుణ్యాలు పొందుతున్నారు.

## పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ రూపొందిస్తున్నాం

నైపుణ్యం వెబ్ పోర్టల్, పీఎం సేతు ద్వారా ఏఐ, క్వాంటం టెక్నాలజీస్ లాంటి రంగాల్లో యువతను సిద్ధం చేస్తున్నాం. రాష్ట్రం లో సంతానోత్పత్తి రేటు 1.5 కంటే తక్కువకు పడిపోవడం వల్ల పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. భవిష్యత్తులో ఆర్థిక, మానవవనరుల కొరత ఏర్పడకుండా ఏపీలో పాపులేషన్ మేనేజ్ మెంట్ పాలసీ రూపొందిస్తున్నాం. దీనిపై జాతీయ స్థాయిలో కార్యాచరణ అవసరమని పేర్కొన్నారు. వికసిత్ భారత్ 2047 రూపకల్పనలో కేంద్ర, రాష్ట్రాల మధ్య నిరంతర భాగస్వామ్యం అవసరం. ఈ లక్ష్య సాధనకు నీతి ఆయోగ్‌తో కలిసి పనిచేసేందుకు ఏపీ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు.



చైతన్యరథం

# మంగళగిరి లక్ష్మీ నరసింహస్వామి

# ఆలయ జీర్ణోద్ధరణ పనులకు శ్రీకారం





- శ్రీకృష్ణదేవరాయ మండపం పునరుద్ధరణ
- యాగశాల, గంట మండపం పునర్నిర్మాణం
- పనులకు జూలై 3న శంకుస్థాపన
- అధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష

అమరావతి/ఉండవల్లి(చైతన్యరథం): మంగళగిరి దిగువ సన్నిధిలోని ప్రసిద్ధ వైష్ణవ దివ్యక్షేత్రం లక్ష్మీ నరసింహస్వామి దేవా లయం జీర్ణోద్ధరణ, పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు ఆలయ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యలపై ఉండవల్లి నివాసంలో అధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష నిర్వహించారు. అధికారులు తమ ప్రతిపాదనలను పవర్ పాయిం ట్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆలయంలోని శ్రీకృష్ణదేవరాయ మండపం పునరుద్ధరణతో పాటు యాగశాల, గంట మండపం పునర్నిర్మాణం, వాహనశాల నూతన నిర్మాణానికి సమావేశంలో ఆమోదం తెలిపారు. ఆయా జీర్ణోద్ధరణ, అభివృద్ధి పనులను ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా చేపట్టాలని లోకేష్ ఆదేశించారు. ఆలయం వెలుపల చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపైనా పలు సూచనలు చేశారు. ఆలయాన్ని అభి వృద్ధి చేసే అవకాశం జీవితంలో ఒక్కసారి మాత్రమే వస్తుందని, భక్తులు సంతృప్తి చెందేలా పకడ్బందీ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని లోకేష్ దిశానిర్దేశం చేశారు. రూ.6కోట్ల వ్యయంతో మంగళగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పలు జీర్ణోద్ధ రణ, అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. జూలై 3వ తేదీన ఆయా పనులకు శంకుస్థాపన చేయనున్నారు. దాతల నుంచి విరాళాల సేకరణపైనా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్, ఆలయ ఈవో కోగంటి సునీల్‌కుమార్, ఎండోమెంట్ చీఫ్ ఇంజనీర్ జి.శేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఇంజనీర్ మోహన్, వాస్తుశిల్పి పరమేశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభకు కూటమి అభ్యర్థుల ఏకగ్రీవం



అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు టీడీపీ, జనసేనకు చెందిన నలుగురు అభ్యర్థులు ఏకగ్రీవమ య్యారు. నామినేషన్ల ఉపసంహరణకు గడువు పూర్తి కావడం, నాలుగు స్థానాలకు నలుగురు అభ్యర్థులే పోటీలో నిలవడంతో వారి ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. టీటీపీ నుంచి సానా సతీశ్, బాష్యం రామకృష్ణ, చింతకాయల విజయ్ పోటీలో నిలవగా.. జనసేన నుంచి లింగమనేని రమేశ్ నామినేషన్ వేశారు. పోటీలో నలుగురు అభ్యర్థులే ఉండడంతో వారి ఎన్నిక ఖరారైంది. ఆంధ్రప్రదేశ్ సహా 10 రాష్ట్రాల్లోని రాజ్యసభ స్థానాలకు జూన్ 1న భారత ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. దీని ప్రకారం జూన్ 18న మొత్తం 27 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ తెలిపిం ది. జూన్, జూలైలో 24 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది. అలాగే పదవీకాలం ముగియకుండానే ఖాళీ అయిన మరో మూడు స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఈ మేరకు జూన్ 1 నుంచి 8వ తేదీ వరకూ నామినేషన్లు స్వీకరించింది. గురువారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసింది. జూన్ 20 నాటికి ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయ నున్నట్లు ఈసీ వెల్లడించింది.

## స్టాఫ్‌నర్సుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

అమరావతి(చైతన్యరథం): స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. 419 స్టాఫ్ నర్సుల పోస్టులను భర్తీ చేయనుంది. 110 మల్టీ రిహాబిలిటేషన్ వర్కర్, ఫార్మసిస్టుల పోస్టులకు కూడా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోస్టులను ఒప్పంద విధానం లో భర్తీ చేయనున్నట్లు విడుదల చేసిన నోటిఫికేషన్‌లో వైద్య ఆరోగ్య శాఖ స్పష్టం చేసింది. జూన్ 13వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని అర్హులైన అభ్యర్థులకు సూచించింది. జూన్ 30వ తేదీ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ అని ప్రకటించింది. ఈ స్టాఫ్ నర్సుల పోస్టులను పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వాసు పత్రుల్లో ఎస్సీడీ క్లినిక్‌లు, న్యూట్రిషన్ రికవరీ సెంటర్లు, నియో నేటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు, డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్లతో పాటు వివిధ విభాగాల్లో భర్తీ చేయనున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ వివరించింది.

## శ్రీవారి అన్నప్రసాదం ట్రస్ట్ రికార్డ్

## రూ.2,500 కోట్లు దాటిన ఫిక్స్‌డ్ డిపాజిట్లు

తిరుమల(చైతన్యరథం): తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలో 1985లో ప్రారంభమైన నిత్యాన్నదాన పథకం ప్రస్తుతం శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టు ఆధ్వర్యంలో అమలవుతోంది. శ్రీ వారి సన్నిధిలో అన్నదాన మహాయజ్ఞం నిరంతరాయంగా కొనసాగుతోంది. భక్తు ల విరాళాలతో శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టు ఫిక్స్‌డ్ డిపాజిట్లు తొలి సారిగా రూ.2,500కోట్లు దాటినట్లు టీటీడీ వెల్లడించింది. ట్రస్టుకు వచ్చే రోజు వారీ విరాళాలు, ఈ నిధుల నుంచి వచ్చే వడ్డీతో నిత్యం లక్షల మంది భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డిస్తోంది. ఈ ఏడాది జనవరి నుంచి మే వరకు 4.40 కోట్ల మందికి పైగా భక్తులకు ఈ సేవలందిం చారు. తరిగొండ వెంగమాంబ కేంద్రం తోపాటు అక్షయకిచెన్ ద్వారా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్టుమెంట్లు, నారా యణగిరి షెడ్లు, క్యూలైన్ల వెలుపల ఏర్పా టు చేసిన కేంద్రాలు, పీఏసీ భవనాలు తదితర ప్రాంతాల్లో భక్తులకు ఆహార పదార్థాలు సరఫరా చేస్తున్నారు. సాధా రణ రోజుల్లో 1.80-1.90లక్షల మంది భక్తులు స్వీకరిస్తుండగా వారాంతాల్లో ఈ సంఖ్య మూడు లక్షలకు మించి ఉంటోం ది. మూడు నెలల సగటు ప్రకారం రోజు కు సుమారు 70వేల మందికి పాలు, టీ, కాఫీ వంటి పానీయాలు.. 60,200 మందికి అల్పాహారం, 99,500 మంది కి మధ్యాహ్న భోజనం, 56,700 మం దికి రాత్రి భోజనం వడ్డించారు. కాగా భక్తులకు అందించే వసతులు మెరుగు పరిచారు. కూటమి ప్రభుత్వం వచ్చా క భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుం డా రికార్డుస్థాయిలో దర్శనాలు కొనసా గుతున్నాయి. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో భక్తుల రద్దీని నియంత్రిస్తున్నారు. భక్తులకు నాణ్యమైన ఆహారం అందిం చేందుకు టీటీడీ విశేషంగా కృషిచేస్తోం ది. ఆహారానికి రోజుకు రూ.44 లక్షలు అవసరం. 2024లో వకుళమాత సెంట్ర ల్ కిచెన్‌ను ప్రారంభించి అదనంగా 28 ప్రాంతాలకు ఆహార పంపిణీ సేవలను విస్తరించారు.

నూతనంగా ప్రారంభించిన పీఏసీ-5 వేంకటాద్రి నిలయంలో సుమారు 1,500 మంది ఒకే సారి భోజనం చేసే సామర్థ్యంతో కొత్త డైనింగ్‌ను అందు బాటులోకి తీసుకొచ్చారు. రోజుకు 2 లక్షల మందికి ఆహారం తయారు చేయ గల సామర్థ్యంతో కొత్త శాటిలైట్ ఆటో మేటెడ్ కిచెన్ నిర్మాణానికి చర్యలు శర వేగంగా సాగుతున్నాయి.








# రెండేళ్ల అచ్చెన్న పాలనకు ప్రశంసలు

- వ్యవసాయానికి పెద్దపీట... అభివృద్ధికి కొత్త బాటలతో రెండేళ్ల పాలన ప్రత్యేకత
- టెక్కలి నియోజకవర్గంలో వందల కోట్ల పనులకు శ్రీకారం
- ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష సహకారంతో అభివృద్ధి



నిమ్మాడ (చైతన్యరథం): గతం కన్నా భిన్నంగా ఉంటే అది ఒక కొత్త చరిత్రకు కారణం అవుతుంది. కొత్త ఆలోచనకు నాంది అవుతుంది. రెండేళ్ల కూటమి పాలనలో అభివృద్ధి, వికాసం రెండు కళ్లుగా కొనసాగుతున్నాయి. వికాసం అంటే విజ్ఞానానికి సంబంధించిన అంశం... అభివృద్ధి అంటే కేవలం సామాజిక అభివృద్ధితో పాటే ప్రభుత్వ ఆస్తుల విస్తరణ వాటి వినియోగం, వాటిలో చేయాల్సిన మార్పులు, కొత్త భవనాల కూర్పు అన్నవి ఎంతో బాగున్నాయి అని కింజరాపు అభిమానులే కాదు నియోజకవర్గ ప్రజలు సైతం చెబుతున్నారు.

## గ్రామీణ రహదారుల అభివృద్ధే ధ్యేయం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధిపై మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేక దృష్టిసారించారు.మారుమూల ప్రాంతాలను సైతం కలిపే విధంగా రహదారులను విస్తరించారు. కోటబొమ్మాళి, టెక్కలి, సంతబొమ్మాళి ప్రాంతాల్లో రూ.700 కోట్లతో ప్రధాన రహదారుల విస్తరణకు శ్రీకారం చేశారు. రూ.2కోట్లు వెచ్చించి కోటబొమ్మాళి ఎత్తిపోతల పథకానికి సంబంధించి ట్రాన్స్ ఫార్మర్ పునరుద్ధరణకు నిధులు కేటాయించి సంబంధిత ప్రక్రియకు ప్రాణంపోశారు. కోట బొమ్మాళిలో చీపుర్లపాడు వద్ద రూ.10కోట్లతో ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన చేశారు. సంతబోమ్మాళి, టెక్కలి మండలాల్లో ఎత్తిపోతల పథకాలపై దృష్టి సారించారు. రూ.7.88కోట్లతో కొండపేట, మదన గోపాలసాగరం ఎత్తిపోతల పథకాల పునరుద్ధణకు నిధులు మంజూరు చేయించారు.

## పేదలకు సీఎంఆర్ఎఫ్‌తో భరోసా

టెక్కలి నియోజకవర్గ ప్రజలు ఎవ్వరైనా సరే ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్థిస్తే చాలు సాయం అందించాలనే సంకల్పంతో మంత్రి అచ్చెన్నాయుడు పనిచేస్తున్నారు. ఇప్పటి వరకూ 370మంది బాధితులకు రూ.3.36 కోట్లు మేర సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయించి సరికొత్త రికార్డు నిలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎవ్వరైనా సాయం కావాలంటే 24 గంటలూ అందుబాటులో ఉండేవిధంగా కార్యాలయ సిబ్బందిని అందుబాటులో ఉంచి వారితో పనిచేయిస్తున్నారు. దీర్ఘ కాలిక వ్యాధులతో సతమతమౌతు... రోడ్డు ప్రమాదాల కారణంగా మంచం పట్టి ఖరీదైన ఆధునిక వైద్యం అందక అవస్థపడే వారికి అండగా.. ఒక పెద్దన్నగా నిలుస్తున్నారు. అనారోగ్యంతో ఇబ్బంది పడేవారిపట్ల మానవతా దృక్పథంతో ఉండాలని పదేపదే మంత్రి అచ్చెన్నాయుడు అధికారులకు సూచిస్తున్నారు.

## విద్యార్థులకు వరం... కోటబొమ్మాళి డిగ్రీ కళాశాల

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వరంగా నిలుస్తోంది కోటబొమ్మాళి డిగ్రీ కళాశాల. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో మంజూరైన డిగ్రీ కళాశాలను... గత వైసీపీ ప్రభుత్వం తన స్వార్థ రాజకీయాతో రద్దు చేసింది. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కోటబొమ్మాళి కళాశాల పనులను పునరుద్ధరించి ఎన్నికల హామీని అచ్చెన్న నిలబెట్టుకున్నారు. ప్రభుత్వ విద్య అందరికీ అందాలలి... ప్రభుత్వ విద్య బలోపేతం కావాలనే నినాదంతో నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రభుత్వ బడులకు పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు... విద్యార్థులు పెద్దఎత్తున ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు చొరవ తీసుకుంటున్నారు. పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకం నాణ్యతను పరిశీలించడంతో పాటు... చిన్నారులతో కలిసి భోజనం చేస్తూ వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. ప్రభుత్వ లక్ష్యాలను అధికారులకు పదేపదే వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను ప్రోత్సాహిస్తున్నారు.





## ప్రాజెక్టులపై నిరంతర పర్యవేక్షణ

ప్రతి ఇంటికీ రక్షిత మంచి నీరు అందించే పథకంపై శ్రద్ధ వహించి రూ.650 కోట్లు మంజూరు చేయించారు. సాగు, తాగు నీరు విషయమై.. మరిన్ని నిధులు మంజూరుకు కృషి చేస్తూనే... ఎప్పటికప్పుడు వంశధార లాంటి కీలక ప్రాజెక్టుల నిర్వహణపై దృష్టి నిలుపుతున్నారు. మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ గ్రామీణ రహదారుల విస్తరణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. కోటబొమ్మాళిలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి 80 లక్షల రూపాయలు మంజూరు, కొత్త ట్రెజరీ భవనం ప్రారంభం వంటి కార్యక్రమాలు చేపట్టారు.

## వైద్యారోగ్యానికి పెద్ద పీట

టెక్కలిలో రూ.15కోట్లతో 50 బెడ్‌లు ఆయుష్ ఆస్పత్రికి నిధులు మంజూరు చేశారు. ఈ ఆస్పత్రి నిర్మాణం పూర్తైతే ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. టెక్కలి కేంద్రంగా ఉన్న జిల్లా ఆస్పత్రిపై కూడా నిరంతరం దృష్టి సారిస్తూ సిబ్బంది పనితీరుపై ఆరా తీస్తూ, సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తూ పేదలకు వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు.

## మార్కెట్ యార్డుకు నిధులు..

కోటబొమ్మాళి మండలం, చీపుర్లపాడు వద్ద నూతన మార్కెట్ యార్డు మంజూరుకు కృషి చేశారు. ఇందులో భాగంగా నాలుగు అభివృద్ధి పనుల కోసం రూ,3.20 కోట్ల ఇరవై లక్షల రూపాయలు కేటాయించారు. దీంతో ఇక్కడ ప్రజల మన్ననలు అందుకున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతిపాదనల దశలోనే ఉన్న పనులకు సైతం నిధులు తీసుకుని వచ్చి విపక్షాల నోరు మూయిస్తున్న ఘనత అచ్చెన్నదే కావడం విశేషం.

## ఆధ్యాత్మిక విస్తృతిలో భాగంగా

టెంపుల్ టూరిజంకు ప్రాధాన్యం ఇస్తూ.. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఆలయానికి ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేయించారు. అలానే ఇక్కడి పండుగలను ప్రభుత్వ పండుగలుగా అధికారికంగా గుర్తింపు వచ్చేలా కృషి చేసి, టెంపుల్ టూరిజంకు ప్రాధాన్యం ఇస్తూ.. ఎన్నడూ లేని విధంగా స్థానిక సంప్రదాయాలకు పట్టం కట్టిన వైనం శుభ పరిణామం. నిన్నమొన్నటి వేళ కొత్తమ్మతల్లి ఉత్సవాలు ఎంతో వైభవంగా జరిగాయి.

## విపక్ష శ్రేణులను సైతం విస్మయపరుస్తూ

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శ్రీకాకుళంలో ఆధ్యాత్మిక క్షేత్రం ఎండల మల్లికార్జుని ఆలయానికి రూ.3 కోట్ల మేర నిధులు మంజూరు చేయించి పలు అభివృద్ధి పనులు చేపట్టారు. టెక్కలి పట్టుమహాదేవి కోనేరును రెండు విడతల్లో అభివృద్ధి చేయాలన్న తలంపులో భాగంగా, రూ.12 కోట్లలతో అభివృద్ధి పనులకు పరిపాలన అనుమతులు సైతం సాధించారు. మాటలతోనే కాకుండా... చెప్పిన పనులు చెప్పినట్లు చేసి చూపించి విపక్ష శ్రేణులను మనస్సులను సైతం గెలుచుకుంటున్నారు. రెండేళ్ల పాలనలో అటు పార్టీ శ్రేణులనూ ఇటు ప్రజలనూ సమన్వయ పరిచి కొత్త ప్రగతి అందుకున్నారు. వివాద రహితులుగా ఉంటూ, కూటమి పెద్ద చంద్రబాబు సంకల్పానికి నిదర్శనం అయి నిలిచారు.

## ఫైళ్ల పరిష్కారంలో వేగం... పెండింగ్ క్లియరెన్స్‌లో రాష్ట్రంలోనే అగ్రస్థానం

టెక్కలి నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, ప్రతి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో ప్రతిరోజూ జిల్లా నలుమూలల నుంచి వచ్చే ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారిని ఆప్యాయంగా పలకరిస్తున్నారు. ప్రజలు అందజేసే వినతిపత్రాలను స్వయంగా పరిశీలించి, సాధ్యమైనంత మేరకు తక్షణ పరిష్కారం లభించేలా సంబంధిత అధికారులను ఆదేశిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న చొరవ, పరిపాలనలో కనబరుస్తున్న సమర్థతకు విశేష ప్రశంసలు లభిస్తున్నాయి. ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైతం మంత్రి అచ్చెన్నాయుడు పనితీరును ప్రత్యేకంగా అభినందించారు. ఫైళ్ల పరిష్కారంలో వేగం, పెండింగ్ అంశాల క్లియరెన్స్‌లో సమర్థ నిర్వహణతో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచారు. ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలు, సంక్షేమ పథకాల పర్యవేక్షణలో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజానాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు మంత్రి అచ్చెన్నాయుడు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, "సేవే ధ్యేయం – ప్రజలే బలం" అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తున్నారు.







చైతన్యరథం

# కొనుగోలులో గణనీయమైన పురోగతి

- **ఎఫ్‌సీవీ పొగాకు పరిస్థితిపై మంత్రి అచ్చెన్న**
- **సహచర మంత్రులు, ఎమ్మెల్యేలతో టెలీకాన్ఫరెన్స్**



అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లో ఎఫ్‌సీవీ పొగాకు వేలం ప్రక్రియ గత పది రోజులుగా మెరుగుదల సంకేతాలను చూపుతోందని రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కొనుగోలుదారుల భాగస్వామ్యం పెరగడం, మార్కెట్‌లో లిక్విడిటీ మెరుగుపడడం, వేలం కేంద్రాల్లో తిరస్కరణలు గణనీయంగా తగ్గడం సానుకూల పరిణామాలన్నారు. పొగాకు కొనుగోలు పరిస్థితిపై గురువారం సహచర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, ఆనం రామనారాయణరెడ్డి, డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, పొగాకు పండించే జిల్లాల ప్రజాప్రతినిధులతో మంత్రి అచ్చెన్నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారుర. జూన్ 11నాటికి టొబాకో బోర్డు ఆధ్వర్యంలోని వేలం వేదికల ద్వారా మొత్తం 15.65 మిలియన్ కిలోగ్రాముల ఎఫ్‌సీవీ పొగాకు మార్కెటింగ్ జరిగిందన్నారు. రాష్ట్రంలోని 16 వేలం కేంద్రాలకు ప్రస్తుతం రోజుకు సుమారు 8,000 బేళ్ల పొగాకు వస్తుండటంతో.. మార్కెటింగ్ ప్రక్రియ సజావుగా సాగడమే కాకుండా కొనుగోలుదారుల పాల్గొనడం మెరుగుపడిందన్నారు. ఇటీవలి కాలంలో అత్యంత ముఖ్యమైన పరిణామం తిరస్కరణలు రిజెక్షన్స్, "నో బిడ్" స్థాయిలు గణనీయంగా తగ్గడమేనని మంత్రి తెలిపారు. గతంలో 30నుంచి 37 శాతం మధ్య ఉన్న తిరస్కరణల శాతం ప్రస్తుతం 20 శాతానికి తగ్గిందన్నారు. ఇది మార్కెట్‌లో పొగాకుకు మెరుగైన ఆదరణ లభిస్తోందనే విషయాన్ని సూచిస్తోందని, అలాగే వ్యాపార అవసరాలకు అనుగుణంగా పొగాకు సరఫరా జరుగుతోందని పేర్కొన్నారు.

ప్రస్తుతం నెలకొన్న మార్కెట్ పరిస్థితులపై సమగ్ర అవగాహన కోసం టొబాకో బోర్డు అన్నివర్గాల భాగస్వాములతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందన్నారు. ఈ నేపథ్యంలో జూన్ 8న వ్యాపారవర్గాలు, ఎగుమతిదారులు, కొనుగోలుదారులు, రైతు ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకుని మార్కెట్‌లో లిక్విడిటీ పెంచేందుకు ఆచరణాత్మక వ్యూహాలపై చర్చించామని తెలిపారు. సమావేశాల్లో కొనుగోలుదారులు, వ్యాపార వర్గాలు అన్ని గ్రేడ్ల పొగాకును సమతుల్యంగా వేలానికి తీసుకువస్తే దేశీయ, ఎగుమతి మార్కెట్ల అవసరాలకు అనుగుణంగా కొనుగోలు మరింత పెంచే అవకాశం ఉంటుందని వెల్లడించారని చెప్పారు. మరోవైపు రైతులు కూడా తిరస్కరణలు తగ్గించి కొనుగోలు నిరంతరాయంగా కొనసాగితే అన్ని గ్రేడ్ల పొగాకును మార్కెట్‌కు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారని వివరించారు. సమావేశాల్లో అన్ని వర్గాల మధ్య సమతుల్య గ్రేడ్ల సరఫరా, కొనుగోలుదారుల భాగస్వామ్యాన్ని పెంచడం, వేలం కేంద్రాలకు నియంత్రిత స్థాయిలో పొగాకు రాకలు ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరంపై విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తమైందన్నారు. ఈ నేపథ్యంలో టొబాకో బోర్డు అన్ని కొనుగోలు సంస్థలతో సమన్వయం చేస్తూ వారానికి కొనుగోలు లక్ష్యాలను నిర్దేశించి, పంటను క్రమబద్ధంగా మార్కెటింగ్ చేయడంతో పాటు రైతుల వద్ద ఉన్న పొగాకు నిల్వలను వేగంగా విక్రయించే దిశగా చర్యలు చేపడుతోందన్నారు. దాదాపు పది రోజుల క్రితం ఉన్న పరిస్థితులతో పోలిస్తే ప్రస్తుతం కొనుగోలు సంస్థలు తమ భాగస్వామ్యాన్ని గణనీయంగా పెంచి మరింత చురుకుగా పొగాకు కొనుగోళ్లు చేపడుతున్నాయని మంత్రి తెలిపారు. దీనివల్ల మార్కెట్‌లో సానుకూల వాతావరణం ఏర్పడి కొనుగోళ్లకు ఊపు వచ్చిందన్నారు. పొగాకు రైతుల ప్రయోజనాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం, టొబాకో బోర్డు పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నాయని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతులు, వ్యాపార వర్గాలు, కొనుగోలుదారుల సహకారం కొనసాగడంతోపాటు టొబాకో బోర్డు చేపడుతున్న చర్యల ఫలితంగా రానున్న వారాల్లో మార్కెట్‌లో లిక్విడిటీ మరింత మెరుగుపడి కొనుగోలు, మార్కెటింగ్ కార్యకలాపాలు మరింత వేగవంతమవుతాయని మంత్రి అచ్చెన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కాంక్షిస్తూ
# తిరుమలలో మంత్రి కొండపల్లి కాలినడక



**కూటమి రెండేళ్ల పాలనకు స్వామివారి ఆశీస్సులు**

విజయనగరం (చైతన్య రథం): రాష్ట్రాభివృద్ధికి, కూటమి ప్రభుత్వానికి తిరుమల స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం ఆయన ఏపీలో కూటమి పాలన విజయవంతంగా రెండేళు పూర్తి చేసుకున్న నేపథ్యంలో అలిపిరి మెట్లమార్గం ద్వారా తిరుమల శ్రీవారి దర్శనానికి బయలుదేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండేళ్లలో శ్రీవారి ఆశీస్సులతో ప్రజలకు ఎంతో మేలు జరిగిందని... రాష్ట్ర ప్రజల శ్రేయస్సును, రాష్ట్రాభివృద్ధిని కాంక్షిస్తూ కాలినడక యాత్ర చేస్తున్నట్టు తెలిపారు. కూటమి ప్రభుత్వానికి రెండేళ్ల పాటు మద్దతుగా నిలిచిన రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా ఆయనకు మరింత శక్తి ఇవ్వాలని శ్రీవారిని కోరుకుంటానని మంత్రి తెలిపారు. భవిష్యత్తులోనూ రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళతామని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# హామీ నిలబెట్టుకున్నారు!

- **రూ.6 కోట్లతో బీటీ రోడ్డు, సోలార్ యూనిట్లు, విద్యుత్ వ్యవస్థ బలోపేతం**
- **'అద్దంకి'లో అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి**



అద్దంకి (చైతన్య రథం): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చుతూ కొప్పెరపాడు నుండి కొత్తూరు, వెలమవారి పాలెం మీదుగా జమ్మలమడక వరకు రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్డును ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గురువారం ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గ పర్యటనలో భాగంగా కొత్తూరు గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ కాలువలను కూడా ప్రజలకు అంకితం చేశారు.

**సోలార్ విద్యుత్‌తో ప్రజలకు, రాష్ట్రానికి ప్రయోజనం**

అనంతరం బల్లికురవ మండలం వెలమవారిపాలెం పంచాయతీ పరిధిలోని జమ్మలమడక, కొత్త జమ్మలమడక ఎస్సీ కాలనీల్లో పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ మూడు గ్రామాల్లో ఇప్పటికే సుమారు 200 మందికి పీఎం సూర్యఘర్ ద్వారా ఉచితంగా రూఫ్‌టాప్ సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోలార్ యూనిట్ల ప్రయోజనాలను చూసి మరిన్ని కుటుంబాలు ముందుకు వస్తున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సోలార్ యూనిట్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. పునరుత్పాదక విద్యుత్ వినియోగం వల్ల ప్రజలకే కాకుండా రాష్ట్రానికీ ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమంతోపాటు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

**ఆర్డీఎస్ఎస్‌తో విద్యుత్ వ్యవస్థ మెరుగు**

వెలమవారిపాలెం, పెద్ద జమ్మలమడక, కొత్తూరు గ్రామాల్లో ఆర్డీఎస్ఎస్ నిధులతో రూ.2.33 కోట్ల వ్యయంతో 752 కొత్త విద్యుత్ స్తంభాలు, ఏడు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. దీంతో విద్యుత్ అంతరాయాలు, లో వోల్టేజ్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. కార్యక్రమం అనంతరం నిర్వహించిన గ్రీవెన్స్‌లో ప్రజల నుండి వినతులు స్వీకరించిన మంత్రి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సీమకు తక్కువ వర్షపాతం

- **కృష్ణా-గుంటూరు జిల్లాల్లో అధికం**
- **రుతుపవనాలపై ఇదీ తాజా అంచనా**
- **వడగాల్పులు, పిడుగులపట్ల అప్రమత్తం**
- **విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక**

అమరావతి (చైతన్య రథం): ఐఎండి సమాచారం, ఆర్టీజిఎస్–అవేర్ పోర్టల్ విశ్లేషణ ప్రకారం శనివారం నైరుతి రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్ రాయలసీమ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు తాకినట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. రానున్న 2–3 రోజులు రాష్ట్రంలో మరింత విస్తరించడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది రుతుపవనాల సీజన్‌లో కురిసే మొత్తం వర్షపాతం సాధారణ స్థాయి కంటే కొంత తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని, అయితే స్థానిక వాతావరణ మార్పులవల్ల కురిసే వర్షాలు ఈ లోటును కొంతమేరకు భర్తీ చేసే అవకాశం ఉందన్నారు. ఈసారి రుతుపవనాల గమనంలో తరచూ విరామాలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. అంటే కొన్ని రోజులపాటు వర్షాలు కురిసి, మరికొన్ని రోజులపాటు వాతావరణం పొడిగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయని తెలిపారు. రైతులు ఈ మార్పులను గమనించి, తదనుగుణంగా తమ పంట ప్రణాళికలను సిద్ధం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

**నైరుతి రుతుపవనాల సీజన్‌లో వర్షపాత సూచనలు**

నైరుతి రుతుపవనాల సీజన్‌లో ఆంధ్రప్రదేశ్‌లో వర్షపాత సూచనలు ఈవిధంగా ఉండనున్నట్టు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని చాలా జిల్లాల్లో ముఖ్యంగా పోలవరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కోనసీమ, కర్నూలు, నంద్యాల, మార్కాపురం, అనంతపురం, వైఎస్ఆర్ కడప, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు, శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో సాధారణంకంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో సాధారణంకంటే ఎక్కువ వర్షపాతం కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, కృష్ణా జిల్లాల్లో సాధారణ వర్షపాతం కురిసే అవకాశం ఉందన్నారు.

**భద్రతా సూచనలు**

ఆకస్మికంగా ఉరుములతో వర్షం పడే సమయంలో ప్రజలు చెట్ల క్రింద, విద్యుత్ స్తంభాలు, *హోర్డింగ్స్ క్రింద నిలబడొద్దని సూచించారు. పొలాల్లో పనిచేసే రైతులు, పశుకాపరులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఆకాశం మేఘావృతమై ఉరుములు వినిపించిన వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. వర్షపు గాలుల వల్ల ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపడి ఉంటే వాటికి వీలైనంత దూరంగా ఉండాలన్నారు.*

చైతన్యరథం

# రొట్టెల పండుగకు రూ.10 కోట్లు

- ఏర్పాట్లపై మంత్రి నారాయణ, ఎమ్మెల్యే కోటంరెడ్డి కసరత్తు
- జూన్ 24లోగా పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశం
- 26నుంచి ఐదు రోజులపాటు నెల్లూరు రోటీ ఫెస్టివల్..
- దర్గావద్ద అధికారులతో సమీక్ష
- పండుగను అంగరంగ వైభవంగా జరిపిస్తామన్న నారాయణ



నెల్లూరు (చైతన్య రథం): 415 సంవత్సరాల చారిత్రక ప్రాశస్త్యం కలిగి, మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన బారాషాహిద్ దర్గా రొట్టెల పండుగ ఏర్పాట్లను నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖామాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ పరిశీలించారు. అనంతరం దర్గా ప్రాంగణంలో మంత్రి ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 26 నుంచి ఐదు రోజుల పాటు జరగనున్న ఈ రోటీ ఫెస్టివల్‌కు దేశ, విదేశాల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, దర్గా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం, వక్ఫ్ బోర్డు, మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో కలిపి మొత్తం 10 కోట్లతో పనులు చేపడుతున్నట్లు మంత్రి ప్రకటించారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజీజ్ ఆధ్వర్యంలో డిజైన్లు ఫైనలైజ్ అయి, ఇప్పటికే టెండర్లు కూడా పూర్తయిన పనులను అత్యంత నాణ్యతతో, సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

**రొట్టెల పండుగకు 2014లో 4 లక్షలుగా ఉన్న భక్తుల సంఖ్య 2019 నాటికి 14 లక్షలకు చేరిందన్నారు**

రొట్టెల పండుగను ఈ ఏడాది అంగరంగ వైభవంగా జరిపిస్తామని మంత్రి తెలిపారు. జూన్ 24వ తేదీలోపు ఏర్పాట్లన్నీ పూర్తి కావాలని డెడ్‌లైన్ విధించారు. ఎక్కడా తాగునీటి కొరత రాకుండా చూడాలని, మొబైల్ టాయిలెట్లతో పాటు శౌచాలయాలను నిరంతరం శుభ్రం చేస్తూ శానిటేషన్ పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యంగా పుణ్యస్నానాలు ఆచరించే ఘాట్ల వద్ద నాచు, పురుగులు లేకుండా తెల్లటి బట్టలతో క్లీన్ చేసే విధానాన్ని కొనసాగించాలని, మహిళలకు, పురుషులకు విడివిడిగా స్నానాల గదులు, కొళాయిలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షలో నగర మేయర్ సుజాతా అశోక్, కార్పొరేషన్ కమిషనర్ నందన్, ఏఎస్పీ దీక్ష, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మరియు వివిధ శాఖల విభాగాధిపతులు పాల్గొన్నారు.

# అక్టోబర్‌లో మెగా డిఎస్సీ నోటిఫికేషన్

- డిసెంబర్‌లో పరీక్షలు.. అభ్యర్థులు సన్నద్ధం కావాలి
- డిఎస్సీ ఎంపికల్లో ఎలాంటి అక్రమాలు లేవు
- పూర్తి పారదర్శకతతోనే నియామక ప్రక్రియ
- రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్




అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో ఉపాధ్యాయ నియామకాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది నిరుద్యోగ యువతకు ప్రభుత్వం మరోసారి శుభవార్త అందించింది. ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌కు అనుగుణంగా అక్టోబర్‌లో మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు, డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించినట్టు రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో రాష్ట్ర క్రీడల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, శాప్ వైస్‌చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ భరణితో కలిసి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ డిఎస్సీ-2025 నియామకాలపై మరొకసారి సమగ్ర వివరణ ఇచ్చారు. డీఎస్సీ-2025 నియామకాల్లో హారిజాంటల్ రిజర్వేషన్లు, స్పోర్ట్స్ కోటా, దివ్యాంగుల కోటా అమలుపై కొందరు అభ్యర్థులు వ్యక్తం చేస్తున్న సందేహాలు, సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాల్లో ఏమాత్రం నిజం లేదని ఆయన స్పష్టం చేశారు.

**2024లో నోటిఫై చేసిన పోస్టులను భర్తీ చేయకపోవడానికి కారణం....**

2024లో నోటిఫై చేసిన సుమారు 6,100 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తికాకపోవడానికి ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయని రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పుల మేరకు హారిజాంటల్ రిజర్వేషన్ల అమలులో పూర్తి చట్టబద్ధత, స్పష్టత, నిబంధనల అనుసరణను నిర్ధారించాల్సిన అవసరం ఏర్పడటంతో పాటు, టెట్-డీఎస్సీ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించి అభ్యర్థులకు ఎటువంటి గందరగోళం లేకుండా పరిపాలనా సౌలభ్యాన్ని కల్పించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ రెండు అంశాల నేపథ్యంలో నియామక ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాల్సి రావడంతో పోస్టుల భర్తీ ఆలస్యమైనట్లు ఆయన స్పష్టం చేశారు.

డిఎస్సీ ప్రక్రియలో పేపర్ లీకేజీకి అవకాశమే లేదు...

డిఎస్సీ నియామక ప్రక్రియ పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడిందని కోన శశిధర్ తెలిపారు. సిస్టమ్‌కు పరిమిత సంఖ్యలో మాత్రమే అధికారిక యాక్సెస్ ఉంటుందని, కేవలం ఇద్దరు నియమిత శాశ్వత ఉద్యోగులు మాత్రమే డేటా అప్‌లోడ్ చేసే అధికారం కలిగి ఉంటారని తెలిపారు. పాస్‌వర్డులు నిరంతరం మార్చబడుతూ ఉంటాయని, అనధికార ప్రవేశానికి అవకాశం లేదని స్పష్టం చేశారు. అందువల్ల డేటా లీకేజీ లేదా పేపర్ లీకేజీకి ఎటువంటి అవకాశం లేదన్నారు.

**మెరిట్ లిస్ట్ తయారీ పూర్తిగా నిబంధనల ప్రకారం...**

డిఎస్సీ ఎంపికల్లో టెట్ మార్కులకు 20 శాతం, డిఎస్సీ మార్కులకు 80 శాతం వెయిటేజీ ఇచ్చి జనరల్ మెరిట్ లిస్ట్ రూపొందించినట్లు ఆయన తెలిపారు. టెట్ మార్కులను ఇప్పటికే అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్ కోసం కాల్ లెటర్ రావడం అంటే అభ్యర్థి ఎంపికైనట్లుగా కాదని ఆయన మరోసారి స్పష్టం చేశారు. హారిజాంటల్ రిజర్వేషన్లు, సర్టిఫికేట్ వెరిఫికేషన్, అర్హత నిర్ధారణ తదితర అంశాల ఆధారంగా తుది ఎంపికలు జరుగుతాయని పేర్కొన్నారు. ఒక అభ్యర్థికి కాల్ లెటర్ వచ్చినప్పటికీ, వెరిఫికేషన్ సమయంలో అనర్హత తేలితే తదుపరి అభ్యర్థికి అవకాశం దక్కవచ్చని వివరించారు.

**గ్రీవెన్స్ పరిష్కారానికి మూడుస్థాయిల వ్యవస్థ...**

అభ్యర్థుల అభ్యంతరాల పరిష్కారం కోసం ప్రభుత్వం మూడు స్థాయిల్లో గ్రీవెన్స్ మెకానిజాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి పరిశీలన, రాష్ట్ర స్థాయి కమిటీ, కమిషనర్ స్థాయి తుది పరిశీలనతో అభ్యర్థుల అభ్యంతరాల పరిష్కరించడం జరుగుచున్నదన్నారు. ఈ ప్రక్రియ ద్వారా ప్రతి ఫిర్యాదును నిష్పాక్షికంగా పరిశీలించినట్లు ఆయన వెల్లడించారు.

**స్పోర్ట్స్ కోటా నియామకాలపై పూర్తి వివరణ...**

స్పోర్ట్స్ కోటా నియామకాల విషయంలో ప్రభుత్వం అమలులో ఉన్న నిబంధనలు, జీఓల ప్రకారం పూర్తిస్థాయి పారదర్శకతతో ఎంపికలు నిర్వహించినట్లు రాష్ట్ర క్రీడల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ స్పష్టం చేశారు.

**ఇంటర్-కాలేజియేట్ పోటీలకు ప్రస్తుత నియామకాల్లో ప్రాధాన్యం లేదు...**

ప్రస్తుతం అమల్లో ఉన్న జీఓ ఎంఎస్ నెం.4 ప్రకారం ఇంటర్-కాలేజియేట్ పోటీల్లో పాల్గొనడం లేదా సాధించిన విజయాలను ఉద్యోగాల కోసం అర్హతగా పరిగణించలేదని ఆయన తెలిపారు. అయితే 2012 ఆగస్టు 9న జారీ చేసిన జీఓ ఎంఎస్ నెం.74 ప్రకారం నిర్వహించిన గత నియామకాలలో ఇంటర్-కాలేజియేట్ పోటీలు, ఇంటర్-డిస్ట్రిక్ట్ పోటీలు, రూరల్ స్పోర్ట్స్, మహిళా క్రీడా ఉత్సవాలు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు వంటి విభాగాల్లో పాల్గొనడం లేదా పతకాలు సాధించడం కూడా ఉద్యోగ అర్హతకు పరిగణనలోకి తీసుకున్నట్లు వివరించారు. అదే విధానం 2019లో గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా చేపట్టిన సుమారు 1.20 లక్షల నియామకాలలో కూడా అమలులో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

**జీఓ-4 ప్రకారం అత్యున్నత క్రీడా విజయాలకే ప్రాధాన్యం...**

ప్రస్తుత నియామకాల్లో జాతీయ క్రీడలు, జాతీయ ఛాంపియన్‌షిప్‌లు, ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలు, సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీలు, రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్‌లు, అంతర్జాతీయ స్థాయి పోటీలలో సాధించిన విజయాల ఆధారంగా మాత్రమే ప్రాధాన్యత కేటాయించినట్లు ఆయన తెలిపారు.

**382 మంది స్పోర్ట్స్ కోటా అభ్యర్థుల వివరాలు ఆన్‌లైన్‌లోనే ఉన్నాయి...**

డీఎస్సీ-2025 స్పోర్ట్స్ కోటా కింద మొత్తం 382 మంది అభ్యర్థులు ఎంపిక ప్రక్రియలో భాగమయ్యారని ఆయన తెలిపారు. వీరిలో 22 మంది బంగారు పతక విజేతలు, 40 మంది రజత పతక విజేతలు, 43 మంది కాంస్య పతక విజేతలు మరియు 275 మంది జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు ఉన్నారని తెలిపారు. ఖో-ఖో, బాల్ బ్యాడ్మింటన్, జూడో, సాఫ్ట్‌బాల్, అథ్లెటిక్స్, వాలీబాల్, హ్యాండ్‌బాల్, హాకీ తదితర 34 క్రీడా విభాగాలకు చెందిన క్రీడాకారులు ఈ ఎంపికల్లో భాగమయ్యారని ఆయన తెలిపారు.

**ప్రతి సర్టిఫికేట్‌పై బహుస్థాయి ధృవీకరణ...**

సమర్పించిన ప్రతి క్రీడా సర్టిఫికేట్‌ను స్క్రూటినీ కమిటీ, రాష్ట్ర స్థాయి కమిటీ, సంబంధిత క్రీడా సంఘాలు, యూనివర్సిటీలు మరియు ఇతర అధికారిక రికార్డుల ద్వారా పరిశీలించి మాత్రమే అర్హత నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. 1996 నుంచి 2025 వరకు జారీ చేసిన సర్టిఫికేట్లను కూడా ధృవీకరణలో భాగంగా పరిశీలించినట్లు వెల్లడించారు.

**దుర్గయ్య కేసుపై వివరణ...**

తూర్పు గోదావరి జిల్లాకు చెందిన అభ్యర్థి అనిగి దుర్గయ్య తనకు జాతీయ క్రీడల్లో సాధించిన విజయాలున్నప్పటికీ ఉద్యోగం రాలేదని చేసిన ఆరోపణలపై ఆయన వివరణ ఇస్తూ దుర్గయ్య 32వ నేషనల్ గేమ్స్‌కు సంబంధించిన సర్టిఫికేట్‌ను ఆన్‌లైన్ దరఖాస్తు సమయంలో అప్లోడ్ చేయలేదని, భౌతిక ధృవీకరణ సమయంలో మాత్రమే ఆ వివరాలను సమర్పించినట్లు తెలిపారు. అయితే జీఓ-4 మరియు నోటిఫికేషన్ ప్రకారం నిర్దేశిత గడువులో ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసిన సర్టిఫికేట్లను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టమైన నిబంధన ఉన్నందున, అనంతరం సమర్పించిన పత్రాలను పరిగణనలోకి తీసుకోవడం సాధ్యపడలేదని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థి ఆన్‌లైన్‌లో సరైన సర్టిఫికేట్‌ను సమర్పించి ఉంటే, అతని అర్హతను సంబంధిత ప్రాధాన్యత క్రమంలో పరిశీలించే అవకాశం ఉండేదని వివరించారు.

**గత నియామకాలు - ప్రస్తుత నియామకాల మధ్య తేడా...**

2019 గ్రామ/వార్డు సచివాలయ నియామకాలలో ఇంటర్-కాలేజియేట్, రూరల్ స్పోర్ట్స్, ఇంటర్-డిస్ట్రిక్ట్ పార్టిసిపేషన్ వంటి కేటగిరీలను పరిగణనలోకి తీసుకుని వందలాది మందికి ఉద్యోగాలు కల్పించినప్పటికీ, ప్రస్తుత డీఎస్సీ నియామకాల్లో అమలులో ఉన్న జీఓ-4 ప్రకారం అలాంటి కేటగిరీలు పరిగణనలో లేవని ఆయన స్పష్టం చేశారు.

**క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం...**

స్పోర్ట్స్ కోటా ద్వారా ఉద్యోగాల కల్పన వెనుక ప్రధాన ఉద్దేశ్యం రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడం, ప్రతిభావంతులైన క్రీడాకారులకు అవకాశాలు కల్పించడమేనని శాప్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ భరణి తెలిపారు. క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా మరింత మంది యువత క్రీడల వైపు ఆకర్షితులవుతారని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యా శాఖ కమిషనర్ తమీమ్ అన్సారియా పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీతో 16,347 కుటుంబాల జీవితాలు మారాయి

- దగా డీఎస్సీకి పాల్పడిన జగన్‌కు విమర్శించే నైతిక హక్కు లేదు
- పారదర్శకత, మెరిట్‌తో సాగిన నియామక ప్రక్రియ ఇది
- వక్రీకరించడం 16,347మంది యువతకు అన్యాయం చేయడమే
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు ఆగ్రహం

విశాఖపట్నం (చైతన్య రథం): 16,347 మంది యువత తరగతి గదుల్లోకి అడుగుపెట్టిన వేళ, తాను అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్క నియామకమూ చేయలేకపోయిన జగన్‌మోహన్ రెడ్డి మెగా డీఎస్సీపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఇది అర్హత కోసం శ్రమించిన వేలాది యువత ఆశలపై దాడి చేయడమేనని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావు తీవ్రంగా ప్రతిస్పందించారు. మెగా డీఎస్సీ అనేది ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగ కల్పన, పారదర్శకత, పాలనా సామర్థ్యానికి అతి పెద్ద చిహ్నమని అభివర్ణించారు. ఐదేళ్లపాటు ఖాళీలు భర్తీ చేయడంలో పూర్తిగా విఫలమైన ఒక నాయకుడికి, మెరిట్‌తో ఉద్యోగాలు సాధించుకున్న వేలాదిమంది ఆశలను చిన్నబుచ్చే హక్కు లేదని పల్లా స్పష్టం చేశారు.

### ఐదేళ్ల మాటల మాయాజాలం -ఒక్క నియామకం చేపట్టలేదు

ఉద్యోగాల విషయంలో తన ఐదేళ్ల వైఫల్యాన్ని సమర్థించుకోలేక జగన్‌మోహన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్‌లో 16,347 కుటుంబాల జీవితాలను మార్చివేసిన నియామక ప్రక్రియను ప్రశ్నించాలని నిర్ణయించుకున్నారని పల్లా మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి 2.3 లక్షల ప్రభుత్వ ఖాళీలు, 23 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని అధికారంలోకి వచ్చేముందు పెద్దపెద్ద హామీలు ఇచ్చారు. కానీ 2019 నుండి 2024 మధ్య కాలం నోటిఫికేషన్‌లు ఆలస్యం కావడం, హామీలు నీటిమూటలు కావడం, నిరుద్యోగ యువతకు పదే పదే నిరాశ మిగలడం వంటి అనుభవాలకే నిదర్శనమైందని ఆయన తెలిపారు. "హామీలు ఇచ్చి మరిచిపోవడం మాత్రమే విషాదం కాదు. జాబ్ కేలండర్ పేరిట ఏళ్ల తరబడి ఆగమని చెప్పి, మొత్తం ఒకతరం ఉద్యోగార్థుల జీవితాలను వృథా చేయడమే అసలు విషాదం" అని పల్లా ఆగ్రహం వ్యక్తం చేశారు.

### 148 రోజుల్లో నియామకాలు పూర్తి -చంద్రబాబు, లోకేష్ నేతృత్వంలో చరిత్రాత్మక ఘట్టం

గత ప్రభుత్వం నియామకాల గురించి మాటలతోనే కాలం గడిపితే, నేటి ప్రభుత్వం వాటిని కార్యరూపంలో చేసి చూపించిందని పల్లా గుర్తుచేశారు. అధికారం చేపట్టిన రోజునుండే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీకి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. మానవ వనరుల అభివృద్ధి, విద్యా మంత్రి నారా లోకేష్ అసాధారణమైన చురుకుదనంతో, నిరంతర పర్యవేక్షణతో నియామక ప్రక్రియను నడిపించారు. ఫలితంగా కేవలం 148 రోజుల్లో నియామక ప్రక్రియ పూర్తయింది. 16,347 మంది ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందాయి. విద్యారంగంలో పాలనా సామర్థ్యానికి ఇది ఒక కొత్త ప్రమాణంగా నిలిచిందని ఆయన చెప్పారు. "ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు చేసిన వాగ్దానాలతో కాదు, అధికారంలోకి వచ్చాక కల్పించిన అవకాశాలతో అంచనా వేయబడతాయి. మెగా డీఎస్సీ అనేది రాజకీయ మాటలకు, పాలనా అమలుకు మధ్య ఉన్న తేడాకు నిదర్శనం" అని పల్లా పేర్కొన్నారు.

### న్యాయస్థానాలు పరీక్షించాయి -ప్రక్రియ నిలబడింది

నోటిఫికేషన్ జారీ అయిన క్షణంనుంచే నియామక ప్రక్రియను దెబ్బతీసే



ప్రయత్నాలు మొదలయ్యాయని పల్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక న్యాయపోరాటాలు జరిగినప్పటికీ, న్యాయవ్యవస్థ అన్ని స్థాయిలలో ఈ నియామక ప్రక్రియను కొనసాగించడానికి అనుమతించింది. "కోర్టులు ఆరోపణలను, విధివిధానాలను, భద్రతా చర్యలను క్షుణ్ణంగా పరీక్షించాయి. ప్రక్రియ మనగలిగింది, ఎందుకంటే అది తనిఖీలను తట్టుకునేలా రూపొందించబడింది. కోర్టులో తప్పు నిరూపించుకోలేకపోయినవారు ఇప్పుడు రాజకీయ ప్రసంగాల ద్వారా సందేహాలు సృష్టించాలని చూస్తున్నారు" అని ఆయన పల్లా వ్యాఖ్యానించారు.

### 256-బిట్ ఎన్‌క్రిప్షన్‌తో టీసీఎస్ ఐఓఎన్ వేదిక -పేపర్ లీక్ ఆరోపణలు పస లేనివి

పరీక్షల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలను పల్లా తిరస్కరించారు. మెగా డీఎస్సీ పరీక్షలు అత్యంత సురక్షితమైన టీసీఎస్ ఐఓఎన్ వేదికపై నిర్వహించబడ్డాయని, 256-బిట్ ఎన్‌క్రిప్షన్ ప్రమాణాలు, బహుళస్థాయిల సాంకేతిక భద్రత వ్యవస్థలు అమలులో ఉందని వివరించారు. దేశంలోని పలు ప్రముఖ పోటీ పరీక్షలకు ఇదే వ్యవస్థ నమ్మకంగా ఉపయోగించబడుతోందని, పేపర్ లీక్ అయిందనే వాదనలు ఈ వ్యవస్థపై అవగాహన లేకపోవడాన్ని లేదా ప్రజలను ఉద్దేశపూర్వకంగా తప్పుదోవ పట్టించే ప్రయత్నాన్ని ప్రతిబింబిస్తున్నాయని ఆయన అన్నారు.

ఎస్సీఈఆర్టీ నిపుణులు కఠిన భద్రతా నిబంధనలతో 42,000కు పైగా ప్రశ్నలు తయారుచేశారు. ర్యాండమైజేషన్ సాంకేతికత ద్వారా ప్రతి పరీక్షా సెషన్ స్వతంత్రంగా నిర్వహించబడింది. దీనివల్ల సంఘటిత పేపర్ లీక్ అనేది ఆచరణలో దాదాపు అసాధ్యమని పల్లా స్పష్టం చేశారు. "ఇది రహస్యంగా రూపొందించిన నియామక ప్రక్రియ కాదు. జవాబుదారీతనం చుట్టూ నిర్మించబడిన నియామక ప్రక్రియ" అని పల్లా స్పష్టం చేశారు. పత్రాల తనిఖీ విషయంలో గందరగోళం సృష్టించే ప్రయత్నాలను ఆయన తోసిపుచ్చారు. అన్ని ప్రధాన ప్రభుత్వ నియామకాల్లో ఇది సాధారణ పద్ధతి అని, అర్హులైన అభ్యర్థులు మాత్రమే చివరికి నియమించబడేలా చేయడానికి ఇది అత్యవసరమని ఆయన చెప్పారు.

### 16,347మంది ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడాలి

ప్రతిపక్షం దుర్మార్గ ప్రచారం.. నియామక ప్రక్రియ పూర్తి చేసుకుని ప్రభుత్వ సేవలో చేరిన అభ్యర్థులపై చెడు ప్రభావం చూపుతుందని పల్లా ఆవేదన వ్యక్తం చేశారు. "నేడు ఆంధ్రప్రదేశ్ అంతటా 16,347మంది ఉపాధ్యాయులు తరగతి గదుల్లో సేవలందిస్తున్నారు. ప్రతి నియామకం వెనుక త్యాగం చేసి, కష్టపడి, పట్టుదలతో ముందుకు సాగిన ఒక కుటుంబం ఉంది. ఈ దశలో ఆరోపణలు గుప్పించడం కేవలం బాధ్యతారాహిత్యమే కాదు -మెరిట్‌తో తమ స్థానాన్ని సాధించుకున్న వారిని అవమానపర్చడం కూడా" అని పల్లా ఆగ్రహంగా వ్యక్తం చేశారు. లబ్ధిదారుల్లో చాలామంది ఆర్థికంగా వెనుకబడిన, మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారని, వారికి ప్రభుత్వ ఉద్యోగం జీవితాన్నే మార్చే భద్రత, సామాజిక గుర్తింపు కలిగించేదని పల్లా వివరించారు. "రాజకీయ పోటీ ఎప్పుడూ తమ భవిష్యత్తు నిర్మించుకుంటున్న యువ నిపుణుల విశ్వాసాన్ని, గౌరవాన్ని బలి తీసుకోకూడదు" అని పల్లా హెచ్చరించారు.

### రిజర్వేషన్ల చారిత్రాత్మక అమలు -క్రీడాకారులకు 431 పోస్టులు

పల్లా మరొక ముఖ్యమైన విషయం వెల్లడించారు. ఈ నియామక ప్రక్రియలో రాష్ట్ర చరిత్రలో ఏ నియామకంలోనూ లేనివిధంగా రిజర్వేషన్ విధానాలు సమగ్రంగా అమలు చేశారన్నారు. తొలిసారిగా ఎస్సీ వర్గీకరణ సహా మహిళలు, వికలాంగులు, క్రీడాకారులు, మాజీ సైనికులకు సమాంతర రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో అమలయ్యాయని ఆయన చెప్పారు. మెరిట్ ర్యాంకింగ్‌లు, రిజర్వేషన్ నిబంధనలు, రోస్టర్ వ్యవస్థ, చట్టబద్ధమైన మార్గదర్శకాల ప్రకారమే అన్ని ఎంపికలు జరిగాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం క్రీడాకారులకు మూడు శాతం రిజర్వేషన్ కల్పించిన విషయాన్ని కూడా పల్లా ప్రత్యేకంగా ప్రస్తావించారు. దీని ద్వారా 431 పోస్టులు క్రీడాకారులకు కేటాయించబడ్డాయి. "ప్రతి వర్గం నిఘా కళ్లతో పరీక్షించబడింది. ప్రతి ధృవపత్రం ధృవీకరించబడింది. ప్రతి ఎంపిక చట్టం నిర్దేశించిన పరిధిలోనే జరిగింది" అని పల్లా ధీమాగా చెప్పారు.

### గత నియామకాల్లో అక్రమాలు గుర్తున్నాయి

పారదర్శకతపై పాఠాలు చెప్పే హక్కు వారికి ఉందా? అని ప్రశ్నిస్తూ, గతంలో నియామకాల్లో వివాదాలు, పరీక్షల్లో అక్రమాలు, అర్హత లేని నియామకాల ఆరోపణలు నేటికీ తీర్మానం కాకుండా మిగిలే ఉన్నాయని పల్లా గుర్తుచేశారు. "తమ స్వంత రికార్డు ఇంకా తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతున్నా.. వాటినుంచి పాఠాలు స్వీకరించడం వాళ్లకు కష్టం" అని సూటిగా వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ విద్యా విధానాలు, ముఖ్యంగా జీఓ-117 వంటి నిర్ణయాలు వేలాది విద్యార్థులకు, ముఖ్యంగా వెనుకబడిన వర్గాలకు నాణ్యమైన విద్యను దూరం చేశాయని పల్లా విమర్శించారు. కూటమి ప్రభుత్వం అందుకు విరుద్ధమైన దృక్పథంతో పనిచేస్తోందని, అవకాశాలు విస్తరించడం, విద్యా సంస్థలు బలోపేతం చేయడం, ఊర్ధ్వముఖ చలనానికి మార్గాలు తెరవడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు.

### తీర్పు యువత చేతుల్లో ఉంది

మెగా డీఎస్సీ చుట్టూ జరుగుతున్న చర్చ రెండు విభిన్న పాలనా నమూనాలను ప్రతిబింబిస్తోందని పల్లా వ్యాఖ్యానించారు. ఒకటి ప్రకటనలపై నిర్మించినది, మరొకటి ఫలితాలపై నిర్మించినది. "ఒక ప్రభుత్వం ఉద్యోగాల గురించి మాట్లాడింది. మరొక ప్రభుత్వం వాటిని ఇచ్చింది. ఒక ప్రభుత్వం యువతను వేచి ఉండమని చెప్పింది. మరొక ప్రభుత్వం వారి చేతుల్లో నియామక పత్రాలు పెట్టింది" అని పల్లా స్పష్టం చేశారు. ఉద్యోగ కల్పన, విద్యా సంస్కరణలు, ఆర్థిక వృద్ధిపై రాజకీయ విమర్శలతో సంబంధం లేకుండా కూటమి ప్రభుత్వం తన దారిలో నడుస్తుందని పల్లా అన్నారు. "ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆరోపణలకు, విజయాలకు మధ్య తేడా గుర్తించగలరు. రాజకీయ ప్రచారానికి నిజమైన సమాధానం విలేఖరుల సమావేశమో, నినాదమో కాదు. రాష్ట్రవ్యాప్తంగా తరగతి గదుల్లో నిలబడి, రాబోయే తరాల భవిష్యత్తు తీర్చిదిద్దుతున్న 16,347 మంది యువ ఉపాధ్యాయులే" అని పల్లా శ్రీనివాస్ రావు వ్యాఖ్యానించారు.

---

## చంద్రబాబు గురించి మాట్లాడే

# నైతిక హక్కు జగన్‌కు లేదు

- 16 వేల కుటుంబాల ఉసురు పోసుకుంటున్నాడు
- 148 రోజుల్లో రికార్డు నియామకాలపై గొడ్డలి రాజకీయాలు వద్దు

మంగళగిరి (చైతన్య రథం): 16 వేల కుటుంబాల ఉసురు జగన్‌రెడ్డి పోసుకుంటున్నాడని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ చూస్తే ప్రతి విషయాన్ని నరికి నాశనం చేయడమే ఎజెండాగా పెట్టుకున్న ఒక గొడ్డలి పార్టీ తీరు కనిపిస్తోందని అన్నారు. అబద్ధాల పునాదులపై పుట్టిన వైసీపీ గతంలో శివకుమార్ నుండి పార్టీని లాక్కుని ఆయనకే వెన్నుపోటు పొడిచిందని విమర్శించారు. సొంత రాజకీయ ప్రయోజనాల కోసం తల్లిని, చెల్లిని వాడుకుని, చివరికి కన్నీళ్లతో వారిని ఇల్లు, పార్టీ నుండి తరిమేసిన చరిత్ర జగన్‌దేనన్నారు. సొంత కుటుంబ సభ్యులనే ఆ విధంగా హింసించిన వ్యక్తి నేడు రాత్రింబగళ్లు కష్టపడి చదివి, మేగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించుకున్న పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలపై అక్కసు వెళ్లగక్కుతున్నారని మండిపడ్డారు. డీఎస్సీ కోసం 12 ఏళ్లుగా ఇళ్లకు దూరంగా ఉంటూ శిక్షణ తీసుకుని ఉద్యోగం పొందిన ఒక ఆడబిడ్డ ఆవేదనను రాష్ట్రమంతా చూసిందని, గొడ్డలి పార్టీ నేతల తప్పుడు ఆరోపణల వల్ల నేడు డీఎస్సీ అభ్యర్థులు ఆత్మహత్యలు చేసుకోవాలనేంత మానసిక క్షోభకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### వైసీపీ పాలనలో 4,100 మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు

ప్రభుత్వ అధికారులు ప్రతి అంశంపై ప్రెస్ మీట్లు పెట్టి ఆధారాలతో సహా వివరణ ఇస్తున్నా, జగన్ ఇంకా అవే అబద్ధాలు చెప్తూ విషం జిమ్ముతున్నారని శ్రీకాంత్



ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా మోసం చేశారని, ఆనాడు ఉద్యోగాలు రాక 4,100 మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న చరిత్ర జగన్‌దేనని గుర్తుచేశారు. 'నాడు-నేడు' పేరుతో వైసీపీ కార్యకర్తలకు ప్రభుత్వ సొమ్ము దోచిపెట్టారని, జీఓ-117 తీసుకువచ్చి ఏకంగా 12 లక్షల మంది పేద పిల్లలను బడులకు దూరం చేశారని ఆరోపించారు. జగన్ హయాంలో కల్తీ మద్యంతో రూ.3,500 కోట్లు దోచుకుని 30 వేల మంది మహిళల మాంగల్యాలను తెంచారని మండిపడ్డారు.

### 148 రోజుల్లో రికార్డు -కుప్పంలో హామీ నెరవేర్చారు

కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కుప్పంలో నిరుద్యోగ యువతికి ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మేగా డీఎస్సీపైనే తొలి సంతకం చేశారని శ్రీకాంత్ వివరించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పట్టుదలగా కేవలం 148 రోజుల్లోనే రికార్డు స్థాయిలో 16,347 ఉపాధ్యాయ పోస్టులను అత్యంత పారదర్శకంగా భర్తీ చేసి చరిత్ర సృష్టించారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకూడదనే దుర్బుద్ధితో గొడ్డలి పార్టీ 240 దొంగ కేసులు వేసి అడ్డుకోవాలని చూసినా, వాటన్నింటినీ చట్టపరంగా ఎదుర్కొని నియామకాలు పూర్తి చేశామని స్పష్టం చేశారు. జగన్‌కు దమ్ముంటే ఇండియా టుడే కాన్‌క్లేవ్ లాంటి ఏదైనా ఒక జాతీయ వేదికకు రావాలని, నారా లోకేష్‌తో ముఖాముఖి కూర్చుని రాష్ట్ర భవిష్యత్తు, అభివృద్ధిపై చర్చించే ధైర్యం జగన్‌కు ఉందా అని ప్రశ్నించారు. తాము ఈ జాతీయ స్థాయి బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని, జగన్‌కు దమ్ముంటే డేట్ చెప్పాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సవాల్ విసిరారు.

# టీడీపీలో కార్యకర్తలకే తొలి ప్రాధాన్యం

- పనిచేసిన ప్రతి కార్యకర్తకూ గౌరవం దక్కుతుంది
- టీడీపీ ఆఫీసులో ఉండటమంటే సొంత ఇంట్లో ఉన్నట్లే
- అన్నమయ్య జిల్లా పార్టీ కార్యకర్తలతో భేటీలో మంత్రి కొల్లు



అన్నమయ్య జిల్లా (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీలో ఎంత పెద్ద హోదాకు చేరినా, ఎన్ని ప్రాంతాలు తిరిగినా పార్టీ కార్యాలయానికి వచ్చి కూర్చొంటే కలిగే అనుభూతే వేరని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. "కార్యకర్తే అధినేత అని ప్రకటించిన ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమే. ప్రజా సంక్షేమం, ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించే పార్టీ తెలుగుదేశం. అందుకే మొన్న ఎన్నికల్లో ప్రజలు 94 శాతం సీట్లతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారు. పార్టీ కార్యకర్తలు తలచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించారు. పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గౌరవం దక్కుతుందని, ఎలాంటి పైరవీలకు అవకాశం లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టంగా చెప్పారు. ఎవరు ఏం పనిచేశారు, ఎంత బాగా పనిచేశారో పార్టీ గమనిస్తుంది. ఆ మేరకు పదవులిచ్చి గౌరవిస్తుంది" అని మంత్రి కొల్లు స్పష్టం చేశారు. "రాష్ట్రంలో ప్రభుత్వం కనీసం మూడుసార్లు కొనసాగితే అభివృద్ధి సాధ్యమవుతుంది. ఈ విషయంలో ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రతి ఇంటికీ చేర్చాల్సిన బాధ్యత కార్యకర్తలదే. గత ఐదు సంవత్సరాల్లో జగన్ రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేశాడు. విభజనతో జరిగిన నష్టం కంటే జగన్ రెడ్డి పాలనలోనే ఎక్కువ నష్టం జరిగింది. అయినప్పటికీ తిరిగి పుంజుకుని అభివృద్ధి దిశగా అడుగేస్తున్నాం. ప్రతి పౌరుడికీ మనం జవాబుదారీగా వ్యవహరిస్తున్నప్పుడే ప్రజలు మనల్ని నమ్ముతారు" అని దిశానిర్దేశం చేశారు. "రెండేళ్లలో మనం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ చేశాం. అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా అడుగులేస్తున్నాం. పెట్టుబడుల సాధనలో దేశంలో అగ్రస్థానంలో ఉన్నాం. పోలవరం, అమరావతి పనులు పూర్తి చేసుకుంటున్నాం. గూగుల్, అర్సెలార్ మిట్టల్ లాంటి పరిశ్రమలను ఏపీకి తీసుకొచ్చాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషితో పెట్టుబడులు వస్తున్నాయి. సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరిచ్చేలా ఏర్పాటు చేస్తున్నాం. గతంలో కుప్పంకు నీళ్లిచ్చాం, హంద్రీనీవాలో నీళ్లు పారించామని చెప్పిన జగన్ రెడ్డి సినిమా సెట్టింగు వేసి ట్యాంకర్లతో నీళ్లు ఒంపారు. ఉదయం నీళ్లు పేరుతో డ్రామాలాడి సాయంత్రానికి సెట్టింగు పీకేశారు. ఏపీకి రావాలంటేనే పరిశ్రమలు భయపడే పరిస్థితి నుండి ఏపీకి వస్తే చాలు అనే పరిస్థితి సృష్టించాం. మనం చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పి రాష్ట్రాన్ని అభ్యున్నతి పథంలో నడిపిద్దాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా ఏంటో చాటుదాం" అని ఉత్సాహపర్చారు. గత ఐదేళ్లు మెగా డీఎస్సీ పేరుతో దగా చేసిన జగన్ రెడ్డి ఇప్పుడు దిక్కుమాలిన రాజకీయం చేస్తున్నాడు. ఉపాధ్యాయుల జీవితాలతో ఆటలాడాలనుకుంటే ఉపేక్షించేది లేదు. వైసీపీ నేతల అరాచకాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. రాష్ట్రంలో ఎప్పుడూ ఏదో ఒక రాద్ధాంతం జరగాలనే కోరుకుంటున్నారు. అలాంటి అరాచక శక్తులను రాష్ట్రం నుండి తరిమికొట్టే వరకు అందరూ ఐక్యంగా ఉండాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.

# పేద పిల్లలు సమాజంలో ఉన్నతస్థాయికి చేరాలి

- కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా గురుకులాలు
- నూరుశాతం ఉత్తీర్ణత, నైతిక విలువలు, విద్యార్థుల భద్రత లక్ష్యం
- విజయవాడ వర్క్‌షాప్‌లో మంత్రి డోలా పిలుపు



విజయవాడ (చైతన్య రథం): విద్య ద్వారా పేదలు సాధికారత సాధించాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం విజయవాడలోని వి.ఆర్. సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో అంబేద్కర్ గురుకులాల డీసీవోలు, ప్రిన్సిపాళ్లు, సోషల్ వెల్ఫేర్ డీడీలు, ఏఎస్‌డబ్ల్యూవోలకు నిర్వహించిన వర్క్‌షాప్‌కు ముఖ్య అతిథిగా మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అంబేద్కర్ గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు విద్యా బోధనా, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు, సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు.

### 100 డేస్ యాక్షన్ ప్లాన్ -ప్రతి పాఠశాలలో అమలు

100 డేస్ యాక్షన్ ప్లాన్, ముస్తాబు కార్యక్రమం ప్రతి పాఠశాలలో కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. మరుగుదొడ్లు, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, విద్యార్థుల మానసిక స్థితి గమనించి కౌన్సెలింగ్ ఇవ్వాలని సూచించారు.

చదువులో వెనకబడిన విద్యార్థులను గుర్తించి తగిన విధంగా శిక్షణ ఇవ్వాలని అన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు బోధించడంతోపాటు వారికి గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలని తెలిపారు.

### ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు 3 నుండి 10కి పెంపు

ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు 3 నుండి 10కి పెంచామని, ఈ ఏడాది మరో 3 ఎక్సలెన్సీ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఐఐటి, నీట్‌లో ఎక్కువ మంది విద్యార్థులు సీట్లు సాధించేలా కృషి చేయాలని పేర్కొన్నారు. గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు, మెకనైజ్డ్ కిచెన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్‌లో పారిశుద్ధ్యం, సౌకర్యాల పట్ల విద్యార్థులు, తల్లిదండ్రుల్లో 100 శాతం సంతృప్తి రావాలని అన్నారు. పేద పిల్లలు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని, పేదల విద్య కోసం కూటమి ప్రభుత్వం ఎంత ఖర్చు అయినా భరిస్తుందని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. కార్యక్రమంలో డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకులాల సంస్థ కార్యదర్శి ఐఏఎస్ వి. ప్రసన్న వెంకటేష్, సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ ఐఏఎస్ బి. లావణ్య వేణి, అడిషనల్ డైరెక్టర్ సునీల్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కుకు జగన్ చేసింది శూన్యం

- ఎన్డీఏ హయాంలో 90 శాతం సామర్థ్యానికి పునరుద్ధరణ
- మైనింగ్ లీజుల జాప్యం, మోనిటైజేషన్ ప్రతిపాదనలు
- జగన్ రాజకీయాలపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ ఫైర్



మంగళగిరి (చైతన్య రథం): విశాఖ ఉక్కు కర్మాగారం కోసం వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి చేసిన ప్రయత్నాలు శూన్యమని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ విమర్శించారు. గురువారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించి ఈ వ్యాఖ్యలు చేశారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో ఇటీవల చోటుచేసుకున్న దురదృష్టకర ఘటనలో కార్మికులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పేర్కొన్న ఆయన, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్, కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ సహా పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఘటన స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారని, బాధిత కుటుంబాలకు అండగా నిలబడతామని హామీ ఇచ్చారని చెప్పారు. నష్టపరిహారం, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం వంటి అంశాలపై కూడా హామీలు ఇచ్చి 90 రోజుల్లో అమలు చేస్తామని నారా లోకేష్ ప్రకటించారని ఆయన వివరించారు.

### జగన్ లేఖల్లో భూమి అమ్మకానికి ప్రతిపాదనలు

ఈ నేపథ్యంలో జగన్‌మోహన్ రెడ్డి విశాఖ పర్యటన చేసి పాత రాజకీయ విమర్శలు, అసత్య వ్యాఖ్యలు చేశారని పట్టాభిరామ్ ఆరోపించారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడేందుకు జగన్ చేసిన ప్రయత్నాలు శూన్యమని ఆయన విమర్శిస్తూ, గతంలో స్టీల్ ప్లాంట్ సమస్యలను కార్మికులు, యాజమాన్యం ఎన్నిసార్లు ఆయన దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోయిందని అన్నారు. తాజాగా ఆయన తనకు రెండు లేఖలు రాశానని చెప్పుకుంటున్నారని, వాటిని బహిరంగంగా చూపిస్తూ రాజకీయ ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఆ లేఖల్లోని విషయాలను పరిశీలిస్తే స్టీల్ ప్లాంట్‌కు సంబంధించిన భూములను ఆర్థికంగా వినియోగించుకోవాలని, ప్లాట్లు వేసి విక్రయించడం ద్వారా సంస్థను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ప్రతిపాదనలు ఉన్నాయని ఆరోపించారు. కంపెనీ ఆస్తులను అమ్మడం ద్వారా సంస్థను రక్షించాలన్న ఆలోచన తప్పుడు విధానమని వ్యాఖ్యానించారు.

### మైనింగ్ లీజు జాప్యంతో ప్లాంట్ ఇబ్బందులు

గత ప్రభుత్వ హయాంలో మాంగనీస్, సిలికా, లైమ్‌స్టోన్ వంటి కీలక ఖనిజ గనుల లీజుల పొడిగింపులో జాప్యం జరిగిందని ఆయన ఆరోపించారు. ఈ ఖనిజాలు స్టీల్ ఉత్పత్తికి అత్యంత అవసరమని, లీజు గడువు ముగిసినప్పటికీ వాటిని పొడిగించకపోవడం వల్ల ప్లాంట్ కార్యకలాపాలు ఇబ్బందులకు గురయ్యాయని తెలిపారు. ఈ అంశంపై కార్మిక సంఘాలు కూడా అప్పట్లో ప్రభుత్వాన్ని పలుమార్లు కోరినప్పటికీ స్పందన రాలేదని ఆయన అన్నారు. 2022 తర్వాత లీజు గడువు ముగిసినప్పటికీ రెండు సంవత్సరాల పాటు పొడిగింపు జరగలేదని, తర్వాత కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వాటిని పునరుద్ధరించారని పేర్కొన్నారు. అలాగే కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి ఫగన్ సింగ్ కులస్తే పార్లమెంటులో ఇచ్చిన వివరాల ప్రకారం 2020లో 17 వేల మంది ఉన్న ఉద్యోగులు 2023 నాటికి సుమారు 14,800కి తగ్గారని, దాదాపు 2,200 మంది ఉద్యోగాలు తగ్గిపోయాయని తెలిపారు.

### ఎన్డీఏ హయాంలో 90 శాతం సామర్థ్యానికి పునరుద్ధరణ

గత ప్రభుత్వాల కాలంలో కూడా స్టీల్ ప్లాంట్‌ను కాపాడేందుకు వివిధ స్థాయిలో ప్రయత్నాలు జరిగాయని ఆయన గుర్తుచేశారు. అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న సమయంలో రూ.1,350 కోట్ల ఆర్థిక ప్యాకేజీ అందించడంలో నారా చంద్రబాబు నాయుడు, అప్పటి ఎన్డీఏ నాయకులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. అలాగే ప్రస్తుతం కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో సుమారు రూ.12 వేల కోట్ల పునరుద్ధరణ ప్యాకేజీ ద్వారా స్టీల్ ప్లాంట్‌ను బలోపేతం చేసే చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ సామర్థ్యం గతంలో కేవలం 25 శాతం వరకు పడిపోయిందని, అయితే ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ఉత్పత్తి సామర్థ్యం 90 శాతానికిపైగా పెరిగిందని ఆయన పేర్కొన్నారు. 2024 జనవరి నాటికి సంస్థ రూ.54 కోట్ల లాభాలను నమోదు చేసిందని కూడా ఆయన తెలిపారు. స్టీల్ ప్లాంట్ నష్టాల నుండి లాభాల దిశగా మారడం ప్రభుత్వ సమర్థ నిర్వహణ ఫలితమని ఆయన అభిప్రాయపడ్డారు. నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, కేంద్ర నాయకత్వం సహకారంతో స్టీల్ ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో పునరుద్ధరించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదాన్ని కొనసాగిస్తూ ప్లాంట్‌ను మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలను నమ్మవద్దని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి స్పష్టం చేశారు.

# మాది ప్రజా పాలన జగన్‌ది వెన్నుపోటు రాజకీయం

- **రాయలసీమను హార్టీకల్చర్, పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం**
- **మీడియా సమావేశంలో బీసీ సంక్షేమ మంత్రి సవిత**



పెనుకొండ (చైతన్య రథం): ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని, జగన్ రెడ్డి కుట్రలు, కుతంత్రాలతో వెన్నుపోటు రాజకీయాలు చేస్తున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత మండిపడ్డారు. వెన్నుపోటుకు జగన్ కేరాఫ్ అడ్రస్‌గా ఉంటే, యువత, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే పారదర్శక పాలనకు నిలువెత్తు నిదర్శనం సీఎం చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంప్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన ప్రజల ఆకాంక్షల మేరకు సాగుతోందన్నారు. రెండేళ్లలో సంక్షేమంతోపాటు అభివృద్ధిని సీఎం చంద్రబాబు పరుగులు పట్టిస్తున్నారన్నారు. ఒకవైపు అమరావతి, మరోవైపు పోలవరం, ఇంకోవైపు రోడ్లు, కాలువలు, సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమల స్థాపనతో గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధిని ఏపీ ప్రజలకు రుచి చూపిస్తున్నారన్నారు. పెనుకొండ నియోజకవర్గంలోనూ చరిత్ర చూడని అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు.

**ప్రజావేదిక కూల్చివేతతో కుట్రలు మొదలు**

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు, అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ వ్యవహార శైలికి పొంతనే లేదని మంత్రి సవిత మండిపడ్డారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలో వచ్చిన జగన్ కుట్రలు, కుతంత్రాలు, కూల్చివేతలతో పాలన సాగిందన్నారు. ప్రజాధనంతో నిర్మించిన ప్రజావేదికను జగన్ కూల్చివేయడం మరిచిపోలేని ఘటన అని అన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో జగన్ కుట్రలు మొదలయ్యాయన్నారు. రాష్ట్రం నుండి పరిశ్రమలను వెళ్లగొట్టారన్నారు. రాయలసీమ బిడ్డనంటూ ఈ ప్రాంతంలోనూ ఎటువంటి అభివృద్ధి చేపట్టలేదన్నారు. ప్రతి ఏటా జాబ్ కేలండర్ అంటూ నిరుద్యోగ యువతను మోసగించారన్నారు. డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ బురద జల్లి మెరిట్ లిస్ట్‌లో ఎంపికైన అభ్యర్థులను అవమానిస్తున్నారన్నారు. రాయలసీమకే కాదు రాష్ట్రానికి వెన్నుపోటు దారుడు జగనే అని మంత్రి సవిత మండిపడ్డారు.

**రాయలసీమ అభివృద్ధి చంద్రబాబుతోనే**

ఒకప్పుడు కరువు కాటకాలకు రాయలసీమ పేరుగాంచిందని, సీఎం చంద్రబాబు రాకతో రాయలసీమ మారిందని మంత్రి సవిత తెలిపారు. రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా, పారిశ్రామిక హబ్‌గా, డ్రోన్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాయలసీమలో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమతోపాటు రాయల్ ఎన్‌ఫీల్డ్ ద్విచక్ర వాహన కంపెనీని సైతం సీఎం చంద్రబాబు నాయుడు ఇమేజ్‌తోనే ఏర్పాటు చేశారన్నారు. రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా కూడా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాయలసీమ గురించి జగన్ మాట్లాడడం సిగ్గుచేటని మంత్రి సవిత విరుచుకుపడ్డారు.

**స్టీల్ ప్లాంట్ భూముల విషయంలో జగన్ కుట్రలు**

వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ జగన్ రెడ్డి అని మంత్రి సవిత మండిపడ్డారు. కట్టుకున్న తల్లిని, తోడ పంచుకుని పుట్టిన చెల్లికి జగన్ తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. స్టీల్ ప్లాంట్ దుర్ఘటనపై జగన్ మరోసారి శవ రాజకీయాలు చేస్తున్నారన్నారు. రాయలసీమలో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయిన సందర్భంలోనూ, విశాఖలో వివిధ పరిశ్రమల్లో జరిగిన ప్రమాదాల సమయంలో జగన్ వ్యవహరించిన తీరు ప్రజలకు తెలుసన్నారు. ఎంతో ఖరీదైన విశాఖ స్టీల్ ప్లాంట్ భూములను అమ్మేయడానికి జగన్ పన్నిన కుట్రలు అందరికీ తెలుసన్నారు. అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి సవిత స్పష్టం చేశారు.

---

## 18,19 తేదీల్లో ఢిల్లీలో పాస్‌పోర్టు అధికారుల సమావేశం

- **పాస్‌పోర్టు వెరిఫికేషన్ డేటా అంశంలో ఉత్తమ వ్యవస్థల్లో ఒకటిగా ఏపీ**
- **రాష్ట్ర పోలీసు సంస్థాగత పనితీరు అవార్డుకు ఏపీ ఎంపిక**

అమరావతి (చైతన్య రథం): యేటా మాదిరిగానే ఈఏడాదీ విదేశీ వ్యవహాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 1967లో పాస్‌పోర్టు చట్టం అమలులోకి వచ్చిన రోజును గుర్తుచేసుకవడానికి, అదే సమయంలో పాస్‌పోర్ట్ అధికారుల సమావేశం కూడా నిర్వహించడం జరుగుతుందని.. ఇందులో పాస్‌పోర్ట్ సేవలకు సంబంధించిన రకరకాల విషయాలపై చర్చలు జరుగుతాయని భారత విదేశీ వ్యవహారాల శాఖ సంయుక్త కార్యదర్శి మరియు చీఫ్ పాస్ పోర్టు అధికారి బిఎస్ ముబారెక్ తెలియజేశారు. పాస్‌పోర్ట్ జారీలో పోలీసు వెరిఫికేషన్ ఎంతో కీలకమైనదని ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఏపీ పోలీసు 2025-26 సంవత్సరానికి సంబంధించిన పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ డేటా ఆధారంగా దేశంలో అత్యుత్తమ పనితీరు చూపిన పోలీసు వ్యవస్థలలో ఒకటిగా గుర్తింపు పొందిందని తెలియజేశారు. అలాగే రాష్ట్ర పోలీసు సంస్థాగత పనితీరు అవార్డుకు కూడా ఎంపికైందని వెల్లడించారు. ఈ అవార్డును విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ జూన్ 19న న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ భవన్‌లో విదేశాంగ మంత్రిత్వ శాఖ సి.బి. ముత్తమ్మ హాల్, 'సి' వింగ్‌లో అందజేస్తారని డీజీపీకి రాసిన లేఖలో పేర్కొన్నారు. జూన్ 19న జరిగే పాస్‌పోర్ట్ సేవా




దివస్ మరియు పాస్‌పోర్ట్ అధికారుల సమావేశంలోని హై-లెవల్ సెషన్‌కు ఏపీ డిజిపిని మనస్ఫూరిగా ఆహ్వానిస్తున్నట్టు ముబారక్ తెలిపారు. ఒకవేళ స్వయంగా రాలేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ తరపున మరొక అధికారిని పంపవచ్చన్నారు.

---

# "నవ్వి పోదురుగాక.. నాకేటి సిగ్గు"

- **ఇదీ జగన్‌రెడ్డి ప్రెస్‌మీట్ చందం..**
- **వైసిపి ముఠా కంటే తీవ్రవాదులు, ఉగ్రవాదులే నయం...**
- **అత్యంత పారదర్శకంగా సాగని విధానపై విమర్శలా?**
- **జూన్ 13న తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో బహిరంగ చర్చకు సవాల్**
- **దమ్ముంటే రండి, లేకపోతే క్షమాపణ చెప్పండి**
- **డీఎస్సీ, స్పోర్ట్స్ కోటాపై అబద్ధాలకు ఆధారాలతో కూటమి దీటైన సమాధానం**
- **ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**

మంగళగిరి (చైతన్య రథం): ఒక్క ఉద్యోగం ఇవ్వలేని వాళ్లు వేల ఉద్యోగాలు కల్పించిన వారిపై నిందలు మోపుతున్నారని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతపై, గత ఏడాది ఉద్యోగాలు పొందిన 16 వేల మంది ఉపాధ్యాయులపై జగన్ మళ్లీ గొడ్డలివేటుకు సిద్ధపడ్డారని మండిపడ్డారు.

"పాడిందే పాడరా పాడి పనుల దాసర" అనే రీతిన గత 15 రోజులుగా చెప్తున్న అబద్ధాలనే జగన్ మళ్లీ వల్లే వేస్తున్నారని, ఆయన ప్రెస్ మీట్ "నవ్వి పోదురు కాక నాకేటి సిగ్గు" అన్న చందంగా సాగిందని ఎద్దేవా చేశారు. అత్యంత పారదర్శకంగా జరిగిన ఉపాధ్యాయ నియామకాల్లో జగన్ కళ్లున్న కబోదిలా మాట్లాడుతున్నారని, పారదర్శక ప్రక్రియపై గొడ్డలి రాజకీయాలు చేయడం దుర్మార్గమని ధ్వజమెత్తారు.

**మెరిట్ లిస్ట్ వెబ్‌సైట్‌లో ఉంది -జగన్ వాదన పచ్చి అబద్ధం**

ఉపాధ్యాయ నియామకాల్లో మెరిట్ లిస్ట్ ఎక్కడా ప్రకటించలేదని జగన్ చెప్పడం పచ్చి అబద్ధమని, అభ్యర్థుల నుండి వచ్చిన అన్ని అభ్యంతరాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే 15-09-2025 తేదీన 'ఫైనల్ సెలక్షన్ లిస్ట్'ను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని స్పష్టం చేశారు. మొత్తం ప్రక్రియ ఎస్సీఈఆర్టీ నిపుణుల పర్యవేక్షణలో, ప్రత్యేక భద్రత నడుమ జరిగితే అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులతో పరీక్షలు నిర్వహించారంటూ జగన్ దారుణమైన అబద్ధాలు ఆడుతున్నారని, దీనిని నిరూపించాలని సవాల్ విసిరారు.

**స్పోర్ట్స్ కోటాలో నిజమైన క్రీడాకారులకే అవకాశాలు**



స్పోర్ట్స్ కోటాకు సంబంధించి యాదయ్య అనే ఆర్చరీ క్రీడాకారుడిని పక్కన కూర్చోబెట్టుకుని జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. యాదయ్యకు 2002 నేషనల్ గేమ్స్‌లో పతకం వచ్చిన మాట వాస్తవమే అయినా, అతను నియామక సమయానికి సరైన సర్టిఫికేట్లు సమర్పించలేదన్నారు. ఇదే విషయాన్ని సదరు క్రీడాకారుడు గ్రీవెన్స్‌లో స్వయంగా ఒప్పుకున్నాడని, అలాంటి వ్యక్తిని రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు. గత వైసీపీ హయాంలో ఇంటర్ కాలేజియేట్ పోటీల్లో కేవలం పాల్గొన్న వారికే దొంగ సర్టిఫికేట్లతో సచివాలయ ఉద్యోగాలు కట్టబెట్టిన అప్రజాస్వామిక చరిత్ర వారిదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం భారత క్రీడా మంత్రిత్వ శాఖ ఆమోదించిన గెజెట్ నోటిఫికేషన్‌లోని 65 ఆటల జాబితానే పోర్టల్‌లో ఉంచిందని, ఇందులో ప్రభుత్వం సొంతంగా చేర్చిన ఆట ఒక్కటి కూడా లేదని స్పష్టం చేశారు. ఈ నిబంధనల ప్రకారం జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ప్రతిభ చాటిన నిజమైన క్రీడాకారులకే అవకాశాలు కల్పించామన్నారు.

**382 మంది లిస్ట్‌లో వాస్తవాలు -జగన్ ఆరోపణలు సాక్ష్యం లేనివి**

జగన్ గ్రామ వార్డు సచివాలయాల్లో ఇచ్చిన 2,300 మంది క్రీడాకారుల అర్హతల లిస్ట్, ప్రస్తుత ప్రభుత్వం పారదర్శకంగా ఇచ్చిన 382 మంది క్రీడాకారుల లిస్ట్ పట్టుకుని ఎక్కడికైనా బహిరంగ చర్చకు రావాలని జగన్‌కు సవాల్ విసిరారు. ఈ 382 మంది క్రీడాకారుల కాలక్రమ వివరాలు పరిశీలిస్తే -టీడీపీ హయాంలో పథకాలు పొందిన వారు 142 మంది, కాంగ్రెస్ హయాంలో (2004-2014) 105 మంది, జగన్ ఐదేళ్ల పాలనలో ఉద్యోగాలు పొందిన వారు 135మంది ఉన్నారని వివరించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చాక డీఎస్సీ మధ్యలో కేవలం 22 మందికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని సాక్ష్యాలు చూపారు. స్పోర్ట్స్ కోటాలో రూ.15 లక్షల నుండి రూ.20 లక్షల లావాదేవీలు జరిగాయంటూ జగన్ వినిపించిన ఆడియో రికార్డులపై స్పందిస్తూ డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్న బొంత రోశయ్య అనే వ్యక్తిపై ఫోన్ నంబర్‌తో సహా ఎఫ్ఐఆర్ నమోదైందని వెల్లడించారు. అలాగే లిక్కర్ స్కామ్‌లో జగన్ ముఖ్య శిష్యుడు రాజ్ కసిరెడ్డిని ఈ రోజే ఈడీ అరెస్ట్ చేసిందని, తదుపరి వంతు జగన్‌దేనని హెచ్చరించారు.

**జూన్ 13న తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో బహిరంగ చర్చకు పిలుపు**

డీఎస్సీ మరియు స్పోర్ట్స్ కోటా నియామకాలపై అబద్ధాలతో దుష్ప్రచారం చేస్తున్న జగన్‌మోహన్ రెడ్డికి, వైసీపీ నేతలకు కూటమి ప్రభుత్వం తరపున గడువుతో కూడిన బహిరంగ చర్చ సవాల్ విసిరారు. ఈనెల 13న (శనివారం) ఉదయం 11 గంటలకు తిరుపతిలోని ప్రెస్ క్లబ్ వేదికగా తాము బహిరంగ చర్చకు సిద్ధంగా వస్తున్నట్లు ప్రకటించారు. ఈ చర్చకు తనతోపాటు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, శాప్ చైర్మన్ రవినాయుడు కూడా వస్తారని, ఈ చర్చకు జగన్‌మోహన్ రెడ్డి స్వయంగా వచ్చినా లేదా వైసీపీ తరపున ఎవరినైనా పంపించుకోవచ్చని సూచించారు. నిరుద్యోగ యువత వైసీపీ రాజకీయ విద్రోహ చర్యల కోసం తమ కెరీర్ పాడుచేసుకోవద్దని, రాబోయే నోటిఫికేషన్ల కోసం చదువుపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ధైర్యం ఉంటే చర్చకు వచ్చి మాట్లాడాలని, లేనిపక్షంలో నోరు మూసుకుని చేసిన ఆరోపణలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు.

# మెగా డీఎస్సీపై ఆరోపణలు అర్ధరహితం

- నిరుద్యోగులు, తల్లిదండ్రుల కష్టాలను జగన్ అవమానిస్తున్నారు
- రాష్ట్రాన్ని గెలిపించిన క్రీడాకారులకే ఉద్యోగాలు
- వాళ్లను ఫేక్ అనడానికి జగన్‌రెడ్డికి సిగ్గుందా?
- చట్టబద్ధ ఎంపిక ద్వారానే షాట్‌బాల్ అధ్యక్షుడినయ్యా
- టెన్త్ పేపర్లు చోరీ చేసిన నీచ చరిత్ర జగన్‌రెడ్డిది
- షార్ట్‌బాల్ క్రీడాకారులను ఫేక్ అంటావా?
- నాడు వాళ్లకు రూ.3లక్షలిచ్చి ఎందుకు సన్మానించావ్



మంగళగిరి (చైతన్య రథం): మెగా డీఎస్సీపై ఆధారాలు లేని ఆరోపణలు చేసి ఎంతో మంది నిరుద్యోగులు, వారి తల్లిదండ్రుల కష్టాలను జగన్‌రెడ్డి అవమానిస్తున్నారని ఎమ్మెల్యే కూన రవికుమార్ ధ్వజమెత్తారు. నేడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మాట్లాడిన ఆయన.. షార్ట్‌బాల్ క్రీడలో అర్హత కలిగిన వారికే డీఎస్సీలో ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. గుజరాత్ నేషనల్ గేమ్స్‌లో పతకాలు సాధించి జగన్‌రెడ్డి ద్వారా సత్కారం అందుకున్న వాళ్లకు నేడు ఉద్యోగాలు కల్పించామని వివరించారు. ఇప్పుడు వాళ్లను నకిలీ పత్రాలతో ఉద్యోగం పొందారని గొంతు చించుకుంటున్న జగన్‌రెడ్డి.. నాడు రూ.3లక్షలు రివార్డు ఇచ్చి ఎందుకు సత్కరించారని నిలదీశారు. గొడ్డలి పార్టీ బోగస్ గాళ్లు క్రీడాకారులకు ఉద్యోగాలు ఇస్తామని ఎర చూపారని... నిజాయితీగల ఓ క్రీడాకారుడు దీనిపై విజయవాడ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆ ఆడియోను సాక్షి మీడియాలో ప్రదర్శించి జగన్ వాస్కోడిగామాలా ఫీల్ అవుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ మేరకు షార్ట్‌బాల్ క్రీడా కోటలో ఉద్యోగం సాధించిన కొందరు క్రీడాకారుల వీడియోలను ప్రదర్శించారు.

**జగన్ స్కామ్స్ ఒక్కొక్కటిగా బట్టబయలు.. అందుకే డీఎస్సీపై ఆరోపణలు**

"ప్రజలు కొట్టిన ఓటు దెబ్బకు జగన్‌రెడ్డి చిన్న మెదడు చితికి.. డీఎస్సీపై అసత్యాలను ప్రచారం చేస్తున్నారు. ఒక్క టీచర్ ఉద్యోగం ఇవ్వని జగన్.. వేల ఉద్యోగాలు ఇచ్చిన చంద్రబాబు, లోకేష్ పేరు ప్రస్తావించడానికి కూడా అనర్హుడు. రాష్ట్రాన్ని గెలిపించిన క్రీడాకారులకు కూటమి ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తే... వాళ్లను ఫేక్ అనడానికి జగన్‌మోహన్ రెడ్డికి సిగ్గు ఉందా? జీవో నెం.4 తీసుకొచ్చి క్రీడా రంగంలో 2 శాతం ఉన్న రిజర్వేషన్లు 3 శాతం చేసి ఉద్యోగాలు ఇచ్చాం.

రాష్ట్రంలో నెం.1 నకిలీ జగన్‌మోహన్ రెడ్డి.. తాడేపల్లి ప్యాలస్, ఎలహంక, లోటస్ పాండ్ ఇలా అనేక భవనాలు జగన్‌రెడ్డి పేరు మీద ఉన్నాయా? చుండూరు నుంచి సరస్వతి పవర్ వరకు, భారతీ సిమెంట్ నుంచి సాక్షి పేపర్ వరకు జగన్‌రెడ్డి పేరు మీద ఉన్నాయా? తండ్రి అధికారం అడ్డం పెట్టుకుని వేల కోట్లు అక్రమంగా సంపాదించారు. ల్యాండ్ నుంచి మైన్ వరకు జగన్ చేసిన స్కామ్స్ అన్నీ ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఆ అంశాలను పక్కదారి పట్టించడానికే డీఎస్సీపై ఆరోపణలు చేస్తున్నారు."

**నిబంధనల ప్రకారమే నేను షార్ట్‌బాల్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యా**

"కూన రవికుమార్ పేరు పలకడానికి కూడా జగన్‌రెడ్డికి అర్హత లేదు. నేను చట్టబద్ధ ఎంపిక ప్రక్రియ ద్వారా 2025లో షాట్‌బాల్ అధ్యక్షుడిగా ఎంపికయ్యాను. అన్ని నిబంధనలు అనుసరించి క్రీడాకారులను ఎంపిక చేయడం, టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. పదో తరగతి పేపర్లు లీక్ చేసిన నీచ చరిత్ర జగన్‌రెడ్డిది. చిన్నతనంలోనే పదో తరగతి పేపర్లు దొంగిలించిన ఘనుడు జగన్. అలాంటి వ్యక్తి నన్ను విమర్శించడం సిగ్గుమాలిన చర్య. టెట్ క్వాలిఫై అయినవారికే డీఎస్సీలో ఉద్యోగాలు ఇచ్చాం. జగన్ లా మెరిట్ లేని వాళ్లకు, తక్కువ మార్కులు వచ్చిన వారికి మార్కులు కలిపి ఉద్యోగాలు ఇవ్వలేదు. జగన్ గొప్పగా చెప్పుకునే సచివాలయ ఉద్యోగాలు నిబంధనల ప్రకారం ఇవ్వలేదు. క్వాలిఫై కాని వాళ్లకు మార్కులు కలిపి ఉద్యోగాలు ఇచ్చారు."

**నాడు జగన్‌రెడ్డి సత్కరించిన వాళ్లకే నేడు క్రీడా కోటలో ఉద్యోగాలు ఇచ్చాం**

"జగన్‌రెడ్డి హయంలో గుజరాత్ నేషనల్ గేమ్స్‌లో పతకాలు సాధించిన వారికి నేడు డీఎస్సీలో ఉద్యోగాలు ఇచ్చాం. షార్ట్‌బాల్ క్రీడాకారులను ఫేక్ అంటున్న జగన్‌రెడ్డి.. నాడు వాళ్లకు రూ.3లక్షలు ఇచ్చి ఘనంగా ఎందుకు సన్మానం చేశాడు. జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చిన క్రీడాకారులకు నేడు ఉద్యోగాలు ఇచ్చాం. కనీసం క్రీడలపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. రాష్ట్రాన్ని గెలిపించిన క్రీడాకారులకు ఉద్యోగాలు ఇస్తే వాళ్లను అవమానించడానికి జగన్‌రెడ్డికి సిగ్గు ఉందా? క్రీడల్లో 2 శాతం ఉన్న రిజర్వేషన్లు కూటమి ప్రభుత్వం జీవో నెం.4ను తీసుకొచ్చి 3 శాతం రిజర్వేషన్లు పెంచాం. ఈ నిర్ణయంతో ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నిండాయి. నేను 2025లో షార్ట్‌బాల్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాను. అంతకు ముందు సర్టిఫికేట్లు అన్నీ శాప్ కార్యాలయంలో ఉంటాయి. వాటిని వైసీపీ నాయకులు చెక్ చేసుకోవాలి. నిరుద్యోగుల మీద జగన్‌రెడ్డి కక్ష గట్టి అనేక ఆరోపణలు చేస్తున్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోంది. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకుంటున్నారు. డీఎస్సీపై సుమారు 240 కేసులు వేశారు. డీఎస్సీని నిలుపుదల చేయాలని నకిలీ కేసులు వేశారు. జగన్‌రెడ్డికి న్యాయస్థానాలే మొట్టికాయలు పెట్టాయి. వేలాది మంది నిరుద్యోగుల పడిన కష్టాలను, వారి తల్లిదండ్రుల త్యాగాలను జగన్ అవమానిస్తున్నాడు."

**సాక్షిలో ప్రదర్శించిన ఆడియోపై స్ట్రాంగ్ కౌంటర్**

గొడ్డలి పార్టీ బోగస్ గాళ్లు క్రీడాకారులకు ఉద్యోగాలు ఇస్తామని ఎర చూపారు. నిజాయితీగల ఓ క్రీడాకారుడు దీనిపై ఫిర్యాదు చేశారు. ఆ క్రీడాకారుడు శాప్ కార్యాలయానికి ఫోన్ చేసి ఆ కాల్‌ను ట్రేస్ చేశారు. ఆ తర్వాత అతను విజయవాడ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ ఆడియోనే నేడు జగన్‌రెడ్డి సాక్షి టీవీలో ప్రదర్శించారు. దానికి జగన్‌రెడ్డి వాస్కోడిగామాలా ఫీల్ అవుతున్నారు. దీనిపై ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్‌లో ఎఫ్ఐఆర్ నెం. 75/2025 ప్రకారం కేసు నమోదు అయ్యింది. 2021-22లో అనంతపురం టోర్నమెంట్‌కు వెళ్లకుండా సర్టిఫికేట్ ఇచ్చామని అంటున్నారు. ఆ సమయంలో అధికారంలో ఉన్నది ఎవరు? అప్పుడు పరదాలు కట్టుకుని జగన్‌రెడ్డి పడుకున్నారా? అన్ని నిబంధనల ప్రకారమే క్రీడా కోటలో ఉద్యోగాలు ఇచ్చాం. డీఎస్సీలో ఎక్కడా అవకతవకలు జరగలేదు. దీనిపై చర్చకు మేము సిద్ధం. అంతేగానీ లేనిపోని ఆరోపణలతో యువత జీవితాలతో ఆడుకోవడం సరికాదని" కూన రవికుమార్ హితవు పలికారు.

# అమెరికా దళాల దాడిలో విశాఖ వాసి మృతి

- ఒమన్ తీరంలో సెట్టెబెల్లో నౌకలో సంఘటన
- మృతదేహం స్వదేశానికి రప్పించేందుకు ప్రయత్నాలు
- 24న పెళ్లిరోజు.. అంతలోనే విషాదం






విశాఖపట్నం(చైతన్యరథం): ఒమన్ తీరంలో మీ సెట్టెబెల్లో నౌకపై అమెరికా దళాలు జరిపిన దాడిలో మెరైన్ ఇంజనీర్, విశాఖపట్నం వాసి పట్నాల సురేశ్ మృతిచెందారు. అతడి మృతి చెందినట్లు కేంద్రం ధృవీకరించింది. మెరైన్ ఇంజనీర్ పట్నాల సురేశ్‌కు భార్య భార్గవితో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. రెండురోజుల క్రితం అమెరికా దళాలు జరిపిన దాడిలో నౌక ఇంజిన్ రూమ్‌లో భారీ పేలుడు సంభవించింది. దీంతో చీఫ్ ఇంజనీర్ పట్నాలా సురేష్‌తో పాటు డెక్ క్యాడెట్ ఆదిత్య శర్మ, ఇంజిన్ ఫిట్టర్ శివానంద్ చౌరాసియా కూడా మరణించారు. వీరి మృతదేహాలను స్వదేశానికి రప్పించేందుకు భారత విదేశీ వ్యవహా రాల మంత్రిత్వ శాఖ తన వంతు ప్రయత్నాలను ముమ్మరం చేసింది. మరో వైపు నౌకలపై దాడులను భారత్ తీవ్రంగా ఖండిం చింది. ఈ దాడి నేపథ్యంలో ఈ దేశంలోని అమెరికా దౌత్యవేత్తకు భారత్ సమన్లు జారీ చేసింది. నౌకలో మిగిలిన 25 మంది సిబ్బం దిని సురక్షితంగా భారత్‌కు రప్పించేందుకు ఇప్పటికే ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇరాన్ నుంచి చమురు రవాణా చేస్తున్న క్రమంలో ఆంక్షల పేరుతో అమెరికా దళాలు ఈ దాడి చేశాయి. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో హర్మూజ్ జలసంధి పరిసర ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకున్నాయి. దాంతో అప్ర మత్తంగా ఉండాలని భారత నౌకాయాన సంస్థలకు కేంద్రం స్పష్టం చేసింది. సురేశ్ మృతితో విశాఖపట్నంలోని అతడి కుటుంబ సభ్య లు కన్నీరుమున్నీరు అవుతున్నారు. అతడి మృతదేహాన్ని స్వస్థలా నికి రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లకు సురేశ్ కుటుంబసభ్యులు విజ్ఞప్తి చేశారు.

**శోక సంద్రంలో సురేష్ ఫ్యామిలీ**

మెరైన్ ఇంజనీర్ మృతిపై ఆయన భార్య భార్గవీ కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన మరణించే ముందు రోజు రాత్రి.. శుభరాత్రి, పిల్లలను బాగా చూసుకో అని సందేశం పంపారని ఆమె గుర్తు చేసుకుంది. ప్రతిరోజూ గుడ్ మార్నింగ్ అంటూ సందేశం పంపేవారని పేర్కొన్నారు. ఆ రోజు కూడా ఆయన గుడ్ మార్నింగ్ అంటూ సందేశం పెడతారని తాను ఎదురు చూస్తున్నానని చెప్పారు. ఆయన నుంచి సందేశం రాకపోవడంతో బిజీగా ఉండి ఉంటారని భావించానని పేర్కొన్నారు. కానీ ఆ తర్వాత ఆయన మరణించినట్లు వార్త వచ్చిందని.. దీంతో తాము దు:ఖ సాగరంలో మునిగిపోయామన్నారు. తాము మరికొద్ది రోజుల్లో 15వ వివాహ వార్షికోత్సవం జరుపుకోవాల్సి ఉందన్నారు.

ఆ క్రమంలో ఆయన కు స్వాగతం పలికేందుకు తమ కుటుంబసభ్యులంతా ఎదురు చూస్తున్నామని చెప్పారు. అలాంటి వేళ ఈ దుర్వార్త వినాల్సి వచ్చిందని పేర్కొన్నారు. తండ్రి మరణాన్ని పిల్లలిద్దరు జీర్ణించు కోలేక పోతున్నారని తెలిపారు. సురేష్ పబ్లిసిటీ కోరుకునే వ్యక్తి కాదని భార్య భార్గవి గుర్తు చేసుకున్నారు. ఆయన తన అభిరుచికి తగ్గట్లు మెరైన్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. రెండు దశాబ్దాలుగా ఆయన ఈ విధులు నిర్వహిస్తున్నారని వివరిం చారు. దాదాపు 12 ఏళ్ల పాటు ఆయన ఒకే కంపెనీలో చేస్తున్నా రని చెప్పారు. సురేశ్‌కు తల్లిదండ్రులతో పాటు ఒక సోదరి కూడా ఉందన్నారు.

సెలవు పెట్టి ఇంటికి వచ్చేందుకు సురేష్ తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. నౌకలోని జనరేటర్ గదిలో సాంకేతిక సమస్య తలెత్తిందని.. దానిని పరిష్కరించేందుకు ఆయ న అక్కడికి వెళ్లారని చెప్పారు. అంతలో అమెరికా దళాలు దాడి చేయడంతో తప్పించుకో లేకపోయారన్నారు. జూన్ 24వ తేదీ తమ పెళ్లి రోజు అని ఈ సందర్భంగా సురేష్ భార్య గుర్తు చేసుకు న్నారు. ఆ రోజుకు ఆయన వస్తారని తామంతా ఎదురు చూస్తున్నా మని భార్గవి వెల్లడించారు.

# రెండేళ్లలో రాష్ట్రాన్ని నిలబెట్టాం!

- రాష్ట్ర గమనం విధ్వంసం నుంచి వికాసం వైపు..
- ఐదేళ్లలో జగన్ ప్రజలకు చేసిందేమీ లేదు..
- అది చెప్పుకోలేకే.. రప్పా రప్పా అని ప్రజలను భయపెడుతున్నాడు
- జగన్‌కు ఓట్లేసిన 40శాతం ఓటర్లకూ వెన్నుపోటు పొడిచాడు
- 2029లో సీఎం అవ్వాలన్న జగన్ కల కలగానే మిగులుతుంది..
- కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి చాలా అవసరం...
- మరో పదేళ్లు కూటమి అవసరం రాష్ట్రానికి ఉంది
- ప్రతిపేదవాడి సొంతింటి కల నెరవేర్చేది కూటమి సర్కారే
- జర్నలిస్టులపట్ల చంద్రబాబు, కూటమిది సానుకూల దృక్పథం
- గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి ఫేస్ టు ఫేస్ ఇంటర్వ్యూ



అమరావతి (చైతన్య రథం): "రాష్ట్రాభివృద్ధికి జగన్ ఐదేళ్లలో చేయలేనిది.. మేం రెండేళ్లలో చేసి చూపించాం. ఇంకా చేస్తున్నాం, చేస్తాం కూడా. జగన్‌మీద నమ్మకంతో అతనికి ఓట్లు వేసిన 40 శాతం ఓటర్లకూ వెన్నుపోటు పొడిచాడు. 2029లో సీఎం అవ్వాలన్న జగన్ కల కలగానే మిగులుతుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి చాలా అవసరం. మరో పదేళ్లు కూటమి ప్రభుత్వమే రాష్ట్రానికి అవసరం, అధికారంలో ఉంటాం కూడా. ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చేది కూటమి ప్రభుత్వమే. జర్నలిస్టులపట్ల చంద్రబాబు, కూటమి ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉంది. రానున్న కాలంలో ప్రభుత్వ కార్యక్రమాలను మునుపటికంటే బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తా"మని గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. మహాన్యూస్ ఎండీ వంశీకృష్ణతో మంత్రి కొలుసు పార్థసారథి ఫేస్ టు ఫేస్.

**ప్రశ్న: కూటమి పాలన రెండేళ్లు పూర్తయ్యింది. విధ్వంసం నుండి వికాసం వైపు నడుస్తున్నామని ప్రభుత్వం అంటోంది. ప్రతిపక్షమేమో వెన్నుపోటు పొడిచిందని అభాండాలేస్తోంది. మీరేమంటారు?**

**జవాబు:** ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్ర పరిస్థితిని ప్రజలు అర్థం చేసుకున్నారనడానికి ఎన్నికల ఫలితాలే నిదర్శనం. జగన్ ఐదేళ్ల పాలనంతా విధ్వంసమే. ఏ బ్యాంకూ ఏపీకి అప్పులు ఇవ్వబోమని చెబితే వాళ్ల కాళ్లు పట్టుకుని ఏ రాష్ట్రం తీసుకోని విధంగా అధిక వడ్డీకి అప్పులు తీసుకోవడం.. రాజధానిలేని రాష్ట్రంగా ఐదేళ్లపాటు ఏపీని ఉంచడం.. రైతులను మోసం చేయడం.. ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేయడం వంటి విధానాలను రాష్ట్ర ప్రజలు విధ్వంసంగా భావించారు. సీఎం అయిన మొదటిరోజే ప్రజావేదికను కూల్చివేయడం, పోలవరం ప్రాజెక్టును గోదావరిలో ముంచేయడం, అమరావతి విషయంలో సీఎం కాకముందు ఒకమాట, సీఎం అయ్యాక మాట తప్పడం, మడమతిప్పి అమరావతిని పూర్తిగా విధ్వంసం చేయడంవంటి విషయాలను విధ్వంసంగా రాష్ట్ర ప్రజలు భావించారు.

రూ.10 లక్షల కోట్ల అప్పుల తట్టను రాష్ట్ర ప్రజల నెత్తిమీద జగన్ పెట్టినప్పటికీ... చంద్రబాబు తన విజన్‌తో రాష్ట్రాన్ని నిలబెడుతూ వస్తున్నారు. 1నే ఉద్యోగులకు జీతాలిస్తున్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని వదిలేసి వెళ్లిపోయిన పరిశ్రమలు, కంపెనీలు తిరిగి ఏపీకి వస్తున్నాయి. అమర్ రాజా, టెంపుల్టన్, జాకీ వంటి పరిశ్రమలు ఏపీ నుండి పారిపోవడాన్ని గమనించిన రాష్ట్రం.... నేడు ఏదోక మార్గం ద్వారా ఏపీకి వచ్చి పెట్టుబడులు పెట్టడానికి పోటీ పడుతున్నారు. రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను వైసీపీ తెస్తే.... రూ.9 లక్షల కోట్లను మేము రెండేళ్లలోనే క్షేత్రస్థాయిలో పెట్టుబడులు అమల్లోకి తెచ్చాం. సాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, మెరుగైన ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. జగన్ ఐదేళ్లపాటు బీజేపీతో కలిసి ఉన్నా... జగన్‌ను వాళ్లు నమ్మలేదు. కానీ ఈ రెండేళ్లలోనే బీజేపీ ప్రభుత్వం మా ప్రభుత్వాన్ని నమ్మి రాష్ట్రాభివృద్ధికి పూర్తిగా సహకరిస్తోంది.

**ప్రశ్న: జగన్ వెన్నుపోటు అంటున్నారు కదా... మీరేం చెబుతారు?**

**జవాబు:** 40 శాతం ఓట్లు వేసిన ప్రజల తరపున అసెంబ్లీకి రాకుండా జగన్ వారికి వెన్నుపోటు పొడిచారు. మద్యాన్ని పూర్తిగా నిషేధించి ఓట్లు అడుగుతామని చెప్పిన జగన్ మాట మార్చి రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచారు. భూమ్ భూమ్, ప్రెసిడెంట్ మెడల్ వంటి నీచమైన బ్రాండ్ల రూపంలో కల్తీ మద్యంతో 30 వేలమంది మహిళల మాంగల్యాలను తెంచి రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచారు. మాట తప్పం, మడమ తిప్పం అని అన్న వ్యక్తికి అసలు మడమే లేదని ఐదేళ్ల తర్వాత రాష్ట్ర ప్రజలకు అర్థమైంది. వైసీపీ ఐదేళ్ల పాలనలో సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ వంటివి లేవు, ఆరోగ్యశ్రీకి బిల్లులు చెల్లించకుండా రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచారు. 2019 ఎన్నికల హామీల్లో 85 శాతం హామీలను అమలు చేయకుండా ఆ విషయంలో కూడా రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచారు.

**ప్రశ్న: ప్రతిపక్ష హోదా ఇస్తేనే జగన్ అసెంబ్లీకి వస్తామంటున్నారు. దీనికి ఏమంటారు?**

**జవాబు:** ప్రతిపక్ష హోదాను ప్రజలు ఇవ్వాలి. జగన్‌కు ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వదలచుకోలేదని రుజువైంది. జగన్‌కు ప్రజాస్వామ్య వ్యవస్థల మీద నమ్మకం, గౌరవం లేవు. అసెంబ్లీ అంటే జగన్‌కు ఏమాత్రం గౌరవం లేదు. రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలపై జగన్‌కు అవగాహన కూడా లేదు.

**ప్రశ్న: 2024లో నేనే సీఎం అని జగన్ అంటున్నారు. దీనికి మీరు ఏమంటారు?**

**జవాబు:** నిద్రలో ఎవరైనా కలలు కనవచ్చు. ప్రజాస్వామ్యంలో కలలు కనే స్వేచ్ఛ ఎవరికైనా ఉంది కాబట్టి మేం ఎవరినీ తప్పుపట్టం. కానీ.... జగన్ ఈ రెండేళ్లలో ప్రజల విషయంలో వ్యవహరించిన తీరు ఏంటో వెనక్కి తిరిగి చూసుకోవాలి. తెనాలిలో గంజాయి బ్యాచ్‌ని, సమాజం అసహ్యించుకునే వ్యక్తులను పోలీసులు శిక్షించారనే కారణంతో ప్రజలను తప్పుదోవ పట్టించేలా గంజాయి బ్యాచ్‌కి జగన్ అండగా వెళ్లాడు. రైతులకు అండగా నిలబడే ఉద్దేశంతో రోడ్డు మీదకు వచ్చి రప్పా రప్పా అంటూ ప్లకార్డులు చూపించి రాష్ట్ర ప్రజలను భయాందోళనకు గురిచేసే ప్రయత్నం జగన్ చేశాడు.

**ప్రశ్న: జగన్ చెప్పే రప్పా రప్పా అంటే ఏంటి? దీనిపై మీ ఉద్దేశం ఏంటి?**

**జవాబు:** జగన్ అధికారంలో ఉన్న ఐదేళ్లలో ప్రజలకు చేసిందేంటో చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నాడు కాబట్టి....తన పార్టీ క్యాడర్‌ను రెచ్చగొట్టేందుకు ఈ రప్పా రప్పా అనే డైవర్షన్ పాలిటిక్స్....అలాగే రాష్ట్ర ప్రజలను భయాందోళనకు గురిచేసే విధంగా జగన్ వ్యవహరించే విధానం ఇది.

**ప్రశ్న: జగన్ బయటకు వెళ్లినప్పుడు 11 గంటలు హడావుడి చేస్తున్నాడు. దీనిపై మీ ఉద్దేశం ఏంటి?**

**జవాబు:** పెళ్లికి, చావుకు, పరామర్శకు, ఇలా ప్రతి సందర్భంలో ఏ నాయకుడైనా వేరే వేరే పరిస్థితుల్లో వెళతారు. కానీ జగన్ తనకు ప్రజల్లో బలం లేకపోవడంతో...తనకు బలం ఉందని చెప్పుకునేందుకు జనసమీకరణ బలంగా చేసి, ప్రజల మధ్యలో అత్యధిక సమయం ఉన్నట్టు చూపించి బలప్రదర్శన చేసుకోవడానికి పలు సందర్భాలను వాడుకుంటున్నాడు. జగన్‌కు అసలు ఏ సందర్భంలో ఎలా వ్యవహరించాలో కూడా అవగాహన లేదు.

**ప్రశ్న: ఈ రెండేళ్లలో మీ ప్రభుత్వానికి, శాఖలకు ఎన్ని మార్కులు వేస్తారు?**

జవాబు: 75-80 శాతం మా ప్రభుత్వానికి ఇస్తాను. మా శాఖలకు 60-70 శాతం మార్కులు ఇస్తాను.

**ప్రశ్న: గృహనిర్మాణ శాఖలో ఇళ్లకు సంబంధించిన పరిస్థితి ఏంటి?**

**జవాబు:** రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఇళ్లు మంజూరు చేసే అంశం లేదు. కేంద్రం చేతిలో ఉన్న ఈ విషయంపై ప్రజలు మా రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై కొంత అసంతృప్తిగా ఉన్నట్లు మా దృష్టికి వచ్చింది. కేంద్ర ప్రభుత్వానికి శాంక్షన్ లిస్టు పంపించాం, కేంద్రంపై ఒత్తిడి కూడా చేస్తున్నాం. పలు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో ఈ ప్రక్రియ ఆలస్యం అవుతోంది. రూరల్ హౌసింగ్ విషయంలో ఇది ఆలస్యమవుతోంది, కానీ అర్బన్‌లో మాత్రం శాంక్షన్ ఇవ్వడం, బిల్లులు ఇవ్వడం వేగంగానే జరుగుతోంది. రూరల్ హౌసింగ్‌కు సంబంధించిన శాంక్షన్లు ఏప్రిల్, మే నెలల్లో ఇస్తామని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో వెనక్కిపోయింది. ఈ నెలలో శాంక్షన్లు వస్తాయని ఆశిస్తున్నాం. వచ్చిన వెంటనే అర్హులందరికీ రూరల్‌లో ఇళ్లు ఇవ్వడానికి మా ప్రభుత్వం సంసిద్ధంగా ఉంది.

**ప్రశ్న: హౌసింగ్ స్టేట్ కాంపోనెంట్ ఎంత ఉంది ఇప్పుడు?**

**జవాబు:** గత ప్రభుత్వం రాష్ట్ర వాటా చాలా తక్కువ ఇచ్చి, చేతులు దులుపుకుంది. కానీ మా కూటమి ప్రభుత్వంలో 60:40 వాటాతో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం మొదటగా 40శాతం వాటాను ముందుగానే ఇవ్వాలన్న కేంద్ర నిబంధనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు సిద్ధంగా ఉంది.

**ప్రశ్న: లోటు బడ్జెట్ నేపథ్యంలో మీ ప్రభుత్వం ఎలా ముందుకు సాగుతుంది? ఎలా సాధ్యమవుతుంది?**

**జవాబు:** రాష్ట్రంలో ఎంత లోటు బడ్జెట్ ఉన్నా...ఎంత ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నా ఆర్థికపరమైన క్రమశిక్షణా విధానాలతో మా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. అలాగే కేంద్రం సహకారం, రాష్ట్రంలో రెవెన్యూ పెరుగుదలకు సంబంధించిన విషయాలు, ఆదాయం పెంచేందుకు ఉన్న అవకాశాలను ఆధారంగా చేసుకుని ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వాన్ని సమర్థవంతంగా ముందుకు నడిపిస్తున్నారు.

**ప్రశ్న: ఈ రెండేళ్లలో ఎన్ని ఇళ్లు పూర్తిచేశారు?**

**జవాబు:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ రెండేళ్లలో 4.50 లక్షల ఇళ్లు ప్రజలకు అందించాం. వీటిలో కొన్ని గత ప్రభుత్వ పాలనలో పెండింగ్ ఉన్న ఇళ్లు ఉన్నాయి. మరో 4 లక్షల ఇళ్లు ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని కూడా పూర్తిచేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. గత వైసీపీ ప్రభుత్వం చంద్రబాబు ఇచ్చారనే పేరుతో 4.7 లక్షల ఇళ్లు రద్దు చేసింది. 2.7 లక్షల మంది లబ్ధిదారులకు రూ.919 కోట్లు ఎగ్గొట్టారు. కానీ చంద్రబాబు జగన్ మాదిరి ఆలోచించలేదు. గత పాలనలో పెండింగ్ ఉన్న ఇళ్లు ఎందుకు కట్టలేకపోతున్నారు అనే విషయాలపై రివ్యూ పెట్టి, పలు కారణాలను తీసుకున్నారు. అధికారులు చెప్పిన పరిస్థితులను చంద్రబాబు అర్థం చేసుకుని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఏమాత్రం ఆలోచించకుండా ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, లక్ష రూపాయలు, మైనారిటీలకు రూ.50 వేలు అదనపు ఆర్థిక సాయం అందించిన ఘనత చంద్రబాబుది. దాదాపు రూ.3,500 కోట్ల ఆర్థిక భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోంది.

**ప్రశ్న: జగనన్న కాలనీలు ఏమయ్యాయి, వాటి పరిస్థితి ఏంటి?**

**జవాబు:** జగన్ కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు కూడా కొనసాగుతున్నాయి. వాటిని మా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం లేదు. గత ప్రభుత్వం ఇళ్ల స్థలాల కోసం సేకరించిన భూమిలో లే అవుట్ పూర్తికాకపోతే....ప్రస్తుత లే అవుట్‌లో ఉన్న ఖాళీలను కలిపి ఒక్కొక్క లబ్ధిదారుకి అర్బన్‌లో 2 సెంట్లు, రూరల్‌లో 3 సెంట్లు ఇచ్చేందుకు చంద్రబాబు మాకు ఆదేశాలు ఇచ్చారు. ఈ విషయంలో ఉన్న సాంకేతికపరమైన అంశాలను కూడా ఒక్కొక్కటిగా సరిచేసి ప్రభుత్వం ముందుకు వెళుతోంది. భూ సేకరణ విషయంలో కూడా ప్రభుత్వం అన్ని విధాలా ముందుకు వెళుతోంది. ప్రత్యేక కమిటీని కూడా నియమించింది.

**ప్రశ్న: ఐ అండ్ పీఆర్ శాఖ పనితీరు ఎలా ఉంది?**

**జవాబు:** రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల విషయంలో చాలా సానుకూలంగా ముందుకు సాగుతోంది. వైసీపీ పాలనలో 12 వేల మందికి అక్రెడిటేషన్ కార్డులు ఇస్తే...గత ప్రభుత్వం కంటే 75 శాతం అధికంగా కార్డులు ఇచ్చాం. జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్‌లు కూడా కొనసాగించాలని ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయంలో కూడా చంద్రబాబు సానుకూల దృక్పథంతో ఉన్నారు.

**ప్రశ్న: రెండేళ్ల పాలనలో సూపర్ సిక్స్, పెట్టుబడులు, హౌసింగ్, దీపం-2 పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగలిగారా?**

**జవాబు:** రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే ప్రక్రియలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత లోకేష్, మంత్రులు చేస్తున్న కష్టానికి తగిన విధంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కొంచెం వెనుకబడ్డామని నా ఉద్దేశం. ప్రభుత్వం తన పరిధిలో ప్రజల ప్రతి సమస్యను పరిష్కరిస్తూనే

(తరువాయి 12లో..)

# రెండేళ్లలో రాష్ట్రాన్ని నిలబెట్టాం!

(11వ పేజీ తరువాయి..)

ముందుకు కొనసాగుతోంది. కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లు కూడా సత్ఫలితాలు సాధిస్తున్నాయి. చంద్రబాబు ప్రభుత్వాన్ని నడిపేందుకు చూపిస్తున్న నిబద్ధత, కష్టపడే తత్వాన్ని నేను దగ్గరుండి చేస్తున్నాను. ఇలాంటి నాయకులు ఎవరూ లేరు. అన్ని కోణాల్లో రాష్ట్రానికి ఎలా మంచి చేయాలో సీఎం ఆలోచిస్తున్నారు. చంద్రబాబుకు తోడుగా యువమంత్రి నారా లోకేష్ కూడా అహర్నిశలు శ్రమపడుతున్నారు. ప్రభుత్వం చేసిన మంచిని ఐ అండ్ పీఆర్ ద్వారా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో నేను కూడా వెనుకబడ్డానని అనుకుంటున్నాను. ఇకపై బలంగా పనిచేయాలని నాకు అర్థమైంది.

**ప్రశ్న: కాంగ్రెస్, వైసీపీ, టీడీపీలో మీరు గమనించిన కీలకమైన విషయాలు ఏంటి?**

**జవాబు:** ఏ ప్రభుత్వంలో నేను చూడని విధంగా లాంగ్ విజన్ ఉన్న నాయకులు చంద్రబాబు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు ఏమైనా మంచి చేయాలంటే కొన్ని అడ్డంకులు ఉండేవి. కానీ చంద్రబాబు ప్రజలకు మంచి చేసే విషయంలో అడ్డంకులు చెప్పే పరిస్థితులు ఎక్కడా కనిపించడం లేదు. సాంకేతికపరమైన అంశాలపై అవగాహన, వాటిపై లోతైన అధ్యయనం చేసే సామర్థ్యం చంద్రబాబుకు తప్ప మరొక నాయకుడికి ఎవరికీ లేదని నా వ్యక్తిగత అభిప్రాయం. చంద్రబాబును పార్టీలోని వారు, ప్రజలు అర్థం చేసుకోగలుగుతున్నారా, లేదా అనే అంశాలను పరిశీలిస్తే....ప్రజలు తమ సమస్యలపై తప్ప ఇతర ఆలోచనలు చేసే పరిస్థితుల్లో లేరు. నాయకులు కూడా ఇదే తీరులో కనిపిస్తున్నారు. కానీ చంద్రబాబు మాత్రం వ్యక్తులను కాకుండా వ్యవస్థను ముందుకు నడిపే ఉద్దేశంతోనే ఆలోచించి ముందుకు సాగుతున్నారు. మెరుగైన సంక్షేమం ఇస్తున్నారు. పెన్షన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలకు ఈ రెండేళ్లలో రూ.70 వేల కోట్ల నుండి రూ.80 వేల కోట్లు ఖర్చుపెట్టాం. గత వైసీపీ ప్రభుత్వంతో పోలిస్తే ఈ రెండేళ్లలోనే మేము అత్యధికంగా సంక్షేమానికి ఖర్చుపెట్టాం. దీనిపై నేను ఎవరితోనైనా ఓపెన్ డిబేట్‌కి సిద్ధం. మా నూజివీడు నియోజకవర్గంలోనే గతంలో నేను ఎన్నడూ చూడని విధంగా అభివృద్ధి, సంక్షేమాన్ని అందించగలిగాను.

**ప్రశ్న: జగన్‌లో ఐదేళ్లు మీరు చూసిందేంటి? చంద్రబాబులో ఈ రెండేళ్లలో మీరు ఏం గమనించారు? ఈ అంశాలపై ప్రజలకు మీరు ఇచ్చే సందేశం ఏంటి?**

**జవాబు:** జగన్ మేమే అధికారంలోకి వస్తామని ఇప్పుడు అనడమే కాదు....అధికారంలో ఉండగా వై నాట్ 175? అన్నారు. సిద్ధం సభలు కూడా నిర్వహించి ప్రజలను ప్రక్కదోవ పట్టించారు. కూటమి ప్రభుత్వం మాత్రం రానున్న కాలంలో మరింత కొనసాగాలనే ఉద్దేశం నాలో బలంగా ఉంది. ప్రజలు ఈ విషయాన్ని కూడా గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. భవిష్యత్తు తరాల కోసం జగన్ ఏనాడూ ఆలోచించలేదు. జగన్ తన స్వార్థం కోసం ప్రజలకు కొన్ని స్వార్థపూరిత సంక్షేమ పథకాలు ఇచ్చి, తానే గొప్ప అనుకునేలా ప్రజలను నమ్మించాలని ప్రయత్నం చేశాడు. కానీ చంద్రబాబు మాత్రం




రైతులు, నిరుద్యోగులు, వృద్ధులు, వికలాంగులు, అన్ని వర్గాలను ఎలా బాగుచేయాలో అనే ఆలోచనతోనే ముందుకు సాగుతున్నారు, పథకాలను అమలు చేస్తున్నారు. ఏపీకి ప్రపంచ స్థాయి గుర్తింపును సాధించాలనే ఉద్దేశంతోనే చంద్రబాబు పనిచేస్తున్నారు. భవిష్యత్తు తరాలకు బలమైన పునాదులు వేయాలంటే కూటమి ప్రభుత్వం కొనసాగాల్సిన అవసరం ఉంది. పెట్టుబడులు సాధించడం, ఉద్యోగాలు మెరుగుపర్చడం, రైతులు నిలబడడం కోసం, వ్యవసాయం లాభదాయకంగా కొనసాగడం కోసం, హార్టీకల్చర్ మరింత అభివృద్ధి చెందడం కోసం కూటమి ప్రభుత్వం మరో పదేళ్లు ఉండడం చాలా అవసరం. ఏపీ అనేది చాలా యంగెస్ట్ ప్రభుత్వం.

**ప్రశ్న: జగన్ చెప్పిన మావిగన్ గురించి మీరు ఏమంటారు?**

**జవాబు:** ఒక పది మందితో సంప్రదించి మంచి నిర్ణయం తీసుకోవాలని జగన్ ఏనాడూ అనుకోడు. తన ఆలోచనలను రాష్ట్రమంతా ఆమోదించాలనే విధంగా జగన్ ఆలోచనా తీరు ఉంటుంది. వై నాట్ 175? మూడు రాజధానులు అని 11 స్థానాలకు పడిపోయారు. నేడు మావిగన్ దెబ్బకు 11 నుండి ఏ స్థాయికి వైసీపీని తీసుకెళుతుందో ప్రజలే నిర్ణయించాలి. జగన్ పూర్తిగా రాజధాని అమరావతికి వ్యతిరేకం. జగన్ దృష్టిలో రాజకీయం అనేది ప్రజల మంచి కోసం కాదు...తన బలాన్ని ప్రతిపక్షంపై వాడి అణచివేయడమే రాజకీయం అని జగన్ ఆలోచిస్తాడు. జగన్ సిద్ధాంతపరమైన విధంగా ముందుకు సాగడు....తన సొంత ఆలోచనలు, పరిపక్వత లేని ఆలోచనలతో ముందుకు వెళతాడు. మావిగన్ అనేది పెద్ద కామెడీ వ్యవహారంగా నేను భావిస్తాను. మావిగన్ అనేది సమాజంలో పెద్ద కామెడీ ఐటమ్‌లా నిలిచింది. ఇది ఒక కామెడీ అంశం అని జగన్‌కు కూడా అర్థమైంది. జగన్‌కి తన భజనపరులు చెప్పినవే నచ్చుతాయి. అంతేకానీ..అనుభవం ఉన్నవారిని జగన్ సంప్రదించడు. కొంతమంది స్వార్థపరులు జగన్‌కి యస్ బాస్ అనడం, జగన్ నిర్ణయాలకు భజన కొట్టడం నేను గమనించాను. తప్పుని తప్పు అనే పరిస్థితులు జగన్ దగ్గర కనిపించవు. వైసీపీ పాలనలో జరిగిన స్కాముల విషయంలో ప్రస్తుతం బయటకు వస్తున్న వాస్తవాలు చూసి జగన్‌మోహన్ రెడ్డే షాక్‌కు గురయ్యారు. జగన్ పీఏ కదలికలు, వ్యవహారాలపై కూడా జగన్‌కు అవగాహన లేదు. ఇలాంటి జగన్ రాష్ట్రం గురించి ఏం ఆలోచిస్తాడు? అనే అంశాలను ప్రజలు గమనించాలి. కూటమి ప్రభుత్వం ప్రజల స్పందన కనుక్కుని, వ్యవస్థల్లోని లోపాలను సరిచేసుకుంటూ ముందుకు సాగుతోంది. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా, ప్రజలను సంతోషపెట్టే విధంగానే ప్రభుత్వం ముందుకు నడవాలన్నది చంద్రబాబు ఆలోచన.

**ప్రశ్న: వైసీపీ భవిష్యత్తు ఎలా ఉండబోతుంది? నేటి వైసీపీ కార్యక్రమాలు ప్రజల కోసమా, ప్రభుత్వంపై దాడి చేయడమా?**

**జవాబు:** వైసీపీ ఐదేళ్ల పాలనలో పోలీసులను వ్యక్తిగత ఏజెన్సీలా జగన్ మార్చుకున్నాడు. తెలుగుదేశం పార్టీ మాత్రం ప్రజల సమస్యలపై మాత్రమే పోరాడే తత్వం ఉన్న పార్టీ. జగన్ నేటి ఉద్దేశం ఏమిటంటే...ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలకు అడ్డుపడడమే. కూటమి ప్రభుత్వానికి అడుగడుగునా అడ్డుపడడమే జగన్ ఉద్దేశం. జగన్ ఈ రెండేళ్లలో ఏనాడూ ప్రభుత్వం ఇలా చేస్తే బాగుంటుందని సూచనలు చేసిన దాఖలాలు ఎక్కడా లేవు. ఎంత సేపు రప్పా రప్పా, కక్షసాధింపులు అనే అంశాలపై తప్ప జగన్‌కు మరొక ఆలోచనే లేదు. వైసీపీ కార్యకర్తలు కూడా జగన్‌పై పూర్తిగా అసంతృప్తిగా ఉన్నారు. జగన్ ఇకపై మారడు...మా భవిష్యత్తు కూడా నాశనమే అని వైసీపీ కార్యకర్తలు భావిస్తున్నారు. 2029 ఎన్నికలు జగన్ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చబోతుందని ఆశిస్తున్నాను. రాష్ట్ర ప్రజలు, ఓటర్లు చాలా తెలివైనవారు. రాష్ట్ర ప్రజలు సహాయం కోరుకుంటున్నారు, అలాగే రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కూడా ఆలోచనతో ప్రజలు ఆలోచిస్తున్నారు. 2029లో కూటమి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడం ఖాయం.

**ప్రశ్న: నరేంద్ర మోదీ అత్యధిక కాలం ప్రధానిగా నిలబడ్డారు. మీ స్పందన ఏంటి?**

**జవాబు:** మోదీ ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. దేశంలో అగ్రస్థానంలో ఉన్న దేశాలు కూడా భారత్‌ను చూసి భయపడే పరిస్థితిని మోదీ తెచ్చారు. రానున్న కాలంలో ఇండియా అగ్రస్థానం వైపు పయనిస్తుందని భావిస్తున్నాను. ఏపీకి మోదీ, ఎన్డీయే ప్రభుత్వం సహాయ సహకారాలు, ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని ఆశిస్తున్నాను. మోదీ నాయకత్వం దేశానికి చాలా అవసరం.

**ప్రశ్న: రాష్ట్ర ప్రజలకు మీరు ఇచ్చే సందేశం ఏంటి?**

**జవాబు:** భవిష్యత్తు తరాల కోసం కూటమి ప్రభుత్వం మెరుగైన సదుపాయాలు నిర్మించడం కోసం పనిచేస్తోంది. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు ప్రచారసాధనాలు కావు. సంక్షేమం ద్వారా భవిష్యత్తును నిర్మించడమే లక్ష్యం. సంక్షేమంతోపాటు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తున్నాం. అన్నదాత సుఖీభవ పథకంతోపాటు భవిష్యత్తులో నీటి సమస్యలు రాకుండా పోలవరం ప్రాజెక్టును కూడా పూర్తిచేస్తున్నాం. రైతులకు ధాన్యం డబ్బులను 24 గంటల్లోనే మా ప్రభుత్వం ఇచ్చి రికార్డు సాధించింది. బలమైన రాష్ట్రాన్ని నిర్మించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. మన పిల్లలు, మన వర్గాల భవిష్యత్తును నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు అండగా నిలవాలని కోరుకుంటున్నాను.

# తప్పుడు పత్రాలు సృష్టించి ఇంటి కాంపౌండ్ వాల్ కూల్చివేత

- **టీడీపీకి అనుకూలంగా పనిచేస్తున్నారంటూ కూరగాయల షాపు కూల్చివేత**
- **అడ్డకుంటే చంపేస్తామని బెదిరింపులు**
- **టీడీపీకి అనుకూలంగా ఉన్నారని వరిపైరుకు నీరు నిలిపివేత**
- **అర్జీలు స్వీకరించిన మంత్రి ఆనం, ఏపీ నూర్‌బాషా కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా**

మంగళగిరి (చైతన్య రథం): ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం గొల్లపూడి గ్రామానికి చెందిన చిగురుపాటి వెంకటేశ్వర రావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇస్తూ "మా గ్రామంలో సర్వే నంబర్ 553/4లోని మా సొంత స్థలంలోని కాంపౌండ్ వాల్ కూల్చివేయబడింది. దీనిపై భవానీపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం. ఆ ఫిర్యాదులో సాక్షుల వివరాలు పేర్కొనలేదని, సదరు స్థలం సత్యవతి పేరుమీద కొనుగోలు చేయబడిందని పోలీస్ అధికారులు తెలిపారు. డాక్యుమెంట్ నంబర్ 1979 గురించి విచారించి దాని కాపీని పంపాల్సిదిగా సంబంధిత జాయింట్ సబ్-రిజిస్ట్రార్‌ను కోరారు. కానీ రిజిస్ట్రార్ కార్యాలయంలో 1979 నాటి పత్రాలు అగ్నిప్రమాదంలో కాలిపోయాయి. అందువల్ల 1971 నుండి 1988 మధ్య నమోదైన పత్రాలకు సంబంధించిన రికార్డులు లేవు, కాబట్టి పోలీసులకు



ఎటువంటి రికార్డులూ సమర్పించబడలేదు. ఆ తర్వాత డాక్యుమెంట్ నంబర్ 6079/1979కి సంబంధించిన విషయాన్ని దినపత్రికలో ప్రచురించారు. 1971-1988 మధ్య నమోదైన పత్రాలకు సంబంధించి ఆయా పక్షాలు వచ్చి మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అధికారులు సూచించారు, కానీ అలా జరగలేదు. కాబట్టి చట్టపరంగా ఆ పత్రం నకిలీదిగా పరిగణించబడుతుంది. సర్వే నంబర్ 553/4లో ఉన్న భూమి రావురి మహాలక్ష్మికి చెందినది. చిగురుపాటి రంగారావు ఆ భూమిని ప్లాట్లుగా విభజించి విక్రయించారు, కానీ ఆ ప్లాట్ల వివరాలలో సదరు సర్వే నంబర్ నమోదు చేయబడలేదు." అని పేర్కొంటూ దీనిపై సమగ్రంగా విచారించి తమకు న్యాయం చేయాలని గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చారు.

తూర్పుగోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, కొవ్వూరు పట్టణానికి చెందిన చెల్లింకుల దేవీకృష్ణ గ్రీవెన్స్‌లో అర్జీ ఇస్తూ "కొవ్వూరు పట్టణంలోని అల్లూరి సీతారామరాజు సెంటర్ వద్ద ట్రాఫిక్ అంతరాయం లేకుండా చిన్న షెడ్‌లో కూరగాయల వ్యాపారాన్ని చేసుకుంటూ నా కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. నా షాపునకు విద్యుత్ శాఖ వారు కరెంటు సర్వీసు కూడా ఇచ్చారు. మున్సిపల్ ఆఫీసులో పన్నులు కూడా చెల్లిస్తున్నాను. కొవ్వూరు పట్టణానికి చెందిన ఆలా భగవాన్, ఆయన అనుచరుడు నాయుడు శేఖర్ వచ్చి షాపును ధ్వంసం చేసి నన్ను బలవంతంగా నెట్టేశారు. చివరకు నన్ను దూషించి చంపేస్తామని బెదిరిస్తున్నారు. నేను తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్నానే కక్షతో ఇదంతా చేస్తున్నారు." అని దీనిపై విచారణ చేసి తమను ఆదుకోవాలని గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు.

తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, తొండవాడ గ్రామానికి చెందిన వావులూరు పెరుమాళ్ (రఘు యాదవ్) గ్రీవెన్స్‌లో అర్జీ ఇస్తూ "మా నాన్న వావులూరు సుబ్రమణ్యం 1978 సంవత్సరంలో అసెంబ్లీ శాసనసభ్యునిగా పోటీచేశారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి నేను గ్రామ కమిటీ కార్యదర్శిగా, ప్రెసిడెంట్‌గా పార్టీ కార్యక్రమాల్లో పనిచేస్తున్నాను. ఇది సహించని కొందరు తమపై వ్యక్తిగత కక్షలకు పాల్పడుతున్నారు. మా వరిపైరుకు కావాలనే నీరు రాకుండా చేశారు. దీంతో వరిపైరు ఎండిపోయింది. నాకు ముగ్గురు కుమార్తెలు, వాళ్లకు అప్పుచేసి పెళ్లిళ్లు చేశాను. కావున నాకు తిరుమల కొండపైన జీవనాధారం కొరకు ఒక చిన్ని అంగడిని ఏర్పాటు చేసి ఇవ్వాలని కోరుకుంటున్నాను." అని గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చారు. వీటితోపాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా, మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని ఆర్థిక తోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# భవిష్యత్ వైద్య విధానాల్లో 'క్వాంటం బయాలజీ' కీలకం

- వైద్య విద్యా ప్రణాళికలో చేర్చేందుకు ఎన్ఎంసీకి ప్రతిపాదనలు
- ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వీసీ వెల్లడి



అమరావతి (చైతన్య రథం): వైద్య పరిశోధనలు, చికిత్సా విధానాల్లో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా రాబోయే రోజుల్లో 'క్వాంటం బయాలజీ' కీలకపాత్ర పోషించనుందని డా. ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డా. పులాల చంద్రశేఖర్ స్పష్టం చేశారు. క్వాంటం బయాలజీ అనేది వైద్యం, రోగ నిర్ధారణ మరియు బయోమెడికల్ పరిశోధనలలో విప్లవాత్మక మార్పులు తీసుకురాగల అభివృద్ధి చెందుతున్న రంగమని ఆయన పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో గురువారం "క్వాంటం బయాలజీ: అణువుల నుండి వైద్యం వరకు" అనే అంశంపై వెబెక్స్ ద్వారా ప్రతిష్ఠాత్మక వెబ్ సెమినార్ నిర్వహించినట్టు వీసీ తెలిపారు. ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి ప్రద్యుమ్న సూచనల మేరకు ఈ సెమినార్ నిర్వహించామని, ఇందులో ఆయన అమూల్యమైన సలహాలు, క్వాంటం ప్రాముఖ్యతలను వివరించారన్నారు.

**డిప్లొమా, సర్టిఫికేట్ కోర్సులు -ఎన్ఎంసీకి ప్రతిపాదనలు**

క్వాంటం బయాలజీకి సంబంధించిన డిప్లొమా మరియు సర్టిఫికేట్ కోర్సులను త్వరలో ప్రవేశపెట్టవలసిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే ఆరోగ్య సంరక్షణ విద్యను ప్రోత్సహించడానికిగాను, దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో క్వాంటం బయాలజీ విద్య, శిక్షణా మాడ్యూళ్లను పాఠ్యాంశాల్లో చేర్చేలా జాతీయ వైద్య కమిషన్‌కు (ఎన్ఎంసీ) విశ్వవిద్యాలయం తరపున ప్రతిపాదనలు పంపుతామని ఆయన వెల్లడించారు. తమకు మరియు వర్సిటీకి నిరంతరం మద్దతు ఇస్తూ, మార్గనిర్దేశం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి, వైద్య ఆరోగ్య మంత్రికి, ఆరోగ్య, విద్యా శాఖా కార్యదర్శులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**క్వాంటం సాంకేతికతతో ఆరోగ్య వ్యవస్థల బలోపేతం**

క్వాంటం సాంకేతికతతో ఆరోగ్య వ్యవస్థల బలోపేతంపై ముఖ్యమంత్రి కార్యదర్శి పి.ఎస్. ప్రద్యుమ్న ఈ సెమినార్‌కు ఆన్‌లైన్ ద్వారా హాజరయ్యారు. ఆయన ప్రారంభోపన్యాసంలో ఆరోగ్య సంరక్షణ, పరిశోధన మరియు ఆవిష్కరణల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో క్వాంటం సాంకేతికతల ప్రాముఖ్యతను వివరించారు. ప్రజా ఆరోగ్య వ్యవస్థలలో క్వాంటం సైన్స్‌ను ప్రోత్సహించడానికి ప్రభుత్వపరంగా చేపడుతున్న చర్యలను వివరించారు. ఐఐటీ తిరుపతి డైరెక్టర్ కె.ఎన్. సత్యనారాయణ ఆన్‌లైన్ ద్వారా మాట్లాడుతూ ఆధునిక ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో క్వాంటం భౌతికశాస్త్రం యొక్క ఆవశ్యకతను, దాని అనువర్తనాలను వివరించారు. ఈ సెమినార్‌కు ఐఐటి ఢిల్లీ మరియు ఎయిమ్స్ ఢిల్లీకి చెందిన ప్రొఫెసర్ అరత్ కల్రా 'రిసోర్స్ పర్సన్'గా వ్యవహరించారు. ఆయన "క్వాంటం జీవశాస్త్రం: అణువుల నుండి వైద్యం వరకు" అనే అంశంపై విపులమైన ఉపన్యాసం ఇచ్చారు. వైద్య, జీవశాస్త్ర రంగాలలో క్వాంటం బయాలజీ తీసుకువస్తున్న ఇటీవలి పురోగతులను ఆయన సోదాహరణంగా వివరించారు.

ఈ సెమినార్ ద్వారా జీవ ప్రక్రియలలో క్వాంటం దృగ్విషయాల పాత్రను వైద్య వర్గాలు అర్థం చేసుకోవడానికి అద్భుతమైన వేదిక లభించింది. అనుబంధ వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపక సభ్యులు చురుకుగా పాల్గొని వక్తతో తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా. టి. సాయి సుధీర్, పబ్లికేషన్స్ డైరెక్టర్ డా. కె. సుధ, ఏక్యూవీ డైరెక్టర్ శ్రీధర్, ఏపీఎస్ఏహెచ్‌పీసీ కార్యదర్శి సుమైలా సహా పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

# శవ రాజకీయాలు.. జగన్ అసలు రంగు!!

విశాఖ ఉక్కు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాల కన్నీళ్లపై రాజకీయ భవనం నిర్మించుకోవాలని చూస్తున్నారు జగన్ రెడ్డి. విశాఖ ఉక్కు కర్మాగారంలో జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలు, గాయపడిన బాధితులు అనుభవిస్తున్న వేదన మాటల్లో చెప్పలేనిది. ఈ సందర్భంలో రాజకీయాలకు అతీతంగా అందరూ బాధితులకు అండగా నిలవడం కనీస బాధ్యత. కానీ జగన్ రెడ్డి బాధిత కుటుంబాల కన్నీళ్లను తుడవడం కంటే బాధితుల కన్నీళ్లపై తన రాజకీయ భవనం నిర్మించుకొనే ప్రయత్నం చేయడం విమర్శలకు తావిస్తోంది. బాధితుల కన్నీళ్లను రాజకీయ పెట్టుబడిగా మార్చే ప్రయత్నం ద్వారా ప్రజల మనసులను గెలవలేరు. విషాదాలను రాజకీయ భవన నిర్మాణానికి కాకుండా బాధితుల జీవితాల పునర్నిర్మాణానికి ఉపయోగించాలి. కానీ శవ రాజకీయాలకు అలవాటుపడి, ఎటువంటి ప్రజా సిద్ధాంతం లేకుండా అబద్ధాలతో పార్టీని స్థాపించి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి, మళ్లీ అధికారం పోగానే ఎక్కడ శవం కనపడితే అక్కడికి రాబందు వలే వాలిపోతున్నాడు. మళ్లీ అధికారంలోకి రావడం కోసం నిజాలకు నిలువు పాతర వేసి జనాన్ని కుడి, ఎడమల దగా చేయాలని చూస్తున్న జగన్ శవ రాజకీయాలను ప్రజలు గుర్తించాలి. ఆయన అబద్ధాలను, శవ రాజకీయాలను అడ్డుకోకపోతే ప్రజల భవిష్యత్తు మరోసారి అంధకారమవుతుంది.

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదం వంటి విషాద ఘటనలను రాజకీయాలకు అతీతంగా చూడాలి. ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయడం, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించడం మొదటి ప్రాధాన్యత కావాలి. విశాఖ స్టీల్ ప్లాంట్ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ. ఉక్కు ప్లాంట్ నిర్వహణ, భద్రతా ప్రమాణాలు, సాంకేతిక వ్యవహారాలు ప్రధానంగా యాజమాన్యం పరిధిలో ఉంటాయి. ప్రతి పారిశ్రామిక ప్రమాదాన్ని రాష్ట్ర రాజకీయాలతో ముడిపెట్టడం వాస్తవాలను వక్రీకరించడమే అవుతుంది. జగన్ హయాంలో కూడా రాష్ట్రంలో అనేక పారిశ్రామిక ప్రమాదాలు జరిగాయి. అప్పట్లో ప్రతిపక్షం తెలుగుదేశం బాధితులకు న్యాయం కోరింది తప్ప రాజకీయ లాభనష్టాల కోణంలో చూడలేదని తెలుసుకోవాలి.

**కార్మికుల ప్రాణాల కంటే తన రాజకీయ లాభమే ముఖ్యం జగన్‌కి!**

పరిశ్రమల్లో ప్రమాదాలు జరగడం దురదృష్టకరం. కానీ ఆ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాల కన్నీళ్లను తుడవాల్సిన సమయంలో రాజకీయ లబ్ధి కోసం జగన్ రెడ్డి ప్రయత్నించడం నీచ రాజకీయం. విశాఖ ఉక్కు కర్మాగారంలో జరిగిన ప్రమాదం అందరినీ కలచివేసింది. అమాయక కార్మికుల ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. ఇలాంటి సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించడం, ప్రమాదానికి గల కారణాలను గుర్తించి భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడం రాజకీయ నాయకుల బాధ్యత. కానీ జగన్ మాత్రం ఈ విషాదాన్ని కూడా రాజకీయంగా వాడుకోవాలని చూడడం శోచనీయం. ప్రమాదం జరిగిన వెంటనే విచారణ పూర్తికాకముందే ఆరోపణలు చేయడం, రాజకీయ విమర్శలకు దిగడం బాధ్యతాయుతమైన నాయకత్వం కాదు. వాస్తవాలు వెలుగులోకి రాకముందే తీర్పులు చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే. ఏ పరిశ్రమలోనైనా ప్రమాదాలకు సాంకేతిక కారణాలు, నిర్వహణపరమైన లోపాలు లేదా మానవ తప్పిదాలు కారణం కావచ్చు. అందుకే విచారణ సంస్థలు, నిపుణులు నివేదిక ఇచ్చిన తర్వాతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. విశాఖ ఉక్కు కర్మాగారం దేశానికే గర్వకారణం. వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న ఈ సంస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ముందుకు సాగుతోంది. అలాంటి సంస్థలో జరిగిన ప్రమాదాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం కార్మికుల మనోభావాలను దెబ్బతీస్తూ, కార్మికుల ప్రాణాల కంటే తన రాజకీయ లాభమే ముఖ్యమన్న సందేశాన్ని ఇచ్చారు జగన్ రెడ్డి.

**విశాఖ ఉక్కు కార్మికులపై కపట ప్రేమ!**

గత ఐదేళ్లలో రాష్ట్రంలో జరిగిన పారిశ్రామిక ప్రమాదాల సమయంలో జగన్ ప్రభుత్వం ఏ విధంగా స్పందించిందో ఒకసారి గుర్తు తెచ్చుకోవాలి. అనేక పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగినప్పుడు బాధిత కుటుంబాలకు న్యాయం చేయడం కంటే విమర్శలను తప్పించుకోవడానికి ఎదురుదాడిని ఎంచుకున్నారు. అప్పుడు ఆ విధంగా వ్యవహరించిన జగన్ నేడు ఒక్కసారిగా కార్మికుల సంక్షేమంపై ప్రేమ ఒలకపోయడం రాజకీయ అవకాశవాదం కాక మరేమిటి? విషాద ఘటనలపై రాజకీయ విమర్శలు చేయడం చాలా సులభం. నిజమైన నాయకత్వం అంటే బాధితుల పట్ల సానుభూతి చూపడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకునే దిశగా సూచనలు చేయాలి. విశాఖ ఉక్కు ప్రమాదాన్ని రాజకీయ యుద్ధానికి ఆయుధంగా మార్చడం కంటే కార్మికుల భద్రతపై జాతీయ స్థాయిలో చర్చ ప్రారంభించడం సమాజానికి మేలు చేస్తుంది. విషాదంలోనూ రాజకీయ లాభం చూసుకోవడం కాదు, మానవత్వం చూపించడం నిజమైన నాయకుడి అసలు బాధ్యత.

**జగన్ హయాంలో జరిగిన నష్టానికి కూటమి ప్రభుత్వమే న్యాయం!**

2020 మే 7న ఎల్‌జీ పాలిమర్స్ కంపెనీలో స్టైరిన్ విషవాయువు లీకై 12 మంది చనిపోయారు. వందలాది మంది అస్వస్థతకు గురయ్యారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం కోటి రూపాయల నష్టపరిహారం ప్రకటించి ప్రభుత్వ నిధులే అందజేశారు. కానీ ఎల్‌జీ పాలిమర్స్ కంపెనీ నుంచి జగన్ సీఎంగా ఉండి బాధితులకు ఒక్క రూపాయి కూడా పరిహారం ఇప్పించలేకపోయారు. ఇప్పుడు స్టీల్ ప్లాంటులో పర్మినెంట్ ఉద్యోగుల కుటుంబాలకు రూ.2 కోట్ల వరకు పూర్తి పరిహారం ఇప్పిస్తూ, మరోవైపు ప్రభుత్వం తరఫున రూ.25 లక్షలు చొప్పున అందిస్తే అది సరిపోదని విశాఖకు వచ్చి జగన్ రెడ్డి గగ్గోలు పెట్టడం విడ్డూరంగా ఉంది. స్టీల్ ప్లాంటు బాధితులకు పరిహారంతో పాటు శాశ్వత ఉద్యోగాలు ఇవ్వడానికి, వారి పిల్లల చదువులు, నివాసానికి క్వార్టర్ సదుపాయం కల్పించడానికి కేంద్ర ఉక్కు శాఖా మంత్రి కుమారస్వామి అంగీకరించారు. ఆనాడు సీఎం హోదాలో ఉన్న జగన్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తామని హామీ ఇచ్చారు. విషవాయువు పీల్చిన బాధితులకు హెల్త్‌కార్డులు అందజేసి జీవితాంతం ఉచిత వైద్యం అందిస్తామని చెప్పారు. కానీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లేదు, అసలు కార్డులే ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ కంపెనీ బాధితులు 20 వేల మందిని గుర్తించి వారికి రూ.50 వేలు చొప్పున పరిహారం ఇప్పించింది. జగన్ హయాంలో జరిగిన నష్టానికి కూడా కూటమి ప్రభుత్వమే న్యాయం చేసింది. వాస్తవాలు ఇలా ఉండగా నాడు ఎల్‌జీ పాలిమర్స్ ఘటనలో తాను ఏదో బాధితులకు ఎంతో మేలు చేసినట్టు జగన్ చెప్పుకోవడం సిగ్గుచేటు.

ప్రైవేటీకరణ ప్రక్రియను జగన్ అడ్డుకునే ప్రయత్నం చేయలేదు!

అధికారంలో ఉన్నప్పుడు విశాఖ స్టీల్ ప్లాంటు ఆర్థిక సంక్షోభంపై అనేక విన్యాసాలు చేసి కార్మికుల గురించి ఏమాత్రం పట్టించుకోకుండా, ఇప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ప్రమాదం జరగగానే గుండెలు బాదుకొంటూ విశాఖకు వచ్చి ఉక్కు కార్మికులు తన కుటుంబ సభ్యులన్నట్లు జగన్ రెడ్డి మొసలి కన్నీటి జగన్మాయలు చూసి, అధికారం పోగానే కార్మికుల పట్ల ఎంత ప్రేమ పుట్టుకొచ్చిందో అని మాట్లాడుకుంటున్నారు జనం. ఆయన అధికారంలో ఉండగా విశాఖపట్నం స్టీల్ ప్లాంటును ప్రైవేటీకరణ చేసే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం సిద్ధమైనా జగన్ కనీసం అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. పైగా స్టీల్ ప్లాంటును అక్కడి నుంచి దూరంగా తరలించి ఆ భూముల్లో రాజధాని ఏర్పాటు చేయడానికి కుట్ర చేశారని అప్పుడు జగన్ వద్ద ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఎల్‌వీ సుబ్రహ్మణ్యం ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆ విషయం విన్న ఉక్కు ఉద్యోగులంతా అవాక్కయ్యారు. అంతే కాకుండా ఉక్కు ఉద్యోగులను అనేక సందర్భాలలో తీవ్రంగా అవమానించారు. కేంద్రం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలంటూ విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ నేతృత్వంలో ధర్నాలు చేశారు. కానీ ఒక్కరోజు కూడా వారి దీక్షా శిబిరం వద్దకు వచ్చి స్టీల్ ప్లాంటుకు మద్దతుగా జగన్ మాట్లాడలేదు. కనీసం ఆయనను కలిసి సమస్యలు చెప్పుకుందామని ఉక్కు సంఘాల నాయకులు ప్రయత్నిస్తే వారికి కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వని పెద్దమనిషి నేడు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకున్నామని, స్టీల్ ప్లాంట్ కార్మికులకు అండగా గట్టిగా పోరాడామని అబద్ధాలకు తెగబడడం సిగ్గుచేటు.

**విశాఖ ఉక్కును కాపాడింది ఎవరు?**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖ ఉక్కును కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం వత్తిడి తెచ్చింది. విశాఖ స్టీల్ ప్లాంట్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుని సంస్థను నిలబెట్టేందుకు ఆర్థిక, పరిపాలనా సహకారం అందించింది. కేంద్ర మంత్రివర్గం విశాఖ ఉక్కు కోసం రూ.11,440 కోట్ల ప్యాకేజీని ఆమోదించి సంస్థకు తక్షణ నగదు సమస్యల నుంచి ఉపశమనం కల్పించింది. ప్రైవేటీకరణకు బదులుగా పునరుద్ధరణకు నేరుగా నిధులు సమకూర్చింది. సంస్థను దీర్ఘకాలికంగా బలోపేతం చేయడానికి 2026లో కేంద్రం మరో రూ.8,097 కోట్ల ఈక్విటీ ఇన్ఫ్యూషన్‌కు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇది అమలైతే కేంద్రం నుంచి వచ్చిన మొత్తం సహాయం రూ.21,000 కోట్లకు పైగా చేరుతుంది. విశాఖ ఉక్కును మూసివేయలేదు –వేల కోట్ల రూపాయలతో ఆదుకుని విశాఖ ఉక్కును కాపాడింది కేంద్ర ప్రభుత్వం.

- నీరుకొండ ప్రసాద్

చైతన్యరథం

## సంక్షేమం... అభివృద్ధి... సుపరిపాలనకు... చిరునామా

# ప్రజా ప్రభుత్వం

తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా నాకు ఎన్నో ఎన్నికలు గుర్తున్నాయి. ఎన్నో పోరాటాలు నా మదిలో మెదులుతూనే ఉన్నాయి. కానీ 2024 ఎన్నికల ఫలితం మాత్రం విభిన్న అనుభూతిని కలిగించింది. అది కేవలం ఒక రాజకీయ విజయం కాదు. అది ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మగౌరవానికి, భవిష్యత్తుకు, ఆశలకు అందిన విజయ దరహాసం... ఐదేళ్లపాటు రాష్ట్రం ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొంది. అభివృద్ధి ఆగిపోయింది. రాజధాని అనిశ్చితిలో పడిపోయింది. పరిశ్రమలు రాష్ట్రం వైపు చూడలేదు. యువత ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వచ్చింది. రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానిక సంస్థలు నిర్వీర్యమయ్యాయి. ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల నమ్మకం సడలిపోయింది. అలాంటి సమయంలో ప్రజలు చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ఓటు వేశారు. చంద్రబాబు నాయుడు అనుభవాన్ని, పవన్ కళ్యాణ్ పోరాట స్ఫూర్తిని, ప్రధాని నరేంద్ర మోదీ సహకారాన్ని విశ్వసించి కూటమికి అపూర్వమైన మెజారిటీని అందించారు. ఈ రోజు రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంలో సింహావలోకనం చేసుకుంటే.. ప్రజలు తీసుకున్న నిర్ణయం ఎంత సరైందో ప్రతి రంగంలో కనిపిస్తోంది.

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం

ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలను చూసి ప్రత్యర్థులు ఎగతాళి చేశారు. ఇవి అమలు కావని ప్రచారం చేశారు. కానీ నేడు ఆ హామీలు ప్రజల జీవితాల్లో వాస్తవాలుగా మారాయి. "తల్లికి వందనం" ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్ల సాయం అందించారు. ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ వర్తించేలా పథకాన్ని అమలు చేయడం దేశంలోనే ఒక ప్రత్యేక నిర్ణయం. "స్త్రీ శక్తి" ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారు. ఇప్పటికే 71 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయి. మహిళలకు ఆర్థిక భారం తగ్గింది. చదువు, ఉద్యోగం, ఉపాధి కోసం వెళ్లే వారికి ఇది పెద్ద అండగా మారింది. "దివ్యాంగ శక్తి" ద్వారా దివ్యాంగులకు కూడా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం సామాజిక న్యాయానికి నిదర్శనం. "దీపం 2" ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తూ కుటుంబాల ఖర్చును తగ్గించారు. ఇప్పటికే కోట్లాది సిలిండర్లు పంపిణీ అయ్యాయి. "అన్న క్యాంటీన్లు" మళ్లీ పేదవాడి ఆకలి తీర్చే కేంద్రాలుగా మారాయి. రూ.5కే భోజనం అందిస్తూ 9.71 కోట్ల భోజనాలు పంపిణీ జరిగింది.

### రైతే రాష్ట్రానికి వెన్నెముక

చంద్రబాబు నాయుడు ఎప్పుడూ రైతు సంక్షేమాన్ని అభివృద్ధికి పునాదిగా భావిస్తారు. అందుకే "అన్నదాత సుఖీభవ" ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.8,985 కోట్ల సాయం అందించారు. రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు జరిగాయి. రైతు అమ్మిన పంటకు సంబంధించిన డబ్బు 24 గంటల్లోనే ఖాతాలో జమ అవుతోంది. మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా పొగాకు, మామిడి, కోకో, ఉల్లి రైతులకు రూ.1,100 కోట్ల సాయం అందింది. రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, భూ వివాదాల పరిష్కారానికి చర్యలు, రైతులకు భరోసా కల్పించాయి. పోలవరం నుంచి హంద్రీ నీవా వరకు సాగునీటి రంగంలో రెండేళ్లలో కనిపించిన పురోగతి విశేషం. పోలవరం నిర్మాణం మళ్లీ వేగం అందుకుంది. డయాఫ్రంవాల్ పూర్తయింది. నిర్వాసితులకు రూ.2,250 కోట్ల పరిహారం అందించారు.

### 100 రోజుల్లోనే

హంద్రీ-నీవా కాలువ విస్తరణ పూర్తి చేసి కుప్పానికి కృష్ణా జలాలు అందించారు. వెలిగొండ, నేరడి బ్యారేజీ, చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగుతున్నాయి.

కేవలం రెండేళ్లలో సాగునీటి ప్రాజెక్టులపై రూ.24 వేల కోట్లకు పైగా ఖర్చు చేయడం విశేషం.

### అమరావతి మళ్లీ చిగురించిన ఆశాకిరణం

ఒక రాష్ట్రానికి రాజధాని అంటే కేవలం భవనాలు కాదు. అది ఆ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక.

ఐదేళ్ల పాటు అవమానానికి గురైన అమరావతి నేడు మళ్లీ నిర్మాణ దశలో ఉంది. శాశ్వత, ఏకైక రాజధానిగా అమరావతికి కేంద్ర గెజిట్ రావడం ప్రతి ఆంధ్రుడికీ గర్వకారణం. అమరావతి, విశాఖపట్నం, తిరుపతి కేంద్రాలుగా మూడు రీజియన్ల అభివృద్ధి ద్వారా రాష్ట్రం సమతుల్య అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది.

### రోడ్లు, పోర్టులు, విమానాశ్రయాలు

రాష్ట్రంలో మౌలిక సదుపాయాల రంగంలో భారీ మార్పు కనిపిస్తోంది. 20,060 కిలోమీటర్ల రోడ్లను గుంతల రహితంగా మార్చారు. రూ.2,500 కోట్లతో కొత్త రహదారులు నిర్మిస్తున్నారు. విజయవాడ, మచిలీపట్నం 6 లేన్ రోడ్డు, నాగపూర్, అమరావతి హైవే, బెంగళూరు, అమరావతి కారిడార్ వంటి ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం పూర్తయ్యే దశకు చేరుకుంది. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు అభివృద్ధి చెందుతున్నాయి. లక్ష కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు రాష్ట్రంలో అమలవుతున్నాయి.

### పెట్టుబడుల ప్రవాహం... ఉద్యోగాల భవిష్యత్తు

ఒక యువకుడిగా నాకు అత్యంత ఆనందం కలిగించే విషయం ఇదే. ఒకప్పుడు పెట్టుబడిదారులు రాష్ట్రం వైపు చూడలేదు. కానీ నేడు ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల గమ్యస్థానంగా మారింది. రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి.

దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకి రావడం చారిత్రాత్మక ఘనత. దీనికి గుర్తింపుగా చంద్రబాబు నాయుడుకు బిజినెస్ రిఫార్మర్ అవార్డు లభించింది.

విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్, కాగ్నిజెంట్, టీసీఎస్ విస్తరణ, క్వాంటమ్ వ్యాలీ, ఏఐ గ్రీన్ అమోనియా ప్రాజెక్టు, సెమీకండక్టర్ పరిశ్రమలు, డిఫెన్స్ తయారీ యూనిట్లు, ఎల్జీ, క్యారియర్ వంటి సంస్థల పెట్టుబడులు లక్షలాది ఉద్యోగాలకు మార్గం వేస్తున్నాయి.

### యువతకు అవకాశాల యుగం

చంద్రబాబు ఎప్పుడూ యువతనే రాష్ట్ర సంపదగా భావిస్తారు.

మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ అయ్యాయి.

5,757 కానిస్టేబుల్ పోస్టులు భర్తీ అయ్యాయి.

30 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించారు. కొత్త జాబ్ క్యాలెండర్ ద్వారా మరిన్ని అవకాశాలు అందుబాటులోకి వచ్చాయి.

175 నియోజకవర్గాల్లో MSME పార్కులు, వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమాలు స్వయం ఉపాధికి మార్గం చూపుతున్నాయి.

### సామాజిక న్యాయానికి పెద్దపీట

బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చింది. ఎస్సీ వర్గీకరణ అమలు, మత్స్యకారులకు నీటి వనరుల హక్కులు, గీత కార్మికులకు మద్యం దుకాణాల కేటాయింపు, స్వర్ణకారుల కార్పొరేషన్, చేనేతలకు ఉచిత విద్యుత్, మైనారిటీలకు భారీ కేటాయింపులు, పురోహితులు, ఇమామ్‌లు, పాస్టర్లకు గౌరవ వేతనాలు సామాజిక సమతుల్యతకు నిదర్శనం.

### డిజిటల్ గవర్నెన్స్

- ప్రజల గుమ్మం వద్ద ప్రభుత్వం
- "మన మిత్ర" వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 1,035 సేవలు ప్రజల చేతిలోకి వచ్చాయి.
- స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్, డేటా డ్రివెన్ డెసిషన్స్, సాంకేతిక ఆధారిత పాలన ద్వారా సేవలు వేగవంతమయ్యాయి.
- ప్రజలకు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం తగ్గింది.

### విద్య, వైద్యం రంగాల్లో సంస్కరణలు

- మంత్రి నారా లోకేష్ గారి నాయకత్వంలో విద్యా రంగం కొత్త దిశగా ప్రయాణిస్తోంది.
- మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్, ముస్తాబు కార్యక్రమం, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు, పారదర్శక బదిలీలు విద్యా వ్యవస్థలో నమ్మకాన్ని పెంచాయి.
- డిజి హెల్త్ కేర్, యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ప్రతి కుటుంబానికి మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు.
- గ్రీన్ ఎనర్జీ - భవిష్యత్ ఆంధ్రప్రదేశ్
- 90 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు ఒప్పందాలు జరిగాయి.
- EVలకు ప్రోత్సాహం, గ్రీన్ ట్యాక్స్ తగ్గింపు, విద్యుత్ రంగ సంస్కరణలు రాష్ట్రాన్ని శక్తి రంగంలో ముందంజలో నిలుపుతున్నాయి.
- శాంతి భద్రతల్లో స్పష్టమైన మార్పు
- గంజాయి, డ్రగ్స్ మాఫియాపై ఈగల్ టాస్క్ ఫోర్స్ ఉక్కుపాదం మోపింది.
- మహిళల భద్రతకు ప్రాధాన్యం పెరిగింది.
- నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు కనిపిస్తున్నాయి.
- ప్రజల్లో భయం తగ్గి భరోసా పెరిగింది.
- ఒక తెలుగుదేశం కార్యకర్తగా నేను గర్వంగా చెప్పగలను...
- ఈ రెండేళ్లు కేవలం పాలన కాదు...
- ప్రజల నమ్మకాన్ని తిరిగిగెలుచుకున్న ప్రయాణం.
- ఈ రెండేళ్లు కేవలం సంక్షేమం కాదు...
- ప్రతి కుటుంబానికి అండగా నిలిచిన పరిపాలన.
- ఈ రెండేళ్లు కేవలం అభివృద్ధి కాదు... భవిష్యత్ తరాలకు వేసిన బలమైన పునాది.
- ఈ రెండేళ్లు కేవలం హామీల అమలు కాదు... రాజకీయాల్లో విశ్వసనీయతకు నిలువెత్తు నిదర్శనం.
- ఎన్టీఆర్ కలగన్న తెలుగు జాతి ఆత్మగౌరవం...
- చంద్రబాబు నిర్మిస్తున్న ఆధునిక ఆంధ్రప్రదేశ్...
- లోకేష్ తీర్చిదిద్దుతున్న భవిష్యత్ తరాలు...
- ఇవన్నీ కలిసే స్వర్ణాంధ్ర.
- ఇది మంచి ప్రభుత్వం...
- ఇది ప్రజల ప్రభుత్వం...
- ఇది స్వర్ణాంధ్రను సాధించే కూటమి ప్రభుత్వం...
- విధ్వంసం నుంచి వికాసం వైపు...
- సంక్షోభం నుంచి స్వర్ణాంధ్ర వైపు...
- ఆంధ్రప్రదేశ్ విజయయాత్ర కొనసాగుతోంది...!

శశికుమార్
తెలుగుదేశం సైనికుడు





## ఉక్కు ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించిన టీఎన్టీయూసీ అధ్యక్షుడు గొట్టుముక్కల

### ● కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఇటీవల జరిగిన విషాదకర ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలను పరామర్శించేందుకు తెలుగుదేశం పార్టీ అనుబంధ కార్మిక సంఘం టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర బిల్డింగ్ అండ్ అదర్స్ కన్‌స్ట్రక్షన్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు గురువారం విశాఖలో పర్యటించారు. విశాఖ జిల్లా టీఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు నక్క లక్ష్మణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్రాయి నాగార్జునరావు ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలను కలిసి వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు. అగనంపూడి ప్రాంతంలోని శనివాడ ఆర్‌హెచ్ కాలనీలో నివాసముంటున్న మృత కార్మికుడు గొంతిన భానుకుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం దొంకాడ కాలనీలోని నక్కరాజు అప్పలరాజు కుటుంబాన్ని కలిసి మనోధైర్యాన్ని కల్పించారు. మదీనాబాద్ గ్రామానికి చెందిన నక్క రమణ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల హృదయాలను కదిలించిన తన చివరి మాటలు – "తమ్ముడిని బాగా చూసుకో... అమ్మను బాగా చూసుకో..." అంటూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కందుల పైడిరాజు స్వగృహానికి వెళ్లి, వారి కుమారులను ఓదార్చి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా గొట్టుముక్కల రఘురామరాజు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. బాధిత కుటుంబాలకు అందాల్సిన ఎక్స్‌గ్రేషియా, అలాగే కుటుంబంలోని ఒకరికి ఉపాధి కల్పించే అంశాలను ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తుందని చెప్పారు. కార్మికులకు ఎలాంటి సమస్య వచ్చినా తాము అండగా ఉంటామని ఈ సందర్భంగా గొట్టుముక్కల హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీఎన్టీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## అబద్ధాన్ని వెయ్యిసార్లు చెప్తే నిజమైపోదు జగన్

### ●మెగా డీఎస్సీపై నీ ఏడుపు నిరుద్యోగుల పట్ల నీ అక్కసుకు నిదర్శనం: ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



విజయనగరం (చైతన్యరథం): మెగా డీఎస్సీ ఉపాధ్యాయ నియామక ప్రక్రియపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి చేసిన ఆరోపణలను విజయనగరం లోక్‌సభ సభ్యులు (ఎంపీ) కలిశెట్టి అప్పలనాయుడు తీవ్రస్థాయిలో తిప్పికొట్టారు. గురువారం ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా, నిరుద్యోగుల కలలను సాకారం చేస్తూ చేపట్టిన మెగా డీఎస్సీపై బురదజల్లడమే ధ్యేయంగా జగన్‌రెడ్డి బురద జల్లే రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. అబద్ధాన్ని వెయ్యి సార్లు చెప్తే అది నిజం అయిపోదని, జగన్‌రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా మెగా డీఎస్సీ పారదర్శకతను కించపరచలేరని స్పష్టం చేశారు. తన ఐదేళ్ల తుగ్లక్ పాలనలో ఏనాడైనా నిరుద్యోగుల గురించి ఆలోచించని జగన్‌మోహన్‌రెడ్డి, ప్రతి ఏటా "జాబ్ క్యాలెండర్" ఇస్తామని చెప్పి యువతను నట్టేట ముంచిన మాట వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఉపాధ్యాయ పోస్టుల భర్తీని పూర్తిగా అటకెక్కించి, నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్న జగన్‌రెడ్డికి, నేడు కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీని విజయవంతంగా నిర్వహిస్తుంటే ఓర్వలేక పోతున్నారని ధ్వజమెత్తారు. దాదాపు 6 సంవత్సరాల తర్వాత ఎంతో ప్రతిష్టాత్మకంగా, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన TCS iON ప్లాట్‌ఫారమ్ సహాయంతో, కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానం ద్వారా ఎలాంటి తప్పులకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా ఈ పరీక్షలను నిర్వహించినట్లు గుర్తుచేశారు. పరీక్షల్లో అవకతవకలు జరిగాయని జగన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు కేవలం రాజకీయ ఉనికి కోసమేనని, గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో టెన్త్ క్లాస్ పేపర్లు లీక్ అయిన చరిత్ర రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. లీకులు, స్కామ్‌లకు కేరాఫ్ అడ్రస్ అయిన జగన్‌రెడ్డి, పారదర్శక పాలన అందిస్తున్న చంద్రబాబునాయుడు ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం "దయ్యాలు వేదాలు వల్లించినట్లు" ఉందని ఎద్దేవా చేశారు. లక్షలాది మంది అభ్యర్థుల ఆశలు, భవిష్యత్తుతో ముడిపడి ఉన్న మెగా డీఎస్సీని కోర్టుల చుట్టూ తిప్పి అడ్డుకోవాలని చూసినా, అభ్యర్థుల నమ్మకాన్ని గెలిచి ప్రభుత్వం పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసిందని, స్పోర్ట్స్ కోటా లేదా ఇతర విభాగాలలో ఎక్కడైనా అక్రమాలకు తావులేకుండా పూర్తి స్క్రీనింగ్ నిర్వహించబడుతోందని భరోసా ఇచ్చారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపుతుంటే, తప్పుడు ఆరోపణలతో యువతను తప్పుదోవ పట్టించాలని చూస్తే నిరుద్యోగ లోకం జగన్ రెడ్డిని క్షమించదని ఎంపీ కలిశెట్టి హెచ్చరించారు. ఇప్పటికైనా రాజకీయ స్వార్థం కోసం ఇలాంటి అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## స్టీల్ ప్లాంట్‌లో మరో పెను ప్రమాదం... తప్పిన ముప్పు



విశాఖపట్నం (చైతన్యరథం): స్టీల్ ప్లాంట్‌లో గురువారం తెల్లవారుజామున ఒక భారీ ప్రమాదం తృటిలో తప్పింది. ఉక్కు కర్మాగారంలో అత్యంత కీలకమైన స్టీల్ మెల్టింగ్ షాప్-1 (ఎస్ఎంఎస్-1) విభాగంలో ఊహించని విపత్తు చోటుచేసుకుంది. ఒక ల్యాడిల్ నుంచి అత్యంత వేడి ద్రవపు ఉక్కు ఒక్కసారిగా కిందకు ఒలికిపోయింది. అత్యంత ప్రమాదకరమైన ఈ ఘటనతో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఆకస్మిక పరిణామంతో అక్కడి కార్మికులు, ప్లాంట్ ఉన్నతాధికారులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఉక్కు కర్మాగారంలో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతుండటంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని విధులు నిర్వర్తించాల్సి వస్తోందని సిబ్బంది తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల చరిత్ర ఉన్న ఈ ప్లాంట్‌లో వరుస ఘటనలు కలవరపెడుతున్నాయి. ప్లాంట్ వర్గాలు అందించిన సమాచారం ప్రకారం.. గురువారం ఉదయం సుమారు ఆరున్నర గంటల సమయంలో ఎస్ఎంఎస్-1 పరిధిలోని ఆర్గాన్ రిన్సింగ్ స్టేషన్ వద్ద ఈ ఉదంతం చోటుచేసుకుంది. క్రేన్ సహాయంతో వందల డిగ్రీల ఉష్ణోగ్రతతో సలసల మరుగుతున్న ద్రవపు ఉక్కును ల్యాడిల్ ద్వారా మరో చోటికి తరలిస్తున్నారు. సరిగ్గా ఆ సమయంలో ల్యాడిల్ అదుపుతప్పి అందులోని ద్రవరూప వేడి ఉక్కు నేలపై పడిపోయింది. ఈ ఘటనతో భారీ శబ్దం రావడంతో పాటు దట్టమైన పొగలు, పెద్ద ఎత్తున మంటలు నలువైపులా వ్యాపించాయి. మంటల తీవ్రతకు ఆ ప్రాంతమంతా భయానక వాతావరణం నెలకొంది. నిత్యం అత్యంత రద్దీగా ఉండే ఈ ప్రదేశంలో ఇలా జరగడం సర్వత్రా కలకలం రేపింది. అదృష్టవశాత్తూ ఈ ద్రవపు ఉక్కు కింద పడిన ఖచ్చితమైన సమయంలో ఆపరేటర్లు, ఇతర కార్మికులు ఆ పరిసరాల్లో ఎవరూ లేరు. దీనివల్లే ఎవరికీ ఎలాంటి ప్రాణహాని, గాయాలు కాలేదు. ఒకవేళ ఆ ప్రాంతంలో షిఫ్ట్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఉండి ఉంటే.. పరిస్థితి ఎంత ఘోరంగా ఉండేదో ఊహించడానికే భయంగా ఉందని అక్కడి ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. కనీసం ఒక్కరు ఆ మంటల దరిదాపుల్లో ఉన్నా సజీవ దహనం అయ్యేవారని కార్మికులు వణికిపోతున్నారు. ఘోర ప్రమాదం తర్వాత ఇంతటి పెను ప్రమాదం ముంచుకురావడం ప్లాంట్ యాజమాన్య నిర్వహణపై పలు అనుమానాలకు తావిస్తోంది.

## మరో మైలురాయికి చేరుకున్న విశాఖ పోర్ట్ - ఎల్ - 2 గ్రీన్ పోర్ట్ గుర్తింపు

విశాఖపట్నం (చైతన్యరథం): పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి ధ్యేయంగా దూసుకుపోతున్న విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చరిత్రలో మరో సువర్ణ అధ్యాయం లిఖించింది. ప్రతిష్టాత్మక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ ఈఎస్జీ అండ్ సర్క్యులారిటీ' సంస్థ నుంచి విశాఖ 'ఎల్-2 గ్రీన్ పోర్ట్' గుర్తింపును సొంతం చేసుకుంది. కేవలం వ్యాపార లావాదేవీలకే పరిమితం కాకుండా ప్రకృతిని కాపాడుతూ పారిశ్రామిక వృద్ధిని సాధించవచ్చని ఈ అవార్డు ద్వారా విశాఖ పోర్ట్ నిరూపించింది. ఈ అరుదైన గౌరవం దక్కడంపై పోర్ట్ ఉన్నతాధికారులు సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**గ్రీన్ పోర్ట్ సర్టిఫికేషన్ అంటే ఏమిటి?** : ఇంధన సామర్థ్యాన్ని గరిష్ఠంగా పెంచడం సాంప్రదాయ ఇంధనాలకు స్వస్తి చెప్పి పునరుత్పాదక ఇంధనాన్ని వినియోగించడం, శాస్త్రీయ పద్ధతుల్లో వ్యర్థాల నిర్వహణ చేపట్టడం, కాలుష్య నియంత్రణలో కఠినమైన ప్రమాణాలు పాటించడం వంటి అంశాల ఆధారంగా ఈ సర్టిఫికేషన్ ఇస్తారు. వీటితో పాటు సుస్థిర మౌలిక సదుపాయాల కల్పన, హానికర ఉద్గారాల తగ్గింపు, పర్యావరణ అనుకూల అత్యాధునిక సాంకేతికతలను ప్రోత్సహించే ఓడరేవులకు మాత్రమే ఈ అత్యుత్తమ 'గ్రీన్ పోర్ట్' గుర్తింపు లభిస్తుంది. పర్యావరణ పరిరక్షణలో విశాఖ పోర్ట్ అసాధారణ మైలురాళ్లు విశాఖపట్నం పోర్ట్ పర్యావరణ హితం కోసం తీసుకుంటున్న విప్లవాత్మక చర్యలు దేశంలోని ఇతర పోర్టులకు ఆదర్శంగా నిలుస్తున్నాయి.

## యోగతో ఆరోగ్యం... యోగాంధ్రలో పాల్గొన్న మంత్రి సంధ్యారాణి



కురుపాం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గ పరిధిలోని తోటపల్లి రిజర్వాయర్ వద్ద ఉన్న పర్యాటక ప్రాంతమైన ఐటీడీఏ పార్కులో గురువారం నాడు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన "యోగాంధ్ర" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... యోగ అనేది భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప జీవన విధానమని పేర్కొన్నారు. శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగ ఎంతో దోహదపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగను భాగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజల్లో యోగపై మరింత అవగాహన పెంపొందించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. యువతతో పాటు అన్ని వయసుల వారు యోగ సాధన చేయడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో మన్యం జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి, పాలకొండ సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంకాడ రామకృష్ణ, జిల్లా స్థాయి అధికారులు, విద్యార్థులు, యోగా సాధకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజాదర్బార్ : ఎమ్మెల్యే బోనెల



పార్వతీపురం (చైతన్యరథం): ప్రజలు విన్నవించే ప్రతి సమస్యను పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ను నిర్వహించడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే టీడీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్లో ప్రజలు ఎమ్మెల్యేకు పలు సమస్యలపై వినతి పత్రాలు అందించారు. అలాగే పార్వతీపురం నియోజకవర్గంలో గల సీతానగరం, బలిజిపేట, పార్వతీపురం మండలం, పట్టణానికి సంబంధించిన పలువురు ఇల్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు, రోడ్లు, విద్యుత్ సమస్యలు, భూసమస్యలు, సీఎం రిలీఫ్ ఫండ్స్, కాలువలు పలు సమస్యలపై వినతలు అందించారు. తక్షణ పరిష్కారానికి ఈ వినతులను పరిశీలించి సంబంధిత అధికారులను ఎమ్మెల్యే సూచించారు. ప్రత్యేకంగా పార్వతిపురం మున్సిపాలిటీ 24, 25, 26, 29, 30 వార్డుల పరిసరాలలో గల గంగ చెరువు పక్కన ఉన్న చిన్న చెరువు (కొత్త చెరువు) గత పది సంవత్సరాలకు పైబడి పూడికలు మరియు చెట్ల వ్యర్ధాలను తీయని కారణంగా శాశ్వతంగా నిరుపయోగంగా పడి ఉందని స్థానిక ప్రజలు, స్థానిక 25వ వార్డు తెదేపా సీనియర్ నాయకులు పాలకొండ రాజశేఖర్ గారితో వచ్చి, ఎమ్మెల్యేకి ఆ చెరువుని సుందరీకరించి ఒక వాకింగ్ ట్రాక్ కూడా పెట్టవలసిందిగా అభ్యర్థనను సమర్పించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మున్సిపాలిటీ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా ఈ ప్రక్రియ కూడా చేపడతామని భరోసా ఇచ్చారు.

# వచ్చేసింది నైరుతి... 72 గంటల్లో ఆ ప్రాంతాలకు రుతుపవనాలు



ఆంధ్రప్రదేశ్‌లో నైరుతి రుతుపవనాలు మరింత విస్తరిస్తున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. రాబోయే 72 గంటల్లో అల్లూరి, మన్యం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లోని మరిన్ని ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించే అవకాశం ఉందని తెలిపింది. రుతుపవనాల ప్రభావంతో పలు ప్రాంతాల్లో ఈదురుగాలులు, ఉరుములు-మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయి.. ఓ వైపు ఎండలు దంచికొడుతుండంగా.. మరోవైపు వర్షాలు కూడా కురుస్తున్నాయి.. నైరుతి రుతుపవనాలు మరింత విస్తరిస్తుండటంతో చాలా ప్రాంతాల్లో ఈదురుగాలులతోపాటు.. ఉరుములు మెరుపులతో వర్షాలు కురుస్తున్నాయి.. అయితే, నైరుతి రుతుపవనాలు(జూన్ 11) ఆంధ్రప్రదేశ్‌లోని మరికొన్ని ప్రాంతాలకు విస్తరించాయని వాతావరణ శాఖ తెలిపింది.. రాబోయే 2-3 రోజుల్లో అల్లూరి, మన్యం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లోని మరికొన్ని ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వివరించింది.. ఏపీలో నైరుతి రుతుపవనాల జోరు కనిపిస్తుందని.. రాష్ట్రంలోని మరికొన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరించడంతో వాతావరణం చల్లబడే అవకాశాలు కనిపిస్తున్నాయి.. మరో 72 గంటల్లో ఉత్తరాంధ్రలో మరిన్ని ప్రాంతాలకు రుతుపవనాల విస్తరణ కొనసాగుతుందని.. దీంతో అన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం కనిపిస్తుందని వాతావరణ శాఖ తెలిపింది. వాతావరణ శాఖ అంచనా ప్రకారం.. ఈ సంవత్సరం ఎల్ నినో కారణంగా, చాలా తక్కువ వర్షపాతం ఉంటుంది.

# ఏపీలో నేటి నుంచి బడులు ప్రారంభం

**●ప్రతి శనివారం బ్యాగ్ తీసుకెళ్లాల్సిన అవసరం లేదు ... ఏపీలో కొత్త నిబంధన**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం (జూన్ 12) నుండి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. దీంతో రేపటి నుంచి 2026-27 విద్యా సంవత్సరం మొదలవనుంది. ఈ ఏడాది మొత్తం 229 పనిదినాలు, 87 సెలవు దినాలు ఉన్నట్లు ఏపీ విద్యాశాఖ విడుదల చేసిన అకడమిక్ క్యాలెండర్‌లో పేర్కొంది. 5 ఐచ్ఛిక సెలవులు, 3 స్థానిక సెలవులు రానున్నాయి. అలాగే ఏపీలో మార్చి 15 నుండి 31 వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. అన్ని స్కూళ్లలో ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే'గా అమలు చేయనున్నారు. ఇక స్కూళ్లలో ప్రతి ఉపాధ్యాయుడు వారానికి కనీసం 24 పీరియడ్‌లు, గరిష్ఠంగా 30 పీరియడ్‌లు బోధించాలి

**2026-27 విద్యా సంవత్సరానికి ఏపీ పాఠశాలల సెలవులు ఇవే..**

ఏపీలో దసరా సెలవులు 2026 అక్టోబర్ 12 నుండి 21 వరకు (మైనారిటీ పాఠశాలల్లో అక్టోబర్ 15 నుంచి 21 వరకు) క్రిస్మస్ సెలవులు 2026 డిసెంబర్ 25న ఉంటుంది. (మైనారిటీ పాఠశాలల్లో డిసెంబర్ 20 నుంచి 27 వరకు) సంక్రాంతి సెలవులు 2027 జనవరి 11 నుండి 17 వరకు (మైనారిటీ పాఠశాలల్లో జనవరి 13 నుంచి 17 వరకు) అలాగే ఈ ఏడాది విద్యార్థులకు 12 దినోత్సవాలకు అదనంగా 10 దినోత్సవాలను చేర్చారు. కొత్తగా చేర్చిన వాటిల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21, యాంటీ డ్రగ్ డే- జూన్ 26, ప్రపంచ జనాభా దినోత్సవం జులై 11, జాతీయ అంతరిక్ష దినోత్సవం ఆగస్టు 23, జాతీయ విద్యా దినోత్సవం నవంబరు 11, రాజ్యాంగ దినోత్సవం నవంబరు 26, జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం జనవరి 3 (సావిత్రిబాయి పులే జయంతి), జాతీయ ఓటర్ల దినోత్సవం జనవరి 25, ఆంగ్ల భాషా దినోత్సవం- ఫిబ్రవరి 13 (సరోజిని నాయుడు జయంతి), ప్రపంచ ధరిత్రీ దినోత్సవం ఏప్రిల్ 22లను కూడా ఈ ఏడాది నుంచి జరుపుకోనున్నారు. ఈ దినోత్సవాలు జరుపుకునే రోజుల్లో సెలవులు వస్తాయా.. రావో.. ప్రభుత్వం సెలవుల జాబితా చూస్తేగానీ తెలియదు.

# కూటమి ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే అశోక్



మంగళగిరి (చైతన్యరథం): గ్రామాల్లో అభివృద్ధి పనులు కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. సిర్తలిలో రూ.7.5 లక్షల ఎంపీల్యాడ్స్ నిధులతో, డీజీ పురంలో రూ.7.5లక్షలతో సామాజిక భవనాల నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో పారిశుధ్య మెరుగుకు మంజూరు చేసిన స్వచ్ఛరథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, కాలువల నిర్మాణం, తాగునీటి సౌకర్యాల కల్పనతో పాటు ఇతర మౌలిక సౌకర్యాల కల్పం చేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. జె.బైరిపురంలో నిర్వహిస్తున్న విశ్వశాంతి మహాయజ్ఞంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు పైల పురుషోత్తం రెడ్డి, టీడీపీ నాయకులు మాదిన రామారావు, పైల రామారావు, జగదీష్ పట్నాయక్, బంగారు కురయ్య, ఎంపీడీవో వి.తిరుమలరావు, పీఆర్ ఏఈ ప్రవీణ్, ఏపీవో ధనుంజయ, ఎస్ఐ పి.పారినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌పై మంగళగిరిలో బీఎల్ఏ స్థాయి శిక్షణ సమావేశం



మంగళగిరి (చైతన్యరథం): ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)లో భాగంగా మంగళగిరి నియోజకవర్గ స్థాయి బీఎల్ఏ (బూత్ లెవెల్ ఏజెంట్)ల శిక్షణ సమావేశం గురువారం సాయంత్రం జరిగింది. మంగళగిరి నాంచారమ్మ ప్రాంగణంలోని భావనాఋషి కల్యాణ మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని బీఎల్ఏలు, యూనిట్, క్లస్టర్ ఇంఛార్జులు, పట్టణ, మండల కమిటీ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు ఎస్ఐఆర్ కార్యక్రమ ప్రాధాన్యత, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, బూత్ స్థాయిలో చేపట్టాల్సిన చర్యలు, ప్రజలకు అవగాహన కల్పించే విధానాలపై సమగ్రంగా శిక్షణ అందించారు. నియోజకవర్గంలోని ప్రతి బూత్ స్థాయిలో పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సమావేశంలో నాయకులు పిలుపునిచ్చారు.

# హర్మోజ్‌లో నౌకపై అమెరికా దాడిలో విశాఖ చెందిన మెరైన్ ఇంజినీర్ మృతి

విశాపట్నం (చైతన్యరథం): మెరైన్ చీఫ్ ఇంజినీర్ సురేష్ పట్నాల మృతిని ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ అర్జా శ్రీకాంత్ నిర్ధారించారు. 44 ఏళ్ల సురేష్‌కు భార్య భవానీ, ఇద్దరు కుమారులు (10, 13 ఏళ్లు) ఉన్నారు. భార్య భవానీ మాట్లాడుతూ.. వచ్చే 24వ తేదీన తమ పెళ్లి రోజుని, అప్పటికి వచ్చేస్తారని అనుకుంటే ఇలాంటి వార్త వినాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. "మేము నలుగురం.. ఇప్పుడు ముగ్గురయ్యాం" అని ఆ విషాదం తమ కుటుంబంపై చూపిన ప్రభావాన్ని వివరిస్తూ సురేష్ భార్య భార్గవి కన్నీటిపర్యంతమయ్యారు. తమ తండ్రి మరణవార్త తెలిసినప్పటి నుంచి 13, 10 ఏళ్ల వయసున్న తమ ఇద్దరు కుమారులు దుఃఖాన్ని ఆపుకోలేకపోతున్నారని ఆమె చెప్పారు. కుటుంబ సభ్యుల ప్రకారం, సురేష్ దాదాపు ఐదు నెలల పాటు సముద్రంలో గడిపిన తర్వాత ఇంటికి తిరిగి రావడానికి ముందే, తన స్థానంలో మరొకరి కోసం ఎదురుచూస్తూ రిలీవింగ్ లెటర్‌ను అందుకున్నారు. ఆయన మెరైన్ ఇంజనీరింగ్ కేవలం ఒక వృత్తి మాత్రమే కాదని, అది సురేష్‌కు ఒక ఫ్యాషన్ అని ఆమె తెలిపారు. సురేష్‌కు వివాహమై జూన్ 24తో 15 ఏళ్లు పూర్తికానుండగా.. ఇంతలోనే ఈ విషాదం చోటుచేసుకుంది.

## జల సంరక్షణకు ఇంకుడు గుంతలు ఎంతో అవసరం

**●అన్విక కన్స్ట్రక్షన్స్ అపార్ట్మెంట్‌లో ఇంకుడు గుంతల ప్రారంభోత్సవం**

**●వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



నందిగామ (చైతన్యరథం): నందిగామ పట్టణంలోని పాత కరెంటు ఆఫీస్ రోడ్డులో ఉన్న అన్విక కన్స్ట్రక్షన్స్ అపార్ట్మెంట్‌లో గురువారం నిర్వహించిన ఇంకుడు గుంతల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు, కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలను ప్రారంభించిన ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ, భూగర్భ జలాల పరిరక్షణకు మరియు వర్షపు నీటి సద్వినియోగానికి ఇంకుడు గుంతలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఇంటి వద్ద, అపార్ట్మెంట్లలో, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఇంకుడు గుంతల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం అపార్ట్మెంట్‌లో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతల అవగాహన వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆవిష్కరించారు. నీటి వనరులను కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, భవిష్యత్ తరాలకు తాగునీటి భద్రత కల్పించాలంటే జల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, కూటమి నాయకులు, అపార్ట్మెంట్ నివాసితులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# తిరుపతి సభను విజయవంతం చేయాలి... శ్రేణులకు దేవినేని పిలుపు

**● రెండేళ్ల కూటమి పాలనతో విధ్వంసం నుండి వికాసం వైపు ఏపీ అడుగులు**



తిరుపతి /విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తైన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ విధ్వంసం నుంచి వికాసం వైపు అడుగులు వేస్తోందని మాజీ మంత్రి, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలన రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో వెనక్కి నెట్టి ఐసీయూలో పెట్టిందని విమర్శించారు. తిరుపతి జిల్లా నగిరి నియోజకవర్గంలోని నగిరి పార్టీ కార్యాలయంలో నగిరి మున్సిపాలిటీ, నగిరి రూరల్, నిండ్ర, విజయపురం మండలాలకు చెందిన ఎన్డీఏ కూటమి నేతలు, కార్యకర్తలతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని సూచించారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ఉనికినే ప్రశ్నార్థకం చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నేడు ప్రజలను తప్పుదారి పట్టించేలా ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. విశాఖ ఉక్కు విషయంలో వైసీపీ ప్రభుత్వం చేసిన వైఫల్యాలను ప్రజలు మరచిపోలేదన్నారు. గొడ్డలి పార్టీ నేతలు ఎంత విషప్రచారం చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం కూటమి నాయకుల బాధ్యత అని అన్నారు. రెండేళ్ల కూటమి పాలన విజయాలను చాటిచెప్పే సంక్షేమం-- అభివృద్ధి విజయోత్సవ సభ ఈ నెల 12న తిరుపతి సమీపంలోని దామినేడు వద్ద జరగనుందని ఈ సభను భారీ విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కూటమి పార్టీల జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేసిన మంచిని ప్రజలకు చెప్పడం ప్రభుత్వ బాధ్యత

**●వైసీపీకి రాజకీయ ప్రయోజనాలు తప్ప.. ప్రజాహితంతో పనిలేదు**

**●డీఎస్సీలో అక్రమాలు వెతకడం మానేసి లిక్కర్ స్కామ్‌పై నోరు విప్పాలి**

**●కూటమి విజయోత్సవసభ ఏర్పాట్లు పర్యవేక్షించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనా విజయాలపై ప్రజల్లో విస్తృత చర్చ జరుగుతోందని, తన అబద్ధాలు, అసత్యాలను ప్రజలు పట్టించుకోవడం లేదన్న అక్కసుతోనే జగన్.. నిరాధార ఆరోపణలతో ప్రజా ప్రభుత్వాన్ని నిందిస్తున్నాడని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కో ఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. డీఎస్సీపై జగన్ చేసిన వ్యాఖ్యల్లో ఆవగింజంత కూడా వాస్తవం లేదని, వ్యవస్థాగతంగా డీఎస్సీలో అక్రమాలు జరిగినట్టు నిరూపేంచే ధైర్యం జగన్ కు లేదని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. తిరుచానూరు సమీపంలోని దామినేడు వద్ద జరగనున్న కూటమి ప్రభుత్వ విజయోత్సవ సభ ఏర్పాట్లను గురువారం ప్రత్తిపాటి స్థానిక నాయకులతో కలిసి పర్యవేక్షించారు. టీడీపీ అధిష్టానం తనకు అప్పగించిన బాధ్యతల్లో భాగంగా సంక్షేమ సభ విజయవంతం చేసేందుకు చంద్రగిరి నియోజకవర్గం కూటమి నాయకులతో మాట్లాడి, సభను విజయవంతం చేయటానికి అందరూ తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు.

**రెండేళ్లలోనే ప్రజల మన్ననలు..**

అద్భుతమైన అభివృద్ధి, ఊహించని సంక్షేమ పథకాల అమలుతో కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే ప్రజల మన్ననలు పొందిందని, 4,400 రోజులు దేశాన్ని పాలించిన ప్రధానిగా మోదీ సృష్టించిన రికార్డుపై దేశమంతా చర్చ జరుగుతోందని ప్రత్తిపాటి తెలిపారు. జగన్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారిస్తే, చంద్రబాబు పింఛన్ల పంపిణీ, తల్లికి వందనం, దీపం, స్త్రీశక్తి పథకాల అమలుతో సంక్షేమప్రదేశ్‌ను చేశారన్నారు. అమరావతి, పోలవరం.. జాతీయ రహదారులు, పోర్టులు, విమానాశ్రయాల నిర్మాణం, పెట్టుబడల ఆకర్షణ, పరిశ్రమల ఏర్పాటుతో పాటు రైల్వే జోన్ వంటి ఎన్నో విజయాలు చంద్రబాబు పనితీరుకు నిదర్శనాలని ప్రత్తిపాటి తెలిపారు. చేసిన మంచిని ప్రజలకు వివరించడం కూడా ప్రభుత్వం యొక్క బాధ్యతేనని ప్రత్తిపాటి తెలిపారు. 2014-19లో చేసిన మంచిని నాటి టీడీపీ ప్రభుత్వం ప్రజలకు చెప్పుకోలేకపోయినందునే.. వారు జగన్ మాయమాటలు, మోసపు హామీలు నమ్మి అధికారం అప్పగించి ఐదేళ్లు నరకం చూశారన్నారు.

**జగన్..వైసీపీనేతలకు రాజకీయ ప్రయోజనాలు తప్ప.. ప్రజాహితంతో పనిలేదు**

స్టీల్ ప్లాంట్‌ను తరలించాలని చూసిన జగన్.. ఉక్కు ఫ్యాక్టరీ కార్మికులకు అన్యాయం జరిగిందని చెప్పడం విడ్డూరంగా ఉందని, విశాఖ దుర్ఘటనలో బాధితులకు అండగా నిలవడం కంటే జగన్‌కు రాజకీయాలే ముఖ్యమైపోయాయని ప్రత్తిపాటి అసహనం వ్యక్తం చేశారు. నిజంగా కూటమి పాలనలో నిరుద్యోగులకు అన్యాయం జరిగితే.. జగన్ వారి పక్షాన న్యాయపోరాటం చేయకుండా వీధిపోరాటాలు ఎందుకు చేస్తున్నాడో సమాధానం చెప్పాలని ప్రత్తిపాటి నిలదీశారు. జగన్.. వైసీపీనేతలు ప్రతి దానిలో రాజకీయ ప్రయోజనాలు చూసుకుంటారు గానీ, ప్రజాహితాన్ని పట్టించుకోరని ఆయన స్పష్టంచేశారు. డీఎస్సీలో లేని అక్రమాలను వెతకడం మానేసి... తన హస్తం ఉన్న లిక్కర్ స్కామ్ లింకులపై జగన్ స్పందిస్తే బాగుంటుందని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు.

## ఎమ్మెల్యే యార్లగడ్డ చొరవతో నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ



గన్నవరం (చైతన్యరథం): విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ఆర్ఓబీ) నిర్మాణం నేపథ్యంలో రోడ్డు పోరంబోకు భూముల్లో నివసిస్తున్న నిర్వాసితులకు ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో ఆర్అండ్ఆర్ ప్యాకేజీ లభించింది. తమకు న్యాయం చేయాలని నిర్వాసితులు చేసిన విజ్ఞప్తిపై స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, అర్హులైన ప్రతి కుటుంబానికి ఎలాంటి అన్యాయం జరగకుండా తగిన పునరావాసం కల్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. దీంతో విజయవాడ రూరల్ మండల తహసీల్దార్ సుగుణ నిర్వాసితులతో సమావేశమై ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్అండ్ఆర్ ప్యాకేజీ వివరాలను వెల్లడించారు. ప్యాకేజీ కింద ప్రతి అర్హ కుటుంబానికి రూ.6,36,000 నగదు పరిహారం అందజేయడంతో పాటు, నున్న గ్రామంలో రెండు సెంట్ల ఇళ్ల స్థలం పట్టా మంజూరు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. అధికారులు ప్రకటించిన ప్యాకేజీపై నిర్వాసితుల్లో అధిక శాతం మంది హర్షం వ్యక్తం చేస్తూ తమ అంగీకారాన్ని తెలిపారు. అభివృద్ధి పనుల కారణంగా ఇళ్లు కోల్పోతున్న పేద కుటుంబాలకు ఆర్థిక సాయం, ఇళ్ల స్థలం కల్పించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తమకు పెద్ద ఊరటనిచ్చిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు బండి వెంకట్రావు (నాని), అడుసుమిల్లి నవీన్, అరవపల్లి రమేష్, మాదల నాని బాబు, శుభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో కార్యకర్తలకే తొలి ప్రాధాన్యం : మంత్రి కొల్లు రవీంద్ర

**●టీడీపీ ఆఫీసులో ఉండటమంటే సొంత ఇంట్లో ఉన్నట్లే**

**●అన్నమయ్య జిల్లా పార్టీ కార్యకర్తలతో సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీలో ఎంత పెద్ద హోదాకు చేరినా, ఎన్ని ప్రాంతాలు తిరిగినా పార్టీ కార్యాలయానికి వచ్చి కూర్చొంటే కలిగే అనుభూతే వేరని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. కార్యకర్తే అధినేత అని ప్రకటించిన ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమే. ప్రజా సంక్షేమం, ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించే పార్టీ తెలుగుదేశం. అందుకే మొన్న ఎన్నికల్లో ప్రజలు 94శాతం సీట్లతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారు. పార్టీ కార్యకర్తలు తలచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించారు. పని చేసే ప్రతి కార్యకర్తకు తగిన గౌరవం దక్కుతుందని, ఎలాంటి పైరవీలకు అవకాశం లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టంగా చెప్పారు. ఎవరు ఏం పని చేశారు. ఎంతబాగా పని చేశారో పార్టీ గమనిస్తుంది. ఆ మేరకు పదవులిచ్చి గౌరవిస్తుంది. రాష్ట్రంలో ప్రభుత్వం కనీసం మూడు సార్లు కొనసాగితే అభివృద్ధి సాధ్యమవుతుంది. ఈ విషయంలో ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రతి ఇంటికీ చేర్చాల్సిన బాధ్యత కార్యకర్తలదే. గత ఐదు సంవత్సరాల్లో జగన్ రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేశాడు. విభజనతో జరిగిన నష్టం కంటే జగన్ రెడ్డి పాలనలోనే ఎక్కువ నష్టం జరిగింది. అయినప్పటికీ తిరిగి పుంజుకుని అభివృద్ధి దిశగా అడుగేస్తున్నాం. ప్రతి పౌరుడికీ మనం జవాబుదారీగా వ్యవహరిస్తున్నపుడే ప్రజలు మనల్ని నమ్ముతారు. రెండు సంవత్సరాల్లో మనం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయండి : ఎమ్మెల్యే బూర్ల



ప్రత్తిపాడు/తిరుచానూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పాలనకు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, దామినేడులో జరిగే భారీ బహిరంగ సభ నిర్వహణ పనులను నియోజకవర్గ శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు గురువారం పరిశీలించారు. మన కూటమి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పాలనకు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గం దామినేడు నందు భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక విజయోత్సవ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తదితరులు హాజరు కాకున్న నేపథ్యంలో ఏర్పాట్లు పెద్దఎత్తున చేపడుతున్నామని అన్నారు. సభకు తరలివచ్చే ప్రతికూటమి కార్యకర్త ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలను సమకూరుస్తున్నామని, తెలుగు గడ్డపై సరికొత్త ప్రగతి శకానికి నాంది పలికిన మన ప్రభుత్వ రెండేళ్ల విజయాలను చాటిచెప్పే ఈ బహిరంగ సభకు కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలందరూ విచ్చేసి దిగ్విజయం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అల్లాను ప్రార్థించాను : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): పవిత్ర హజ్ యాత్ర ముగించుకొని తిరిగి వచ్చిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్‌కు గురువారం రాత్రి హైదరాబాద్లోని శంషాబాద్ విమానాశ్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ మైనారిటీ నాయకులు, కూటమి నేతలు కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు గురించి ఎమ్మెల్యే నసీర్ కు వివరించారు. పవిత్రమైన హజ్ యాత్ర పూర్తి చేసుకోవడం అల్లాహ్ కృపగా భావిస్తున్నానని ఎమ్మెల్యే నసీర్ చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థించానన్నారు. సీఎం మార్గదర్శకత్వంలో ఆంధ్ర రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్లే హాజీలకు సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అందిస్తోన్న సహకారం చాలా బాగుందని చెప్పారు. హాజీలు ఈ ఏడాది గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి వెళ్లే విధంగా ఏర్పాటు చేసిన విషయాన్ని సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ చాలా ఆధ్యాత్మికంగా సంతోషకరంగా హజ్ యాత్రను పూర్తి చేసుకున్నారని తెలిపారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై అప్రమత్తంగా ఉండాలి





మైలవరం (చైతన్యరథం): ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్ - Special Intensive Revision) కార్యక్రమంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి అప్రమత్తంగా వ్యవహరించాలని మైలవరం ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు పిలుపునిచ్చారు. మైలవరంలో శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపంలో గురువారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి అవగాహన సదస్సులో ఆయన కూటమి శ్రేణులకు ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం నమోదు చేయబడిన ఓట్లను సుమారు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి సమగ్రంగా, అత్యంత సూక్ష్మంగా పరిశీలించే ప్రక్రియనే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) అని వివరించారు. సాధారణంగా ప్రతి ఎన్నికల సమయంలో కొత్త ఓట్లను చేర్చడం, మరణించిన లేదా అర్హత కోల్పోయిన వారి ఓట్లను తొలగించడం జరుగుతుందని, అయితే ప్రస్తుతం చేపడుతున్న ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రక్రియ అని తెలిపారు. 2002లో ఒకసారి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించారని, మళ్లీ 24 ఏళ్ల తర్వాత 2026లో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. 2002కు ముందు నమోదైన ఓట్లను మినహాయించి, 2002 తర్వాత నమోదైన అన్ని ఓట్లను ఎన్నికల సంఘం క్షుణ్ణంగా పరిశీలిస్తోందన్నారు. ఆ కాలంలో నమోదైన ఓటర్లు తమ వివరాలను ధ్రువీకరించుకొని, మ్యాపింగ్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొనాల్సి ఉంటుందని చెప్పారు. ఈ నెల 14వ తేదీ నుంచి జూలై 14వ తేదీ వరకు సర్వే నిర్వహించబడుతుందని తెలిపారు. సంబంధిత అధికారులు ఇంటింటికీ వచ్చి ఓటర్ల వివరాలను ధ్రువీకరిస్తారని, ఆ సమయంలో కుటుంబ సభ్యుల ఓట్లను నిర్ధారించి సర్వే పత్రాలపై సంతకాలు చేయాలని సూచించారు. కుటుంబ సభ్యులు ఎక్కడ ఉన్నప్పటికీ కుటుంబ పెద్ద ధ్రువీకరణ తప్పనిసరి అని వివరించారు.

# పేదల పాలిట సీఎంఆర్ఎఫ్ సంజీవిని

## పురపాలక మంత్రి డాక్టర్ నారాయణ



నెల్లూరు (చైతన్యరథం): ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సీఎం సహాయనిధి ద్వారా పేదలకు ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేస్తున్నారని, సీఎంఆర్ఎఫ్ అనేది పేదల పాలిట సంజీవినిగా పనిచేస్తోందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 49 మంది లబ్ధిదారులకు 32,17,600 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను మంత్రి నారాయణ చేతులమీదుగా క్యాంపు కార్యాలయంలో గురువారం పంపిణీ చేశారు. గత రెండేళ్ల కాలంలో నియోజకవర్గంలో 433 మందికి 4,04,98,692 విలువైన చెక్కులను అందజేసి ఆదుకున్నామని మంత్రి వెల్లడించారు. పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా తాము ప్రారంభించిన నారాయణ నేత్రజ్యోతి, దంత సురక్ష ద్వారా కేవలం 4 నెలల్లోనే 10 వేల మందికి వైద్య పరీక్షలు చేసి, ఐదు వేల మందికి ఉచితంగా కంటి అద్దాలు, మరో ఐదు వేల మందికి దంత పరీక్షలు నిర్వహించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధికి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను డిసెంబర్ కల్లా వంద శాతం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, టీడీపీ నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ : ఎమ్మెల్యే బీఎన్



ఒంగోలు (చైతన్యరథం): నగరంలోని మంగమూరు రోడ్డులో మర్రిచెట్టు దగ్గర సంతనూతలపాడు ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని శాసనసభ్యుడు, బీఎన్ విజయ్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి మొత్తం 60 అర్జీలు అందాయి. ప్రతి ఒక్కరి అర్జీని స్వయంగా స్వీకరించిన ఎమ్మెల్యే గారు వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ అనుమతులు, రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు వంటి అంశాలకు సంబంధించిన అర్జీలు అధికంగా రావడంతో, వెంటనే రెవెన్యూ అధికారులతో చర్చించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టారు. ఇతర విభాగాలకు సంబంధించిన సమస్యలపై సంబంధిత శాఖల అధికారులకు సూచనలు ఇవ్వగా, ఎక్కువశాతం సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం చేశారు. ప్రజా సమస్యలను సాంకేతిక,ఆర్థికపరంగా పరిశీలించి వేగంగా పరిష్కరించేందుకు పని చేస్తానని ప్రజలకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ గారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటు హక్కే ప్రజాస్వామ్యానికి పునాది


## రాజంపేట పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు సుగవాసి

రాజంపేట (చైతన్యరథం): ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు పునాది అని రాజంపేట పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో నమోదు కావడం, తప్పులు సవరించుకోవడం, డూప్లికేట్ ఓట్లను తొలగించడం అత్యంత కీలకమన్నారు. భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ 2026 కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాలను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించే మహత్తర ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నెల 15 నుండి జూలై 14 వరకు జరిగే ఇంటింటి వెరిఫికేషన్ సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొని అధికారులకు సహకరించాలి. కొత్త ఓటర్ల నమోదుకు సహకరించండి ఓటరు వివరాల్లోని తప్పుల సవరణకు సహకరించండి డూప్లికేట్ ఓట్ల తొలగింపుకు సహకరించండి ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కండిరాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం జరుగుతున్నందున, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, గ్రామ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు అందరూ చురుకుగా పాల్గొని అధికారులకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# విజయోత్సవ సభను దిగ్విజయం చేద్దాం

## కేడర్‌కు ఎమ్మెల్యే కొండయ్య పిలుపు

చీరాల (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విధ్వంసాన్ని, అరాచకాన్ని పరిచయం చేసి, వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వైసీపీని చారిత్రాత్మక ప్రజా తీర్పుతో ఓడించి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమి రెండేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గతిని విధ్వంసం నుండి వికాసానికి తీసుకెళ్ళి, నేడు ఎన్డీయే కూటమి పక్షాలు నిర్వహిస్తున్న విజయోత్సవ సభను దిగ్విజయం చేద్దాం అని తెలుగుదేశం పార్టీ, చీరాల నియోజకవర్గ నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. తిరుపతి సమీపంలోని దామినేడు వద్ద ఎన్డీయే కూటమి పార్టీలు నిర్వహించ తలపెట్టిన విజయోత్సవ సభను విజయవంతం చేయడానికి రేపటి సభ విజయవంతం చేసేందుకు తీసుకోవలసిన చర్యలపై ఎమ్మెల్యే కొండయ్య పిలుపు మండల నాయకులతో చర్చించారు.కూటమి పాలన అంటే అదుపు తప్పిన వ్యవస్థలను గాడిన పెట్టిన అంకుశం అని, రెండేళ్ల కూటమి పాలనలో సంక్షేమం సూపర్ హిట్... అభివృద్ధి మెగా హిట్ కాగా, అన్నిటినీ మించి రెండేళ్ళలో ప్రజల నమ్మకాన్ని సంపాదించడం ఎన్డీయే కూటమి ప్రభుత్వ పాలన సాధించిన అతిపెద్ద ఘనవిజయం అన్నారు.



# గొట్టిపాటి జోలికొస్తే ఖబడ్దార్: దర్శి టీడీపీ నేతల హెచ్చరిక



దర్శి (చైతన్యరథం): ఫేక్ పార్టీ ఫేక్ సర్వేలతో ప్రజలలో అయోమయం సృష్టిస్తున్నారని దర్శి టీడీపీ నాయకులు ప్రత్యర్థులపై ధ్వజమెత్తారు. ముఖ్యంగా దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రజాదరణ చూసి ఓర్వలేక ఫేక్ పార్టీ ఇలాంటి అసత్య ఐవీఆర్ కాల్సును ప్రజల్లోకి ప్రచారం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. కాల్స్‌లో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పేరు ఉపయోగించడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని హెచ్చరించారు. కూటమి మధ్య చిచ్చుపెట్టి లబ్ధి పొందేందుకు ఫేక్ పార్టీ కుట్రలో భాగమేనని మేము అనుమానిస్తున్నామన్నారు. నిన్న దర్శి నియోజకవర్గంలో ఐ వి ఆర్ కాల్స్ తో వచ్చిన కాల్స్ పై వెంటనే విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెండేళ్ల కూటమి పాలనలో దర్శి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి చూసి ఓర్వలేక ప్రజలలో అయోమయం కలిగించి అభద్రత సృష్టించే చర్యలలో భాగంగా వారికి ఉన్న సైకో అలవాట్లతో ఇలా ఇంటి చర్యలకు పాల్పడుతున్నారని దీనిని తీవ్రంగా పరిగణిస్తూ దీనిపై విచారణ జరిపించాలని పోలీస్ శాఖను కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, జిల్లా గౌరవ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి దర్శి అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తూ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ నాయకత్వంలో ప్రజలలో తెలుగుదేశం ఆదరణ చూసి కూటమి ఐక్యత చూసి ఓర్వలేక ఇలాంటి ఫేక్ సర్వేలను ప్రజల్లో పంపిస్తున్నారని దీనిపై తగిన విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కూడా తీవ్రంగా పరిగణిస్తూ సంబంధిత పోలీసు శాఖకు ఫిర్యాదు చేయాలని స్థానిక నాయకత్వాన్ని ఆదేశించిందని ఫేక్ పార్టీ ఫేక్ ప్రచారాలను తిప్పి కొట్టాలని కేడర్ను కూడా కోరారు. స్థానిక డిఎస్పీ గారితో పాటు నియోజకవర్గంలో అన్ని మండల పోలీస్ స్టేషన్లలో స్థానిక తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఫిర్యాదులు చేస్తున్నామని దీనిపై సంబంధిత పోలీస్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నామన్నారు. దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షుడు కాట్రాజు నాగరాజు, దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ, ఐ. టిడిపి నియోజకవర్గ అధ్యక్షులు యస్. వి. రామయ్య, క్లస్టర్ నారపుశెట్టి మధు, రాష్ట్ర మహిళ కమిటీ సభ్యులు శోభారాణి, సానే సుబ్బయ్య, కర్ణ శ్రీను, విద్యా సాగర్, శ్రీనాథ్, జనార్దన్, షతీష్, చంద్ర, సుబ్రహ్మణ్యం, వెంకట్రావు ఉన్నారు.

# ఖరీఫ్‌లో మెరుగైన దిగుబడులే లక్ష్యం

## అధికారులతో రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



రాయదుర్గం (చైతన్యరథం): ప్రస్తుత ఖరీఫ్ లో ఎల్ నినో ప్రభావం వల్ల ఎదురయ్యే సమస్యలను దృష్టిలో ఉంచుకొని మెరుగైన పంట దిగుబడులు సాధించేలా పంటల సాగు విధానంలో రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు, సలహాలు సకాలంలో ఇవ్వాలని వ్యవసాయ సిబ్బందిని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదేశించారు. రాయదుర్గం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో వ్యవసాయ అధికారులు, సిబ్బందితో ఖరీఫ్ సాగు పై గురువారం ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఖరీఫ్ సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో రైతులకు అందేలా చూడాలన్నారు, ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు తక్కువగా ఉంటాయన్న నిపుణుల హెచ్చరికల నేపథ్యంలో తదనుగుణంగా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ముఖ్యంగా వేరుశనగకు ప్రత్యామ్నాయంగా కంది, ఆముదం సాగు వైపు రైతులు మొగ్గు చూపుతున్నారని, వీటితో పాటు ఉలవ, కొర్ర పంటలను ప్రోత్సహిస్తూ తగిన సాంకేతిక సలహాలు ఇవ్వాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు పండించే పంటల విషయంలో సకాలంలో అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తే, అధిక దిగుబడులు సాధించడానికి వీలవుతుందన్నారు. బొమ్మనహాల్ , కనేకల్ మండలాల్లో ఎక్కువ విస్తీర్ణంలో వరి సాగు చేస్తున్నందున యూరియా కొరత రాకుండా ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళికలతో నివేదికలు పంపాలన్నారు. రైతు సేవా కేంద్రాలు, రైతు సహకార పరపతి సంఘాల ద్వారా ఎరువుల విక్రయాలు అధిక మోతాదులో పారదర్శకంగా జరిగేలా చూడాలన్నారు. సబ్సిడీ విత్తనాల విషయంలో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి రైతు ఏ రకం పంట, ఎంత విస్తీర్ణంలో సాగు చేశారో తప్పనిసరిగా వాటి వివరాలు ఈ క్రాపింగ్ లో పొందుపరచాలన్నారు. ప్రభుత్వం ద్వారా రైతులకు అందే రాయితీలు, ఇతర సహాయం అర్హులైన వారికి అందించాలన్నారు. నియోజకవర్గంలో వివిధ పంటల సాధారణ సాగు విస్తీర్ణం లెక్కల్లో తేడాలున్నాయని, వీటిపై దృష్టి పెట్టి నివేదికలు సరిచేసి ప్రభుత్వానికి పంపాలన్నారు. తదనుగుణంగా అవసరమైన విత్తనాలు, ఎరువుల ప్రతిపాదనలు పొందుపర్చాలని ఆదేశించారు. వర్ష భావాన్ని తట్టుకొనే పంటల సాగువైపు రైతులను ప్రోత్సహించాలన్నారు. దానివల్ల రైతుకు పంట నష్టాలు తగ్గి, మెరుగైన ఫలితాలు అందుతాయని సూచించారు. పంటలకు సోకే తెగుళ్ల విషయంలో రైతులకు సకాలంలో మెరుగైన సూచనలు, సలహాలు ఇస్తూ పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే కాలవ ఆదేశించారు. సమావేశంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు పద్మజ, నియోజకవర్గ పరిధిలోని మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు పాల్గొన్నారు.



రాప్తాడు నియోజకవర్గకేంద్రంలోరైతులకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్న విత్తన వేరుశనగ కాయల నాణ్యతను రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత అధికారులు, నాయకులు, రైతులతో కలసి పరిశీలించారు.



## డీఎస్సీని పదేపదే అడ్డుకున్న

# అష్టదరిద్రుడు జగన్‌రెడ్డి

### ధ్వజమెత్తిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) చైర్మన్

తిరుపతి (చైతన్యరథం): మెగా డీఎస్సీపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) చైర్మన్ రవినాయుడు అభివర్ణించారు. ఈ మెగా డీఎస్సీ నిర్వహించకూడదని ఎన్నో అడ్డంకులు సృష్టించారని వైసీపీ నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మెగా డీఎస్సీ పోస్టుల భర్తీపై జూన్ 13వ తేదీన తిరుపతి వేదికగా ఎమ్మెల్సీల ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ చర్చకు సిద్ధమా? అంటూ వైసీపీ నేతలకు ఆయన సవాల్ విసిరారు. గ్రూప్-1, గ్రూప్-2 అంటే ఏమిటో కూడా వైఎస్ జగన్‌కు తెలియదని రవి నాయుడు వ్యంగ్యంగా అన్నారు. మెగా డీఎస్సీ నియామకం పారదర్శకంగా, సక్రమంగా జరిగిందని స్పష్టం చేశారు. ఈ పరీక్ష నిర్వహణ నుంచి నియామకాల వరకూ ఎక్కడా ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోలేదన్నారు. ప్రజల్లో గందరగోళం సృష్టించడానికి డీఎస్సీపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. డీఎస్సీలో ఉద్యోగం రాని వారిని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై నిప్పులు చెరిగారు. నిరుద్యోగులారా ఆలోచించండి.. వైసీపీ నేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలను నమ్మకండంటూ వారికి శాప్ చైర్మన్ హితవు పలికారు. స్పోర్ట్స్ కోటాలో కూడా సక్రమ పద్ధతిలో డీఎస్సీ నియామకం జరిగిందన్నారు. కొంతమందిని పక్కన పెట్టుకుని.. పనిగట్టుకుని వారితో నాటకాలాడిస్తున్నారంటూ వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవినాయుడు ఎండగట్టారు. అధికారంలోకి రాగానే మాట్లాడతి సంతకం మెగా డీఎస్సీపై సీఎం చంద్రబాబు నాయుడు సంతకం చేశారని గుర్తు చేశారు. వైసీపీ హయాంలో ఎందుకు పనికిరాని డీఎస్సీ తీసుకొచ్చారని శాప్ చైర్మన్ రవి నాయుడు విమర్శించారు.

# 'చలో తిరుపతి" విజయవంతం కావాలి

## కేడర్‌కు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపు



కదిరి (చైతన్యరథం): "చలో తిరుపతి" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కదిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. రాష్ట్ర భవిష్యత్తు, అభివృద్ధి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రాయచోటి నియోజవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, "చలో తిరుపతి" సభను విజయవంతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో యువత, మహిళలు, పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రాయచోటి నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరువ్వాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు.

# పోలేపల్లికి 1.72 కోట్లతో రోడ్డు నిర్మాణం : విద్యార్థులకు హామీ ఇచ్చిన మంత్రి సవిత



పెనుకొండ (చైతన్యరథం): విద్యార్థుల సమస్యల పట్ల కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందిస్తోందనడానికి నిదర్శనంగా నిలిచింది ఓ ఘటన. "మా ఊరికి రోడ్డు వేయించండి మేడం" అంటూ చిన్నారులు చేసిన వినతికి రాష్ట్ర మంత్రి సవిత మానవత్వంతో స్పందించారు. సోమందేపల్లి మండలం పోలేపల్లి గ్రామ విద్యార్థుల చిరకాల సమస్యకు త్వరలోనే ముగింపు పడనుంది. వర్షం వస్తే బురదమయంగా మారే రహదారి వల్ల విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న మంత్రి.. తక్షణమే స్పందించి రూ.1.72 కోట్ల నిధులతో రోడ్డు పనులకు హామీ ఇచ్చారు. సోమందేపల్లి మండలం నడిమిపల్లి పంచాయతీ పరిధిలోని పోలేపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు.. ప్రతిరోజూ తమ గ్రామం నుండి రాచాపల్లి పాఠశాలకు నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తోంది. అయితే, సరైన రహదారి లేకపోవడంతో.. ముఖ్యంగా వర్షాకాలంలో ఆ దారి అంతా బురదమయంగా మారుతోంది. ఆ బురదలోనే నడుస్తూ, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిన్నారులంతా కలిసి ఈరోజు మంత్రి సవితను కలిశారు. తమ బాధను వివరిస్తూ ఓ వినతి పత్రాన్ని అందజేశారు. చిన్నారుల ఆవేదనను ఎంతో ఓర్పుగా విన్న మంత్రి సవిత.. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్నారు. వెంటనే స్పందించి, సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. రూ.1.72 కోట్ల వ్యయంతో త్వరలోనే పోలేపల్లి గ్రామానికి రోడ్డు పనులు ప్రారంభిస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. చిన్నారుల చదువుకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. మంత్రి సవితమ్మ (చిన్నారులతో): "మీరంతా బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలి. మీ భవిష్యత్తు కోసం, మీ చదువుల కోసం అవసరమైన అన్ని రకాల సదుపాయాలను కల్పించేందుకు మన కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. త్వరలోనే మీ ఊరి రోడ్డు సమస్యను పరిష్కరిస్తాం."మరోవైపు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై విద్యార్థులు సైతం హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న "తల్లికి వందనం", "సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్లు", స్కూల్ బ్యాగులు, యూనిఫారాలు తమకు ఎంతో ఉపయోగపడుతున్నాయని మంత్రికి వివరించారు. తమ సమస్యను విన్న వెంటనే గుర్తించి, కోట్లాది రూపాయల నిధులతో పరిష్కారానికి చొరవ చూపిన మంత్రి సవితమ్మకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.





# డెన్మార్క్‌లో అంబరాన్నంటిన పసుపు పండుగ

వేడుకగా మినీ మహానాడు, ఎన్టీఆర్ 103వ జయంతి

ముఖ్య అతిథులుగా పాల్గొన్న నందమూరి రామకృష్ణ, మన్నవ సుబ్బారావు

వర్చువల్‌గా ప్రసంగించిన మంత్రి కొల్లు రవీంద్ర, కొమ్మారెడ్డి పట్టాభిరామ్

పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రవాసాంధ్రులు

**డెన్మార్క్:** డెన్మార్క్‌లో మినీ మహానాడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారివు 103వ జయంతిని వేడుకగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ, గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు హాజరయ్యారు. ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ వర్చువల్‌గా మాట్లాడారు. ఎన్నారై టీడీపీ యూరప్ సమన్వయకర్త, కౌన్సిల్ సభ్యుడు అమర్నాథ్ పోట్లూరి అధ్యక్షతన జరిగిన వేడుకకు ప్రవాసాంధ్రులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయించాలని తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కొనియాడారు. అవినీతి, అరాచకం, విధ్వంసంతో ఏపీలో సాగిన జగన్ పాలనకు ప్రజలు చరమగీతం పాడి... కూటమి సుపరిపాలన ప్రారంభమై రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు.

మా తెలుగు తల్లికి గీతాలాపనతో జ్యోతి ప్రజ్వలన జరిగింది. తొలుత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు.

ముఖ్య అతిథి నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ... తెలుగు జాతికి, తెలుగు భాషకు ఎన్టీఆర్ ఎనలేని ప్రాధాన్యత ఇచ్చేవారని పేర్కొన్నారు. మాతృ భాషను విస్మరించిన ఏ సమాజమైనా మృత సమాజంగా మిగులుతుందని తెలిపారు. ఎల్లలు దాటి పరాయి దేశంలో స్థిరపడ్డ ప్రవాసాంధ్రులు



తెలుగు భాషను, సంస్కృతిని పరిరక్షించుకుంటున్నారని కొనియాడారు. అధికార భాషా సంఘాన్ని ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. మేం మద్రాసులో పుట్టినా ఇంట్లో మాత్రం తెలుగులోనే మాట్లాడుకునే వాళ్లమని రామకృష్ణ చెప్పారు.

మరో ముఖ్య అతిథి మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 24 నెలల పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో 20ఏళ్ల ముందుకు సాగినట్టు ఉందన్నారు. ప్రవాసాంధ్రులు ఆంధ్రాలో పెట్టుబడులు పెట్టాలని, అమరావతి అభివృద్ధిలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు.

## కూటమి గెలుపులో ప్రవాసాంధ్రుల కృషి ఎనలేనిది

2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి గెలుపులో ఎన్ఆర్ఐలు కీలక పాత్ర పోషించారని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. 24 నెలల చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోయిందన్నారు. పెట్టుబడులు భారీగా వస్తున్నాయని... గూగుల్ లాంటి సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టడం చరిత్రాత్మకమని తెలిపారు. డెన్మార్క్ తెలుగు అసోసియేషన్ వ్యవస్థాపకుడు అమర్‌నాథ్ పోట్లూరి మాట్లాడుతూ... యూరప్‌లో అతి పెద్ద తెలుగు సంఘం డెన్మార్క్‌లో ఉందని తెలిపారు. తెలుగు భాషకు ప్రాధాన్యమిస్తూ తెలుగు వారి సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు తమ పిల్లలకు చక్కటి తెలుగు నేర్పిస్తున్నామన్నారు. చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలతో డెన్మార్క్‌లోని ప్రవాసాంధ్రులు చాలా సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో హరిబాబు చెరుకూరి, సీతారామయ్య జాస్తి, సుధాకర్ చాగంటి, మధుబాబు నిమ్మగడ్డ, బాలకృష్ణ యాగంటి, ప్రవీణ్ జంపని తదితరులు పాల్గొన్నారు.





# కంపాలాలో మినీ మహానాడు

**కంపాలా (ఉగాండా):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, నట సార్వభౌమ నందమూరి తారకరామారావు 103వ జయంతి సందర్భంగా ఉగాండా రాజధాని కంపాలా నగరంలో ఎన్ఆర్ఐ టీడీపీ నేతలు, కార్యకర్తలు మినీ మహానాడును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... తెలుగు జాతికి గర్వకారణ మైన ఎన్టీఆర్‌ను స్మరించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ వేదికపై నిలబెట్టిన మహా నేత తారకరాముడు అని కొనియాడారు. సినీ రంగంలో లెజెండ్‌గా, రాజకీయ రంగంలో ప్రజా నాయకుడిగా ఆయన చిరస్థాయిగా నిలిచారన్నారు. 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజాస్వామ్య చరిత్రలో కొత్త అధ్యాయాన్ని సృష్టించారన్నారు. పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయా ల పరిరక్షణకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. కోట్లాది మంది ప్రజలకు ఎన్టీఆర్ నేటికీ ఆదర్శ నాయకుడన్నారు. నందమూరి ఆశయాలు, సిద్ధాంతాలు ప్రతీ తెలుగువాడికీ మార్గదర్శకంగా నిలిచాయని, ఆయన చూపిన బాటలోనే టీడీపీ ముందుకు సాగుతోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్ఆర్ఐ టీడీపీ కుటుంబ సభ్యులందరికీ ఎన్టీఆర్ స్ఫూర్తిదాయక వ్యక్తిత్వమన్నారు. ఆయన కలలుగన్న సమాజ నిర్మాణానికి కృషి చేసి తెలుగు జాతి గౌరవాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం మన బాధ్యత అని గుర్తు చేశారు. మహా నేత ఎన్టీఆర్ చిత్రపటానికి ఎన్ఆర్ఐ టీడీపీ కార్యకర్తలు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ముఖ్య కార్యకర్తలు చిన్నా చౌదరి గరికపాటి, జంపని బాలాజీ, యలమంచిలి భాను, గడిపర్తి శేషు, దొడ్డ శేషుబాబు, పీవీఎన్ కిరణ్, నల్లూరి నవీన్‌బాబు, ఎలిగేటి మురళి, బీరవల్లి శరత్, శివకాంత్, రామ్ చిరుమామిళ్ల, కళ్యాణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.







# హోరెత్తిన బాలయ్య బర్త్‌డే వేడుకలు

## అమెరికాలోని చార్లెట్ నగరంలో....

**చార్లెట్ (అమెరికా):** తెలుగు చలన చిత్ర పరిశ్రమలో తనదైన నటనతో, పవర్‌ఫుల్ డైలాగ్‌లతో బాక్సాఫీస్‌ను కుదిపేస్తున్న 'నట సింహం' నందమూరి బాలకృష్ణ పుట్టినరోజును అమెరికాలోని చార్లెట్ నగరంలో ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఐదు దశాబ్దాలుగా వెండితెరపై రారాజులా వెలుగుతున్న బాలయ్య నేటికీ అదే జోష్‌తో కుర్ర హీరోలకు గట్టి పోటీ ఇస్తున్నారన్నారు.




'అఖండ' చిత్రంతో సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన బాలకృష్ణ మూడు తరాల ప్రేక్షకులను అలరిస్తున్నారని చెప్పారు. ఆయన పుట్టినరోజు వేళ విడుదల చేసిన సమరసింహారెడ్డి చిత్రాన్ని అభిమానులు చూసి థియేటర్ వద్ద హంగామా చేశారు. వేడుకలో బాలయ్య అభిమానులు, టీడీపీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## ఎన్ఆర్ఐ టీడీపీ జర్మనీ అభిమానుల ఆధ్వర్యంలో...

**జర్మనీ:** మ్యూనిచ్ నగరంలో బాలయ్య అభిమానులు, ఎన్ఆర్ఐ టీడీపీ జర్మనీ అభిమానులు కలిసి బాలయ్య 66వ జన్మదినాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బాలయ్య మనసు ఆరు సంవత్సరాల బాలుడిలా స్వచ్ఛంగా ఉంటుందని... ఒక పక్క క్యాన్సర్ హాస్పిటల్, మరో పక్క రాజకీయం, ఇంకో పక్క సినిమాలతో అయిన కష్టపడే తత్వం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. మలినేని కాంబినేషన్‌లో వచ్చిన బాలయ్య NBK



111 టీజర్ అదిరిపోయిందన్నారు. మల్ల రాణా లాంటి స్టైలిష్ మూవీలా మంచి మాస్ బొమ్మ అవుతుందని కాంక్షించారు. కార్యక్రమంలో వెంకట్ ఖండ్ర, నరేష్ కోనేరు, శ్రీకాంత్ కుడితిపూడి, శివ నక్కల, లీల ధారాపనేని, రాహుల్ పొడపాటి, బాలసుబ్రహ్మణ్యం అన్నమేటి తదితరులు పాల్గొన్నారు.

## కువైట్ మాలియాలో...

**కువైట్:** కువైట్ దేశంలో 'నట సింహం' నందమూరి బాలకృష్ణ జన్మదినాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాలియా ప్రాంతంలోని బీబీక్యూ రెస్టారెంట్‌లో సుగవాసి యువసేన అధ్యక్షుడు కంచన రెడ్డిశేఖర్, ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ టీడీపీ యూత్ కువైట్ అధ్యక్షుడు ఖాన్‌భాయ్ అధ్యక్షతన బాలయ్య పుట్టిన రోజును టీడీపీ, జనసేన కూటమి నాయకులు, కార్యకర్తల సమక్షంలో జరిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్టీఆర్ వారసుడు బాలకృష్ణ భోళా శంకరుడు అని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి ఆహుతులకు పంచిపెట్టారు. ముఖ్య అతిథులుగా ఎన్ఆర్ఐ టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ మెంబరు వెంకట్ కోడూరి, సుగవాసి సాయి కిరణ్, రషీదా బేగం, సుగుణమ్మ, కువైట్ జనసేన అధ్యక్షుడు హరి రాయల్, ఆయన టీమ్ సభ్యులు చిన్న రాజు, ఖదురున్, ప్రసాద్ రాయల్, సిరిశెట్టి మల్లికార్జున్, శ్రీనివాస్, గుగ్గిళ్ల నాగార్జున, అలీ షేక్... అజ్మత్, ఆయన టీమ్ సభ్యులు వేణు రాజు, వెంకీ చౌదరి, లక్ష్మి రెడ్డి, సుంకర నరేష్, మహబూబ్ బాషా, సహదేవ, ఆచారి, ఆవుల నాగరాజు, నాగప్రసాద్, మొహమద్ అలీ, భోడక మల్లికార్జున, కందల నాగరాజ, ముద్దం తిరుమలయ్య, అన్వర్ భాయ్ పాల్గొని అభిమాన నేత బాలయ్యకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.






## సెయింట్ లూయిస్‌లో...

**సెయింట్ లూయిస్ (అమెరికా):** నటసింహం నందమూరి బాలకృష్ణ 66వ జన్మదిన వేడుకలు అమెరికాలోని సెయింట్ లూయిస్ నగరంలో వైభవంగా జరిగాయి. స్థానిక నందమూరి అభిమానులైన సుధాకర్ నల్రా, రాకేష్ మద్దినేని నేతృత్వంలో ఈ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. సెలబ్రేషన్స్‌లో భాగంగా నిర్వాహకులు బాలయ్య కెరీర్ మైలురాయి 'సమరసింహారెడ్డి' చిత్ర ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు. థియేటర్‌కు తరలివచ్చిన అభిమానులు.. బాలయ్య మాస్ డైలాగులు, యాక్షన్ సీన్స్‌కు ఈలలు, గోలలతో హోరెత్తించారు. సినిమా ప్రదర్శన అనంతరం నిర్వహకుల ఆధ్వర్యంలో రాజా సూరపనేని, ప్రసాద్ జాస్తి, సందీప్ గంగవరపు, నవీన్ కొమ్మినేని, హనుమాన్ బొల్లినేని, తేజ్ మన్నవ తదితరులంతా కలిసి 'జై బాలయ్య' నినాదాల మధ్య బర్త్‌డే కేక్ కట్ చేసి తమ అభిమాన నటుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నిర్వాహకుడు సుధాకర్ నల్రా మాట్లాడుతూ.. అటు సినిమాల్లో రికార్డులు సృష్టిస్తూనే ఇటు బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా వేలాది మంది పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్న బాలయ్య బాబు రియల్ హీరో అని కొనియాడారు.

# ఆస్టిన్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

## భారీగా పాల్గొన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు





**ఆస్టిన్:** మహా నటుడు, విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 103వ జయంతి వేడుకలను అమెరికాలోని ఆస్టిన్ నగరంలో ఎన్టీఆర్ అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అత్యంత వైభవంగా నిర్వహించారు. జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం ఆస్టిన్ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ లెనిన్ ఎర్రం, ఆస్టిన్ టీడీపీ సీనియర్ నాయకుడు ఉమాపతి తుమ్మల, ఆస్టిన్ తెలుగుదేశం వైస్ ప్రెసిడెంట్ రవి కొత్త ప్రసంగిస్తూ... 'నటనా రంగంలోనే కాకుండా, రాజకీయాల్లోనూ ఎన్టీఆర్ సృష్టించిన ప్రభంజనం అజరామరం. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి ఆయన. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి' అని పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. "జోహార్ ఎన్టీఆర్" అంటూ కార్యకర్తల నినాదాలతో సభా ప్రాంగణం మార్మోగింది.

ఈ వేడుకకు విచ్చేసిన వారందరికీ 'బే బిర్యానీస్' రెస్టారెంట్ యాజమాన్యం అత్యంత రుచికరమైన విందు భోజనం అందించింది. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన అభిమానులు, నాయకులు అంతా కలిసి గ్రూప్ ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమాన్ని ఇంతటి ఘన విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ చివరగా ఆస్టిన్ తెలుగుదేశం కమిటీ సభ్యులు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అగ్ని ప్రమాదంలో 4,000 ఈవీఎంలు దగ్ధం

### పశ్చిమ బెంగాల్‌లో ఘటన



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ లోని ఓ ప్రభుత్వ భవనంలో జరిగిన భారీ అగ్ని -ప్రమాదంలో దాదాపు 4,000 ఈవీఎంలు కాలిపోయాయి. బెంగాల్ మంత్రి కౌశిక్ చౌధురీ ఈ విషయాన్ని వెల్లడించారు. కోల్‌కతాలోని అలీపుర్ ప్రాంతంలో ఉన్న తొమ్మిది అంతస్తుల భవనంలో బుధవారం మంటలు చెలరేగాయి. ఈ భవనంలో ఆయా ప్రభుత్వ విభాగాలతోపాటు దక్షిణ 24 పరగణాల జిల్లా పరిషత్ కార్యాలయం కూడా ఉంది. మంటలను అదుపులోకి తెచ్చేందుకు అగ్నిమాపక సిబ్బందికి 24 గంటలకు పైగానే సమయం పట్టిందట. ఘటనాస్థలాన్ని పరిశీలించిన అనంతరం మంత్రి కౌశిక్ మాట్లాడుతూ.. "అగ్ని ప్రమాదంలో దాదాపు 4,000 ఈవీఎంలు కాలిపోయాయి. ఈ ఈవీఎంలను ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల సమయంలో 10 నియోజకవర్గాల్లో ఉపయోగించారు. ఇది సాధారణ అగ్ని ప్రమాదంలా కనిపించడం లేదు. ఏదైనా కుట్ర జరిగిందా? అనే విషయాన్ని కూడా పరిశీలిస్తున్నాం. భవనంలోని రెండో, మూడో అంతస్తుల్లో మొదట మంటలు కనిపించాయి. మధ్యలో ఉన్న అంతస్తులపై ఎలాంటి ప్రభావం చూపకుండా.. తొమ్మిది, పదో అంతస్తులకు అవి ఎలా వ్యాపించాయనేది స్పష్టంగా తెలియరాలేదు. దీనిపై విచారణ జరుగుతోంది. ఫోరెన్సిక్ నివేదిక అనంతరం స్పష్టత వస్తుంది" అని తెలిపారు.

దక్షిణ 24 పరగణాల యంత్రాంగం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన వెనుక కుట్ర కోణాన్ని కొట్టిపారేయలేమని కేంద్ర మంత్రి సుకాంత మజుందార్ పేర్కొన్నారు. అయితే.. ఫోరెన్సిక్ పరీక్షలు, శాస్త్రీయ ఆధారాలతోనే నిర్ధారణకు వస్తామని దర్యాప్తు అధికారులు తెలిపారు. ఆ భవనంలో ఉన్న ప్రభుత్వ రికార్డులు, మౌలిక సదుపాయాలు, భద్రతా వ్యవస్థలకు వాటిల్లిన నష్టాన్ని కూడా అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఎటు ఉంటారో మమత తేల్చుకోవాలి..

కోల్‌కతా: ఎంపీలు, ఎమ్మెల్యేల నుండి ఎదురవుతున్న తిరుగుబాటుతో కుదేలవుతున్న తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ పార్టీపై పట్టు కోల్పోతున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ఎదురుదెబ్బ తర్వాత.. ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీపై ఇంతకాలం నెలకొన్న అసంతృప్తిని నేతలు వెళ్లగక్కుతుండటంతో ఈ పరిస్థితి ఎదురైంది. తాజాగా అభిషేక్‌పై తృణమూల్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ గురువారం తీవ్ర విమర్శలు చేశారు. సంతకాల ఫోర్జరీ కేసులో చివరి నిమిషంలో అభిషేక్ తనను న్యాయవాదిగా తొలగించి, అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో దీదీకి అల్టిమేటం జారీ చేశారు. 'మాతో ఉంటారా..? లేక అభిషేక్ వెంట ఉంటారో తేల్చుకోవాలన్నారు. "నేను మమతాదీదీ వెంటే ఉన్నాను. కానీ, ఆమె ఎవరి పక్షంలో ఉన్నారో తేల్చుకోవాలి" అని కల్యాణ్ బెనర్జీ పేర్కొన్నారు. సీనియర్లను గౌరవించడం రాని అభిషేక్ వల్లే పార్టీ ధ్వంసమవుతోందని చెప్పారు. అహంకారంతో తనకు తాను కింగ్ అనుకోవడం వల్లే ఇదంతా జరుగుతోందన్నారు.

**మరో ఎంపీ రాజీనామా..**

ఇలాఉంటే రాజ్యసభ సభ్యత్వానికి టీఎంసీ ఎంపీ ప్రకాశ్ బరైక్ రాజీనామా చేశారు. వారం రోజుల వ్యవధిలో రాజ్యసభకు రాజీనామా చేసిన మూడో టీఎంసీ ఎంపీ ఈయన. దీంతో ఎగువసభలో తృణమూల్ ఎంపీల బలం పదికి తగ్గింది.

**నేను దీదీ వెంటే: శత్రుఘ్న సిన్హా**

ఇటీవల టీఎంసీ అసమ్మతి ఎంపీలు లోక్‌సభ స్పీకర్‌కు సమర్పించిన లేఖలో ఎంపీ శత్రుఘ్న సిన్హా సంతకం కూడా ఉందని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సిన్హా స్పందించారు. "నా గురించి ఎన్నో కథనాలు ప్రచారం అవుతున్నాయి.



నేను తిరుగుబాటు గ్రూప్ లో భాగం అని కొందరు చెప్తున్నారు. అవన్నీ అవాస్తవం.. నేను గడ్డు పరిస్థితుల్లో ఉన్నప్పుడు మమతబెనర్జీ నాకు అండగా నిలిచారు. ఈ కష్టసమయంలో నేను ఆమెకు అండగా ఉంటాను" అని సిన్హా స్పష్టం చేశారు.




# పంజాబ్‌లో దారుణం!

పంజాబ్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. దొంగతనం చేశాడన్న అనుమానంతో జనం ఓ వ్యక్తిని చావగొట్టారు. చేతులు, కాళ్లు కట్టేసి.. గుండు కొట్టించి అత్యంత పాశవికంగా ప్రవర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రెండు రోజుల క్రితం లుధియానాలో ఓ వ్యక్తిని దొంగతనం చేశాడన్న అనుమానంతో జనం పట్టుకున్నారు. విచక్షణా రహితంగా అతడిపై దాడి చేశారు. అనంతరం స్థానిక బ్యాంకు ప్రాంగణంలోకి తీసుకెళ్లారు. అతడిని ఓ స్తంభానికి కట్టేశారు. తర్వాత గుండు కొట్టించారు. కనుబొమ్మలు కూడా తొలగించారు. అతడి చేతిలో హిందీ, పంజాబీలో 'నేను దొంగను' అని రాసిన ప్లకార్డులు పెట్టారు. ఈ దారుణాన్నంతా వీడియో తీసి సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి కూడా వెళ్లింది. పోలీసులు జూన్ 10వ తేదీన కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. డిజిటల్ ఫోరెన్సిక్ టూల్స్ సాయంతో వీడియోలో ఉన్న నిందితులను గుర్తించే పనిలో పడ్డారు. దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు ఉంటాయని పోలీసులు స్పష్టం చేశారు. తప్పు జరిగినప్పుడు జనం చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదని అన్నారు.

# సీబీఎస్ఈ లోపాలు బయటపెట్టి..జాక్‌పాట్ కొట్టాడు



కాన్పూర్: సీబీఎస్ఈ ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్-స్క్రీన్ మార్కింగ్ (సీబీఎస్ఈ ఓఎస్ఎం) మూల్యాంకన ప్రక్రియలో లోపాలను బయటపెట్టిన 19 ఏళ్ల నిసర్గ అధికారి జాక్‌పాట్ కొట్టాడు. అతడిని ఐఐటీ కాన్పూర్ కీలక పోస్టులో నియమించుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

తమ సైబర్ డిఫెన్స్ రీసెర్చ్ సెంటర్‌లో ఓపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్, థ్రెట్ ఇంటెలిజెన్స్ ఇంజినీర్‌గా నిసర్గ అధికారిని నియమిస్తున్నట్లు ఐఐటీ కాన్పూర్ వెల్లడించింది. దీనిపై ఈ విద్యాసంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ మహీంద్ర ఆగర్వాల్ మాట్లాడుతూ.. "నిసర్గ అధికారి ఎంతో నైపుణ్యం ఉన్న యువ ఇంజినీర్. అతడికి చిన్న వయసులోనే అద్భుతమైన సాంకేతిక సామర్థ్యాలున్నాయి. ఈ నియామకంతో సైబర్ సెక్యూరిటీ రంగంలో అతడికి మరిన్ని అవకాశాలు లభిస్తాయి. దీంతోపాటు మా విభాగం కూడా బలోపేతం అవుతుందని భావిస్తున్నాం. గతంలోనూ మా సైబర్ విభాగంలో ఇలా యువ ఇంజినీర్లను నియమించుకున్నాం" అని వెల్లడించారు. కాంట్రాక్టు విధానంలో అతడిని ఐఐటీ కాన్పూర్ నియమించుకున్నట్లు యాజమాన్యం తెలిపింది. అయితే, అతడి వేతనం, ఇతర వివరాలను విద్యాసంస్థ వెల్లడించలేదు.

నిసర్గ అధికారి ఈ ఏడాదే 12వ తరగతి పూర్తిచేశాడు. అతడి కుటుంబంలో ఎవరూ సైబర్ సెక్యూరిటీ రంగంలో లేరు. తల్లిదండ్రులిద్దరూ ఫైనాన్స్ రంగంలో పనిచేస్తున్నారు. కోడింగ్ మీదున్న ఆసక్తితో ఆరేళ్ల వయసు నుంచే దాన్ని నేర్చుకోవడం మొదలు పెట్టాడు. ఆరోతరగతికి వచ్చాక.. సైబర్ సెక్యూరిటీపై దృష్టిపెట్టాడు. క్యాప్చర్ ది ఫ్లాగ్ వంటి హ్యాకింగ్ పోటీల్లో పాల్గొని పలు బహుమతులు గెలుచుకున్నాడు. ఇటీవల సీబీఎస్ఈలోని ఆన్ స్క్రీన్ మార్కింగ్ పోర్టల్లో లోపాలను గుర్తించిన నిసర్గ.. ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి చెందిన సైబర్ సెక్యూరిటీ విభాగం సెర్ట్-ఇన్ దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో అతడి పేరు జాతీయ మీడియాలో మార్మోగింది. తాజా నియామకంపై నిసర్గ మాట్లాడుతూ... ఫుల్‌టైమ్ సైబర్ సెక్యూరిటీ విభాగంలో పనిచేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నాడు.

## కుట్టుపనితో కోట్లు సంపాదించారట!



ఇండోర్: మధ్యప్రదేశ్‌లో ఓ ప్రభుత్వ ఉద్యోగి నివాసంలో లోకాయుక్త పోలీసుల సోదాల సందర్భంగా ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. సోదాల్లో భాగంగా దాదాపు రూ.11 కోట్ల విలువైన అక్రమ ఆస్తులు గుర్తించారు. అయితే, వీటికి సంబంధించి ఉద్యోగి ఇచ్చిన సమాధానంతో దర్యాప్తు అధికారులు కంగుతిన్నారు. ఇదంతా తన భార్య కుట్టు మిషన్, అల్లికలు చేస్తూ సంపాదించిన సొమ్ముగా అతడు చెప్పడం గమనార్హం.

రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్‌గా ఉన్న లక్ష్మీనారాయణ్ కండ్వాల్‌పై ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో ఇండోర్‌లోని ఆయన నివాసంలో లోకాయుక్త పోలీసులు బుధవారం సోదాలు చేపట్టారు. ఆయన జీతభత్యాలు, వ్యవసాయ వనరుల నుంచి వచ్చే ఆదాయం మొత్తం కలిపి రూ.2.8 కోట్లుగా అంచనా వేశారు. కానీ, సోదాల్లో మాత్రం ఆయనకు మొత్తం రూ.10.83 కోట్ల ఆస్తులు ఉన్నట్లు లెక్కగట్టారు.

ఈ అక్రమ ఆస్తులపై లక్ష్మీనారాయణ్‌ను అరెస్ట్ చేసిన అధికారులు గురువారం విచారణ జరిపారు. తన భార్య కుట్టు మిషన్, అల్లికల పని ద్వారా డబ్బు సంపాదిస్తోందని అతడు చెప్పడం గమనార్హం. కండ్వాల్ కుటుంబ సభ్యుల బ్యాంకు అకౌంట్లను స్తంభింపజేశామని, బ్యాంకుల నుంచి పూర్తి వివరాలు అందిన తర్వాత ఆయన మొత్తం ఆస్తులపై పూర్తి స్థాయిలో అంచనాకు వస్తామన్నారు. ఇదిలాఉంటే, మరో ఆరు నెలల్లో కండ్వాల్ పదవీ విరమణ చేయనున్నట్లు తెలిసింది.

## నామినేషన్ తిరస్కరణపై సుప్రీంకోర్టుకు మీనాక్షి నటరాజన్

*- నేడు విచారణ*



న్యూఢిల్లీ: రాజ్యసభ ఎన్నికలకు సంబంధించి మధ్యప్రదేశ్‌తో తన నామినేషన్ తిరస్కరణకు గురైన అంశంపై కాంగ్రెస్ నేత మీనాక్షి నటరాజన్ గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే.. ఎన్నికల ప్రక్రియ మధ్యలో ఈ పిటిషన్‌పై విచారణకు అర్హత ఉందా అని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది.

కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ పత్రాలను బీజేపీ అభ్యంతరాల ఆధారంగా రిటర్నింగ్ ఆఫీసర్ తిరస్కరించారు. తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ఒక కేసును అఫిడవిట్లో వెల్లడించలేదని బీజేపీ నేతలు ఆరోపించారు. దీంతో రిటర్నింగ్ అధికారి ఈమె నామినేషన్‌ను తిరస్కరించారు. దీనిపై తొలుత ఈసీని ఆశ్రయించిన నటరాజన్ ఫలితం లేకపోవటంతో సుప్రీంకోర్టుకు వచ్చారు.

కనీసం రెండేళ్ల జైలు శిక్ష విధించే అవకాశమున్న క్రిమినల్ కేసుఅ వివరాలను అభ్యర్థి నామినేషన్లలో వెల్లడించాల్సి ఉంటుందని, కానీ ప్రస్తుత వ్యవహారంలో కేవలం సమన్లు మాత్రమే జారీ అయ్యాయని మీనాక్షి నటరాజన్ తరపు న్యాయవాది. అభిషేక్ సింఘ్వి వాదించారు. పిటిషన్ ప్రతిని తమకు అందజేయలేదని ఎన్నికల సంఘం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది డీఎస్ నాయుడు పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ చేపడతామని సుప్రీంకోర్టు తెలిపింది.

**బీజేపీ అభ్యర్థుల ఏకగ్రీవ ఎన్నిక**

మధ్యప్రదేశ్‌లో రాజ్యసభకు ఖాళీగా ఉన్న మూడు స్థానాలను బీజేపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా గెలుచుకున్నారు. బీజేపీ తరఫున తరుణ్ చుగ్, రజనీష్ అగర్వాల్, మహేష్ కేవత్ పేర్లను ప్రకటించింది. కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురికావటంతో ఎన్నికలు అవసరం లేకుండా పోయాయి. జూన్ 11న నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ కాగా.. ముగ్గురు అభ్యర్థులు మాత్రమే మిగిలి ఉండటంతో రిటర్నింగ్ ఆఫీసర్ వారిని ఏకగ్రీవంగా ప్రకటించి సర్టిఫికెట్లు అందజేశారు.

# గల్ఫ్‌లో భారత నౌకలపై అమెరికా దాడులు

- మూడు నౌకలపై దాడి, ముగ్గురు మృతి
- తీవ్రంగా స్పందించిన భారత్
- తక్షణం దాడులు నిలిపివేయాలి
- అమెరికా దౌత్యాధికారిని పిలిపించి నిరసన తెలియజేసిన కేంద్రం





పశ్చిమాసియా సముద్ర జలాల్లో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ భారత నౌకలపై అమెరికా దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడులు తీవ్ర ఆందోళనకరమని, తక్షణమే వాటిని ఆపేయాలని పేర్కొంది. ఒమన్ తీరానికి సమీపంలో భారతీయులున్న నౌకలపై వరుసగా అమెరికా దాడులు చేస్తోంది. వారం రోజుల వ్యవధిలో మన దేశీయులున్న నౌకలను మూడుసార్లు లక్ష్యంగా చేసుకుంది. తమ దిగ్బంధనాన్ని ఉల్లంఘిస్తూ ఇరాన్ నుంచి చమురు రవాణా చేసేందుకు ప్రయత్నించినందుకే ట్యాంకర్‌పై కాల్పులు జరిపామని అమెరికా సైన్యం తెలిపింది. ఈ ఘటనలపై భారత్ తీవ్రంగా స్పందించింది. అమెరికా చర్యపై ఆగ్రహం వ్యక్తంజేసింది. ఈ మేరకు విదేశాంగశాఖ ప్రతినిధి రణధీర్ జయస్వాల్ మీడియాతో మాట్లాడారు. పశ్చిమాసియాలో వాణిజ్య నౌకలు, పౌర మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకోవడాన్ని ఆపేయాలని... అంతర్జాతీయ జలమార్గాల్లో రవాణా స్వేచ్ఛగా జరగాలన్నారు. ఢిల్లీలో అమెరికా దౌత్యాధికారి జేసన్ మీక్స్‌ను పిలిపించి తీవ్ర నిరసన తెలియజేశాం. కొన్నిరోజులుగా పశ్చిమాసియాలో భారత నావికులు లక్ష్యంగా కొన్ని ఘటనలు చోటుచేసుకున్నాయి. ఒమన్ తీరంలో ఒక నౌకపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించాం. ఆ ఘటనలో ముగ్గురు భారతీయుల్ని కోల్పోయాం. ఈ ప్రాంతంలో నౌకలపై నిరంతరం జరుగుతోన్న దాడులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల ఫలితమే ఈ ఘటనలు. ఈ దాడులు వెంటనే ఆపివేయాలి. చర్చలు, దౌత్యంతో ఈ ప్రాంతంలో శాంతిని నెలకొల్పే ప్రయత్నాలు చేయాలని జయస్వాల్ పిలుపునిచ్చారు.

దాడులకు సంబంధించిన వివరాలను షిప్పింగ్ మినిస్ట్రీ అడిషనల్ సెక్రటరీ ముకేశ్ మంగళ్ వెల్లడించారు. జూన్ 8 నుంచి ఈ దాడులు జరుగుతున్నాయని చెప్పారు.

ఆరోజున మారివెక్స్ నౌకలో మంటలు చెలరేగాయి. అందులోని 24 మంది భారతీయులు సురక్షితంగా బయటపడ్డారు. జూన్ 10న సెటెబె వాణిజ్య నౌకను అమెరికా సైన్యం లక్ష్యంగా చేసుకుంది. అందులో 21 మంది భారతీయుల్ని కాపాడగా.. ముగ్గురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఆ ముగ్గురి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. మృతులను డెక్ క్యాడెట్ ఆదిత్య శర్మ, ఇంజిన్ ఫిట్టర్ శివానంద్ చౌరాసియా, చీఫ్ ఇంజినీర్ పట్నాల సురేష్‌గా గుర్తించారు..

ఇలాఉంటే గురువారం కూడా ఒమన్ తీరంలో మరో భారత నౌకపై దాడి జరిగింది. ఒమన్ తీరానికి సమీపంలో ప్రయాణిస్తున్న 'ఎంటీ జల్‌వీర్' అనే చమురు నౌకలోని ఇంజిన్ రూమ్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగి, భారీగా పొగలు వ్యాపించాయి. అయితే, ఈ నౌకలో ఉన్న 20 మంది భారతీయ నావికులు (సిబ్బంది) అందరూ క్షేమంగా ఉన్నట్లు అధికారిక వర్గాలు ప్రకటించాయి. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం.. ఎంటీ జల్‌వీర్ నౌక ఒమన్ తీరంలో ప్రయాణిస్తుండగా దాని ఇంజిన్ రూమ్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.

దీంతో నౌక నుంచి దట్టమైన పొగలు వ్యాపించాయి. తాజా ఘటనను ఒమన్‌లోని భారత ఎంబసీ వెల్లడించింది. "ఈ రోజు ఉదయం ఒమన్ లోని షినాస్ పోర్టు సమీపంలో నౌకపై దాడి జరిగింది. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాం. స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటున్నాం" అని పేర్కొంది. బ్రిటిష్ సముద్ర నిఘా సంస్థ కూడా ఒమన్ దేశపు రేవు పట్టణమైన 'సొహార్' కు ఈశాన్యంగా 21 నాటికల్ మైళ్ల దూరంలో ఒక ట్యాంకర్‌లో అగ్నిప్రమాదం జరిగినట్లు నివేదించింది. ప్రస్తుతం హర్మూజ్లో ఉన్న 13 భారత పతాక నౌకల్లో.. 562 మంది భారత సిబ్బంది ఉన్నారు.

## హార్మూజ్‌లో సీక్రెట్ మిషన్..

### ఒక్క రాత్రే 22 నౌకలు తరలించాం: ట్రంప్

అమెరికా దాడులకు ప్రతీకారంగా హార్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించగా, ఈ జలమార్గం తమ నియంత్రణలోనే ఉందని అగ్రరాజ్యం చెబుతోంది. ఈ పరిణామాల వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. హర్మూజ్లో చమురు రవాణా కోసం తాము రహస్య ఆపరేషన్ ను నిర్వహించినట్లు వెల్లడించారు. అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "మీకెవరికీ తెలియని ఓ విషయం చెబుతాను. మేం సీక్రెట్ మిషన్ చేపట్టి హర్మూజ్ మీదుగా లక్షలాది బ్యారెళ్ల చమురును తరలించాం. ఈ విషయాన్ని ఇరాన్ కూడా ఇప్పుడే తెలుసుకుంటుంది. ఒక్క రాత్రే 22 నౌకలను తరలించాం. చిమ్మచీకట్లో లైట్లు లేకుండా రాడార్లకు చిక్కకుండా వాటిని సురక్షితంగా పంపించామని ట్రంప్ వివరించారు..

దీంతో ట్రంప్ వ్యాఖ్యలు గందరగోళానికి దారితీశాయి. అవి ఏ దేశ నౌకలు, ఎక్కడినుంచి వెళ్లాయన్న వివరాలపై కూడా స్పష్టత లేదు. ఈ క్రమంలోనే అమెరికా సీనియర్ మిలిటరీ అధికారి ఒకరు దీనిపై స్పందించారు. హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలకు అమెరికా ఎస్కార్ట్ ఇచ్చిన విషయాన్నే ట్రంప్ ప్రస్తావించినట్లు తెలిపారు. అగ్రరాజ్య మిషన్ లో భాగంగా చమురు, వాణిజ్య నౌకలు హర్మూజ్‌ను దాటేందుకు అమెరికా గైడెడ్ నౌకలు భద్రత కల్పించినట్లు పేర్కొన్నారు.

గత నెలలో దాదాపు 70 నౌకలకు యూఎస్ సెంట్రల్ కమాండ్ ఎస్కార్ట్ వ్యవహరించినట్లు వార్తలు వచ్చాయి. ఇటీవల ఉద్రిక్తతలు తగ్గడంతో హర్మూజ్లో నౌకల రవాణా పెరిగిన సంగతి తెలిసిందే. నెల రోజుల వ్యవధిలో దాదాపు 200 నౌకలు ఈ జలసంధిని దాటినట్లు అమెరికా మిలిటరీ అధికారులు వెల్లడించారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలకు ముందు నెలకు దాదాపు 3వేల నౌకలు ఈ మార్గం మీదుగా ప్రయాణించేవి.

## నిరసనకారులపై పాక్ సైన్యం కాల్పులు

### పీఓకేలో 16 మంది మృతి

ఇస్లామాబాద్: పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్(పీఓకే)లో దారుణ ఘటన చోటుచేసుకుంది. పాక్ ఆర్మీ కాల్పుల్లో 16మంది నిరసనకారులు మృతిచెందగా.. పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. రావల్‌కోట్‌లోని ఈద్గా మైదానంలో గురువారం శాంతియుత నిరసన చేస్తున్న వారిపై ఏకే–4 రైఫిళ్లతో పాక్ సైన్యం ఒక్కసారిగా కాల్పులకు తెగబడింది. విచక్షణారహితంగా కాల్పులు జరిపి 16మంది ప్రాణాలు తీసింది. బియ్యం, విద్యుత్, పిండి వంటి నిత్యావసరాల ధరలు తగ్గించాలని, ప్రాథమిక హక్కులను కాపాడాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది శాంతియుత నిరసనలో పాల్గొన్నారు.

పీవోకేలో పాకిస్థాన్ ఆక్రమణలు, విధానాలకు వ్యతిరేకంగా సుమారు 60 వేల నుంచి 70 వేల మంది నిరసన చేపట్టారు. మరోవైపు మంగళవారం నాడు పీఓకేలో భద్రతా దళాల కాల్పుల్లో మృతిచెందిన 30మందికి, గాయపడిన 200మందికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఈద్గా మైదానం వద్దకు పాక్ సైన్యం చేరుకుంది. ఒక్కసారిగా మెరుపుదాడి చేసి నిరసన కార్యక్రమాన్ని హింసాత్మకంగా మార్చింది.

## దాడులు.. ప్రతిదాడులు

- పశ్చిమాసియాలో భీకర యుద్ధం
- ఆత్మరక్షణ పేరుతో విరుచుకుపడ్డ అమెరికా
- ఇరాన్ ప్రతీకార దాడులు
- హోర్ముజ్ జలసంధిని మూసివేసిన ఇరాన్



పశ్చిమాసియా మళ్లీ రగులుతోంది. ఆత్మరక్షణ పేరుతో ఇరాన్‌పై అమెరికా భీకరదాడులు చేస్తోంది. ఇరాన్‌పై దాడులు చేస్తామని ప్రకటించిన కొన్ని గంటల్లోనే అమెరికా దాడులకు దిగింది. టెహ్రాన్ లక్ష్యంగా చేసుకుని యూఎస్ సెంట్రల్ కమాండ్ దాడులు చేస్తోంది. క్షిపణులు, డ్రోన్లతో ఇరాన్‌లోని కీలక లక్ష్యాలపై దాడులు చేస్తోంది. ఇరాన్ దూకుడు చర్యలకు సమాధానంగానే ఈ దాడులు చేస్తున్నట్లు అమెరికా సైన్యం పేర్కొంది. ఇరాన్ లోని పలు లక్ష్యాలపై దాడులు చేసినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది.. ఇవి ట్రంప్ ఆదేశాల మేరకు కేవలం ఆత్మరక్షణ కోసం చేశామని పేర్కొంది. ఇరాన్‌లోని దక్షిణ ప్రాంతంలో భారీగా పేలుళ్లు జరిగాయి.

మినాబ్, బందర్ అబ్బాస్, సిరిక్, టెహ్రాన్ ప్రాంతాలపై అమెరికా దృష్టిసారించింది. ఇరాన్‌పై మొత్తం 49 తోమహాక్ క్షిపణలను ఈ దాడుల్లో వినియోగించినట్లు అమెరికా పేర్కొంది. దీంతోపాటు ఫైటర్ జెట్లు కూడా దాడుల్లో పాల్గొని పర్షియన్ గల్ఫ్ వద్ద ఇరాన్ రాడార్, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను దెబ్బతీసినట్లు వెల్లడించింది. మరోవైపు కాల్పుల విరమణ కోసం ఇరాన్ ప్రతినిధులు ప్రాధేయపడ్డారని ట్రంప్ వ్యాఖ్యానించారు. దీనిని ఇరాన్ కొట్టిపారేసింది.

### ఇరాన్ ప్రతిదాడులు

అమెరికా దాడుల నేపథ్యంలో ఇరాన్ ప్రతిదాడులకు దిగింది. అరబ్ దేశాలలోని అమెరికా ఎయిర్‌బేస్‌లపై ఇరాన్ దాడులు చేస్తోంది. అమెరికాకు చెందిన 18 కీలక ఎయిర్‌బేస్‌లను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ ఎయిర్‌ఫోర్స్, నేవీ దాడులు నిర్వహిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కీలక ప్రకటన చేసింది. హోర్ముజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు తెలిపింది. అమెరికా దాడుల నేపథ్యంలో అన్ని రకాల నౌకలకు హోర్ముజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు వెల్లడించింది. హెచ్చరికలు పక్కనపెట్టి హోర్ముజ్ దాటితే నౌకలపై దాడులు తప్పవని హెచ్చరించింది. రెండు చమురు ట్యాంకర్లపై ఐఆర్‌జీసీ దళాలు దాడులు కూడా చేశాయి. వాటికి అమెరికా యుద్ధనౌకలు సాయపడుతున్నట్లు ఆరోపించాయి. మరోవైపు కువైట్, బహ్రెయిన్ లోని అమెరికా స్థావరాలను ఇరాన్ టార్గెట్ చేసింది. బహ్రెయిన్ లోని షేక్ ఇసా ఎయిర్బేస్, కువైట్లోని అలీఅల్సలీమ్ ఎయిర్బేస్ పై డ్రోన్లు దాడి చేసినట్లు ఐఆర్జీసీ పేర్కొంది.

## ద్రవ్యోల్బణం అంటే నాకు భలే ఇష్టం: ట్రంప్



పశ్చిమాసియా ఘర్షణలతో అంతర్జాతీయంగా ద్రవ్యోల్బణ భయాలు ముసురుకున్నాయి. ఇప్పటికే భారత్ తో సహా పలు దేశాల్లో ఆ ప్రభావం కనిపిస్తోంది. చమురు మంటలతో అమెరికాలో మే నెల ద్రవ్యోల్బణ గణాంకాలు మూడేళ్ల గరిష్ఠానికి చేరిన నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గమ్మత్తుగా స్పందించారు. అసలు ఆ భయాలే అవసరం లేదన్నట్టుగా ఆయన మాట్లాడారు. "గణాంకాలు బాగున్నాయి. ద్రవ్యోల్బణం అంటే నాకు చాలా ఇష్టం" అని మీడియాతో వ్యాఖ్యానించారు.

అమెరికాలో కన్జూమర్ ప్రైస్ ఇండెక్స్ 4.2 శాతానికి పెరిగింది. ఏప్రిల్ 2023 తర్వాత ఇదే అత్యధికస్థాయి. ఇలాంటి సమయంలో ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అమెరికన్లు ఎదుర్కొంటున్న ఆర్థిక కష్టాలను లెక్కచేయని విధంగా ఆయన మాటలు ఉన్నాయని డెమోక్రాట్లు మండిపడుతున్నారు. "ద్రవ్యోల్బణాన్ని ప్రేమిస్తున్నానని ట్రంప్ చెప్తున్నారు. ఆయన మాటలు ప్రతిఒక్కరూ గమనించాలని అని డెమోక్రాటిక్ పార్టీ సోషల్ మీడియా వేదికగా ప్రచారం మొదలుపెట్టింది. నవంబర్ లో మధ్యంతర ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధ్యక్షుడి వ్యాఖ్యలు ప్రతిపక్ష పార్టీకి అస్త్రంగా మారాయి. ఆయన మాటలను విపక్ష నేతలు వక్రీకరించారంటూ రిపబ్లికన్ పార్టీ నేత మైక్ జాన్సన్ నష్టనివారణకు దిగినా ప్రయోజనం లేకపోయింది.

ఇదిలాఉంటే.. ఇంధన రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధిలో అంతరాయాల వల్ల అంతర్జాతీయంగా ఇంధన ధరలు భగ్గుమంటున్నాయి. దాంతో పలు దేశాలు స్థానికంగా చమురు, గ్యాస్ ధరలను పెంచుతుండటంతో సామాన్యులపై భారం పడుతోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఇరాన్ పై అమెరికా మరోసారి విరుచుకుపడటంతో బ్రెంట్ క్రూడ్ ఓ బ్యారెల్‌కు 2.47 శాతం పెరిగి, 95.40కు ఎగబాకింది.

# భారత్-ఏని వెంటాడిన దురదృష్టం

**అఫ్గాన్‌తో వన్డే మ్యాచ్‌లో ఓటమి - భారీస్కోరు చేసినా తప్పని ఓటమి - ముక్కోణపు సిరీస్‌లో కొంపముంచిన వర్షం**

ముక్కోణపు సిరీస్‌లో అఫ్గానిస్థాన్-ఏతో గురువారం జరిగిన రెండో వన్డే మ్యాచ్‌లో భారత్-ఏ జట్టు దురదృష్టవశాత్తూ ఓటమి పాలయింది. శ్రీలంకలోని దంబుల్లాలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్-ఎ నిర్ణీత 49 ఓవర్లలో(వర్షం కారణంగా కుదింపు) 349/9 పరుగులు చేసింది. వర్షం కారణంగా అఫ్గాన్-ఏ ఇన్నింగ్స్‌ను 38 ఓవర్లకు కుదించి.. టార్గెట్‌ను 294గా నిర్ణయించారు. ఛేదనలో అఫ్గాన్-ఏ 25.5 ఓవర్లకు 177/2 పరుగులు చేసింది. ఆ సమయంలో తిరిగి వర్షం రావటంతో మ్యాచ్ నిలిచిపోయింది. 12.1 ఓవర్లలో 117 పరుగులు చేయాల్సిన స్థితిలో సమీకరణం అఫ్గానిస్థాన్‌కు కొంచెం కష్టంగానే ఉంది. అయితే మ్యాచ్ ఇక కొనసాగించలేని పరిస్థితుల్లో డీఎల్ఎస్ విధానం ప్రకారం 4 పరుగుల తేడాతో అఫ్గాన్-ఏ విజయం సాధించినట్టు అంపైర్లు ప్రకటించారు. ఇమ్రాన్ 75 - నాటౌట్ , బహీర్ షా 51- నాటౌట్, హసన్ 34 రన్స్ చేశారు. భారత-ఏ బౌలర్లలో అర్షద్ ఖాన్, అనుకుల్ రాయ్ చెరో వికెట్ తీశారు.

అంతకు ముందు భారత్ ఏ జట్టు బ్యాటర్లు అదరగొట్టేశారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా 49 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 349 పరుగులు చేసింది. టీమిండియా బ్యాటర్లలో ప్రభ్ సిమ్రన్ సింగ్ (84), రుతురాజ్ గైక్వాడ్ (66), తిలక్ వర్మ (66) హాఫ్ సెంచరీలు సాధించారు. అఫ్గాన్ బౌలర్లలో అబ్దుల్లా 5 వికెట్లు తీసి.. భారత్ మరింత భారీ స్కోర్ చేయకుండా కట్టడి చేశాడు. అలానే సాఫి 3, ఇమ్రాన్ ఒక వికెట్ తీశారు.



ముక్కోణపు సిరీస్‌లో భాగంగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్ లో త్వరగానే పెవిలియన్‌కు చేరిన వైభవ్ సూర్యవంశీ ఈ సారి మాత్రం దుమ్ములేపాడు. ఆరంభం నుంచే దూకుడుగా ఆడటం మొదలు పెట్టాడు. అయితే, సిక్స్‌లు లేకుండా కేవలం ఫోర్లతోనే ఇన్నింగ్స్‌ను ఆడటం విశేషం. 22 బంతుల్లోనే 44 పరుగులు వ్యక్తిగత స్కోర్ వద్ద అబ్దుల్లా బౌలింగ్‌లో పెవిలియన్ చేరాడు.

మరోవైపు ప్రభ్ నిలకడగా ఆడుతూనే అప్పుడప్పుడు దూకుడు ప్రదర్శించాడు. ప్రియాంశ్ ఆర్య (8) త్వరగానే ఔటయ్యాడు. కానీ, రుతురాజ్, తిలక్ వర్మ జోడీ మాత్రం చెలరేగి ఆడింది. నిలకడగా ఆడుతూనే పరుగులు రాబట్టారు. ఈ క్రమంలో అర్ధ శతకాలు నమోదు చేశారు. ఆఖర్లో సూర్యాంశ్ షెడ్గే (40), అనుకుల్ రాయ్ (16లి) వేగంగా ఆడారు. కానీ, స్వల్ప వ్యవధిలో వికెట్లను కోల్పోవడంతో భారత్ 350 మార్క్‌ను అందుకోలేకపోయింది. మొత్తంగా అఫ్గాన్ జట్టు ముందు 350 పరుగుల టార్గెట్‌ను టీమిండియా నిర్దేశించింది.




## భారత జట్టులోకి రాహుల్ ద్రవిడ్ వారసుడు

*భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, దిగ్గజ బ్యాట్స్‌మెన్ రాహుల్ ద్రవిడ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తనదైన బ్యాటింగ్‌తో క్రికెట్ ప్రియులను అలరించాడు. అలానే కోచ్ గా మారి.. భారత్‌కు పలు ఐసీసీ టోర్నీలు అందించాడు. తాజాగా ఆయన వారసుడు టీమిండియా జెర్సీని ధరించనున్నాడు. ద్రవిడ్ చిన్న కుమారుడైన వికెట్ కీపర్, బ్యాటర్ అన్వయ్ ద్రవిడ్‌కు భారత అండర్-19 జట్టులో చోటు దక్కింది. ఈ జట్టు వచ్చే నెలలో శ్రీలంకతో వన్డే సిరీస్ ఆడనుంది*

*శ్రీలంక పర్యటనకు బీసీసీఐ అండర్19 జట్టును ప్రకటించింది. ఈ జట్టుకు యశ్‌వర్ధన్ సింగ్ చౌహాన్ సారథిగా వ్యవహరించనున్నాడు. కాగా జులై 4న ప్రారంభమయ్యే ఈ పర్యటనలో టీమిండియా-19 శ్రీ లంకతో వన్డే, ఫోర్ డే మ్యాచ్‌లు ఆడనుంది. వన్డే జట్టులోని ఇద్దరు వికెట్ కీపర్ బ్యాటర్లలో ఒకడిగా అన్వయ్‌కు సెలక్టర్లు అవకాశం ఇచ్చారు. గతేడాది నవంబరులో చివరగా అన్వయ్ ద్రవిడ్ భారత అండర్19 జట్టుకు ప్రాతినిథ్యం వహించాడు. స్వదేశంలో అఫ్గానిస్థాన్ అండర్19 జట్టుతో ఆడిన భారత్ 'బి' జట్టులో అతడు సభ్యుడిగా ఉన్నాడు. దేశీ క్రికెట్‌లో సత్తా చాటుతున్న ఈ వికెట్ కీపర్ బ్యాటర్‌కు సెలక్టర్లు తాజాగా మరోసారి అవకాశం ఇచ్చారు.*

**భారత అండర్-19 వన్డే జట్టు**

*సాగర్ విర్క్, యశ్‌వర్ధన్ సింగ్ చౌహాన్ (కెప్టెన్), లక్ష్య రాయచందాని (వైస్ కెప్టెన్), వినీత్ వీకే, అర్జున్ రాజ్‌పుత్, కుషాగ్రా ఓజా, రజత్ బఘేల్ (వికెట్ కీపర్), అన్వయ్ ద్రవిడ్ (వికెట్ కీపర్), అన్మోల్జీత్ సింగ్, వూట్కూరి యశ్వీర్ గౌడ్, రోహిత్ అనిల్ యాదవ్, శవిన్ వి, కావ్యా పరేశ్ పటేల్, మోహిత్ ఉల్వా. ఇషాన్ సూద్.*

# వన్డేల్లో అగ్రస్థానంలో టీమిండియా



అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తాజాగా విడుదల చేసిన పురుషుల వార్షిక వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. గత మూడేళ్ల ప్రదర్శనను పరిగణనలోకి తీసుకుని ఐసీసీ ఈ ర్యాంకింగ్స్‌ను ప్రకటించింది. అయితే, ఈ ప్రక్రియలో భారత్ రేటింగ్ పాయింట్లు 119 నుంచి 118కి స్వల్పంగా తగ్గాయి. దీంతో తొలి రెండు స్థానాల్లో ఉన్న భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య పాయింట్ల వ్యత్యాసం 8 నుంచి 5 పాయింట్లకు పడిపోయింది. ప్రస్తుతం కివీస్ జట్టు రెండు పాయింట్లను మెరుగుపరుచుకుని 113 రేటింగ్ పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతోంది. ఇక ప్రపంచ ఛాంపియన్ ఆస్ట్రేలియా జట్టు ఎలాంటి మార్పు లేకుండా 109 పాయింట్లతో మూడో స్థానాన్ని దక్కించుకుంది.

టాప్-10లో జరిగిన ఏకైక మార్పు.. పాకిస్థాన్‌ను వెనక్కి నెట్టి దక్షిణాఫ్రికా (102) నాలుగో స్థానానికి చేరుకుంది. కాగా, వన్డేలతో పాటు టీ20 ర్యాంకింగ్స్‌లోనూ భారత్ నం.1 స్థానంలోనే కొనసాగుతుండటం విశేషం. టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉంది. మహిళల వన్డే , టీ20ఐ జాబితాలు రెండింటిలోనూ ఆస్ట్రేలియా నం. 1 స్థానంలో ఉంది.

# మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్ విశ్లేషణ..

## - ఫిఫా వరల్డ్ కప్ స్పెయిన్ గెలుస్తుందట

ఫుట్‌బాల్ సంబరం మొదలయింది. గురువారం అర్ధరాత్రి అమెరికా వేదికగా ఫిఫా వరల్డ్ కప్ ప్రారంభయింది. ఫిఫా ప్రపంచ కప్‌కు అమెరికా, మెక్సికో, కెనడా సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. ఈ క్రమంలో 48 దేశాలు పోటీ పడే ఈ వరల్డ్ కప్ లో ఎవరు విజేతగా నిలుస్తారనేది ఆసక్తికకరంగా మారింది. ఒకప్పుడు ఫుట్‌బాల్ ప్రపంచ కప్ విజేత ఎవరో అంచనా వేయడానికి 'అక్టోపస్'ని ఉపయోగించిన సంగతి తెలిసిందే. మరి ఇప్పుడు మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హయాంలో ఉన్నాం. దీంతో యూనివర్సిటీ ఆఫ్ ఇన్స్‌బర్క్ (ఆస్ట్రియా) ప్రొఫెసర్ అచీమ్ జెలీస్ అల్గారిథం రెడీ చేసి ఆ ఫలితాన్ని వెల్లడించారు.

తన అల్గారిథమ్ రెండు దశల్లో పనిచేస్తుందని ప్రొఫెసర్ అచీమ్ తెలిపారు. మొదటి స్టెప్... అన్నీ టీములు, ఆటగాళ్ల బలాలను అంచనా వేయడానికి, అధునాతన గణాంక నమూనాలు, బుక్ మేకర్లు, నిపుణుల అభిప్రాయాలను నమోదు చేశారు. ఇక రెండో దశలో.. మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్ ఆయా జట్లలో ఏది బెస్ట్ అనేది తేలుస్తుంది. అందుకోసం మేం ఇచ్చిన వివరాలన్నింటినీ క్రోడీకరించి విశ్లేషిస్తుంది. అందుకోసం మేం దాదాపు లక్షకుపైగా సిమ్యులేషన్లను నిర్వహించాం..





ఇందులో స్పెయిన్ 14.5 శాతంతో విజేతగా అవతరిస్తుందని వచ్చింది. ఆ తర్వాత. ఇంగ్లాండ్ (12.4 శాతం), ఫ్రాన్స్ (124 శాతం), జర్మనీ (11.2 శాతం), పోర్చుగల్ (8.9 శాతం), అర్జెంటీనా (8.2 శాతం)కు అవకాశాలు ఉన్నాయని అచీమ్ విశ్లేషించారు. పోర్చుగల్ జట్టులో క్రిస్టియానో రొనాల్డో, అర్జెంటీనా జట్టులో లియోనాల్ మెస్సి ఉన్న సంగతి తెలిసిందే.

ప్రపంచ కప్ బరిలోకి దిగిన అన్ని జట్ల గత ఎనిమిదేళ్ల గణాంకాలను.. ఆటగాళ్ల బలాలు, బలహీనతలతోపాటు జట్టు సాదించిన విజయాలను పొందుపరిచాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బుక్ మేకర్లు, నిపుణుల అభిప్రాయాలను అల్గారిథమ్‌కు ఇచ్చాం.

గత టోర్నీల్లో ఎలా ఆడారనే విశ్లేషణలు అందించాం. క్లబ్, జాతీయ జట్టు తరపున స్టార్ ప్లేయర్లు ఏ విధంగా ఆటతీరు ప్రదర్శించారు? ఎన్ని గోల్స్ చేశారు? అనేవి యాడ్ చేశాం. ఇప్పుడున్న ఆటగాళ్ల నాణ్యత, భవిష్యత్ సామర్థ్యం, మార్కెట్లో విలువను వంటి విషయాలను పొందుపరిచి అల్గారిథమ్‌కు ఇచ్చామని అచీమ్ తెలిపారు.

చైతన్య రథం
సినిమా
శుక్రవారం 12 జూన్ 2026 XI



# మైలురాయిగా నిలుస్తుంది..

## 'సింగ్ గీతం'పై మెగాస్టార్ పోస్ట్

లెజెండరీ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు, క్రియేటివ్ ఫిల్మ్‌మేకర్ నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో రూపుదిద్దుకున్న చిత్రం 'సింగ్ గీతం' జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. వైజయంతి మూవీస్, స్వప్న సినిమా సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఆయాన్, అహల్యా ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా..శాలిని కొండెపూడి కీలక పాత్ర పోషిస్తున్నారు. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమాపై టాలీవుడ్‌లో మంచి అంచనాలు ఉన్నాయి. పలువురు ప్రముఖులు ఈ సినిమా గురించి పోస్టులు పెడుతున్నారు. దర్శకధీరుడు రాజమౌళి, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ వంటి వారు సింగీతం కోసం ఈ సినిమాను చూస్తామంటూ.. ఇప్పటికే ప్రకటించారు. ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవి .. 'సింగ్ గీతం' టీమ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ చేసిన ట్వీట్‌తో.. ఈ సినిమాకు మంచి బజ్ వచ్చింది. సింగీతం శ్రీనివాసరావు.. తెలుగు సినిమా పరిశ్రమకు ఆయన ఒక భీష్మాచార్యుడు. ఆయన ఒక అమూల్యమైన ఆస్తి, ఒక నిధి. దర్శకుడిగా ఎన్నో విజయవంతమైన చిత్రాలు అందించడమే కాకుండా, ఎంతోమంది కళాకారులకు అవకాశాలు కల్పించి, వారి జీవితాలకు మార్గదర్శకుడయ్యారు. అలాంటి మహోన్నత వ్యక్తి దర్శకత్వంలో ఈ నెల 12వ తేదీన 'సింగ్ గీతం' సినిమా విడుదలై, ఇండియన్ సినిమాలో మరొక మైలురాయిగా నిలుస్తుందని, పెద్ద విజయం సాధించాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.. అంటూ చిరంజీవి చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది.

# 'ధురంధర్' బాగా నచ్చింది..



సూపర్ హిట్ చిత్రం 'ధురంధర్'పై పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ ప్రశంసలు కురిపించారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన 'ధురంధర్ , 'బారాముల్లా' చిత్రాల గురించి మాట్లాడారు. ధురంధర్ మొదటి భాగం తనకు నచ్చిందని పవన్ చెప్పారు. కథను చాలా ధైర్యంగా చూపించారని అన్నారు. దర్శకుడు ఇలాంటి గొప్ప కథను తెరకెక్కించిన విధానం ఆకట్టుకుందన్నారు. ముఖ్యంగా మేకింగ్ స్టైల్ బాగుందని ప్రశంసించారు. తాను బిజీగా ఉండడం వల్ల 'ధురంధర్ 2' చూడలేకపోయినట్లు వెల్లడించారు. ఇక తనకు హారర్ జానర్ సినిమాలంటే ఇష్టమని తెలిపిన పవన్ 'బారాముల్లా' గురించి ప్రస్తావించారు. 1980ల చివర్లో తాను షూటింగ్ కోసం శ్రీనగర్ వెళ్లిన రోజులను గుర్తుచేసుకున్నారు. నాకు హారర్ సినిమాలు చూడడం అంటే ఆసక్తి. అవి మన మనసును కథలో పూర్తిగా లీనం చేస్తాయి. నాకు నిద్ర రానప్పుడు ఏదైనా హారర్ సినిమా చూస్తాను. కశ్మీర్ నేపథ్యంలో తెరకెక్కిన 'బారాముల్లా' నాకు పాత జ్ఞాపకాలను గుర్తుచేసింది. నేను 1987–1989లో షూటింగ్‌ల కోసం కశ్మీర్ వెళుతుండేవాడిని. అప్పుడే అక్కడ గందరగోళాన్ని స్వయంగా చూశాను. కశ్మీరీ పండిట్లు పడిన బాధలను గమనించాను. ఎవరైనా గెట్‌అవుట్.. ఇక్కడినుంచి వెళ్లిపోండి అంటే నాకు నచ్చదు. దాన్ని భరించడం చాలా కష్టం. బహుశా 'బారాముల్లా'లో ఉన్న ఆ భావోద్వేగమే నాకు సినిమా నచ్చేలా చేసిందేమో అని పవన్ అన్నారు.

# వరలక్ష్మికి దర్శకుడు సంజీవ్ క్షమాపణలు



వరలక్ష్మి శరత్‌కుమార్ కీలక పాత్రలో సంజీవ్ మేగోటి దర్శకత్వం వహించిన 'పోలీస్ కంప్లైంట్' సినిమా ఈ నెల 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రమోషన్ కార్యక్రమాల్లో దర్శకుడు సంజీవ్... హీరోయిన్ వరలక్ష్మీ శరత్‌కుమార్‌ను ఉద్దేశించి వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. అగ్రిమెంట్ ఉల్లంఘించి ప్రమోషన్స్‌కు దూరంగా ఉన్నారని, డబ్బింగ్‌కు సహకరించలేదని, సినిమా కాన్సెప్ట్ మాదిరిగానే కర్మ ఆమెను వదిలి పెట్టదని వ్యాఖ్యలు చేశారు. అయితే తాజాగా ఆయన ఆమెకు సారీ చెబుతూ ఓ వీడియో విడుదల చేశారు. అందులో ఆయన మాట్లాడుతూ 'వరలక్షీ కోసమే ఈ కథ రాసుకున్నా. ఈ సినిమా ప్రారంభం నుంచి సపోర్ట్ చేశారు. కానీ విడుదల డేట్ ఫిక్స్ అయిన తర్వాత వరలక్షితో ప్రమోషనల్ ఈవెంట్ చేయాలనుకున్నా. ఆమె రాలేదని బాధతో కొన్ని మాటలు దొర్లాయి. సినిమాను జనాల్లోకి తీసుకెళ్లాలన్న తపనతో వచ్చిన మాటలే తప్ప.. ఆమెను నిందించాలని కాదు. చాలామంది నా సన్నిహితులు మీరు ఎప్పుడు ఇలా మాట్లాడరు కదా.. ఎందుకిలా? అని అడిగాను. దీనికి నేను బాధపడ్డాను. నా మాటలకు వరలక్ష్మి ఫీలయ్యారు.. అందుకు ఆమెను క్షమాపణ చెబుతున్నా. జనాలు కూడా ఇవన్నీ మరచిపోయి సినిమాను ఆదరించండి. ఇందులో వరలక్ష్మి పవర్‌ఫుల్, సీరియస్ రోల్ చేశారు. మంచి సినిమా అవుతుంది' అని అన్నారు.

సంజీవ్ మేగోటి ఇటీవల చేసిన ఆరోపణలపై నటి వరలక్ష్మి కూడా స్పందించారు. 'నా సినిమా టీమ్ కు అవసరం ఉన్న ప్రతిసారి నేను అందుబాటులో ఉన్నా. ఇటీవల జరిగిన వేడుకలో దర్శకుడు ఏం మాట్లాడారో నాకు పూర్తిగా తెలీదు. అయితే కొన్ని విషయాల్లో నాకంటూ సొంత అభిప్రాయాలు ఉంటాయి. అందుకే చిత్ర బృందం చేస్తోన్న ఆరోపణల గురించి బహిరంగంగా చర్చించాలని అనుకోవడం లేదు. అయితే నేను అందరిలా బయట ఎలా పడితే అలా మాట్లాడలేను. నా పని నేను చేసుకుంటూ వెళ్లిపోతాను' అని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.

### భారతీరాజా..

# మీరే నా సర్వస్వం

**- నటి రాధిక భావోద్వేగ పోస్టులు**



దిగ్గజ దర్శకుడు భారతీరాజా కన్నుమూయటంతో ఆయనతో విడదీయరాని అనుబంధం ఉన్న నటి రాధిక తట్టుకోలేకపోతున్నారు. భారతీరాజాను తన గురువుగా భావించే రాధిక సందర్భం వచ్చినప్పుడల్లా ఆయనపై ఉన్న అభిమానాన్ని వెల్లడిస్తూనే ఉంటారు. ఆయన మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నానంటూ తాజాగా వరుస పోస్టులు పెట్టారు. ఆయనతో దిగిన ఫొటోలను పంచుకున్నారు. 'మీరే నా సర్వస్వం... అని రాసుకొచ్చారు. ఆయన లేరని తెలిసి తన హృదయం ముక్కలైందన్నారు. "నన్ను తీర్చిదిద్దిన వ్యక్తులు ఇద్దరు. నేను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే కారణం వాళ్లే. ఒకరు నా తల్లి, మరొకరు నా గురువు భారతీరాజా. ఒక్క ఏడాదిలోనే వీళ్లిద్దరినీ నేను కోల్పోయాను. ఈ వేదనను మాటల్లో వివరించలేకపోతున్నాను.ఏంచెప్పాలో కూడా అర్థం కావడంలేదు. హృదయం బరువెక్కింది. నా బాధను అర్థం చేసుకుని, నాతోపాటు నిలబడి, అండగా నిలిచిన ప్రతిఒక్కరికీ నేను తలవంచి నమస్కరిస్తున్నాను. వారి జ్ఞాపకాలు, వారు నాకు నేర్పిన జీవిత పాఠాలు నాతో ప్రయాణిస్తూనే ఉంటాయి" అని రాసుకొచ్చారు. ఇక సినీ వేడుకల్లో భారతీరాజా అంటే తనకు ఎంత ఇష్టమో చెప్పిన వీడియోను ఆమె పంచుకున్నారు. భారతీరాజా సర్.. మీరే నా సర్వసం. మీ ఆత్మకు శాంతి చేకూరాలి' అని క్యాప్షన్ పెట్టారు.

రాధికను ఇండస్ట్రీకి పరిచయం చేసింది భారతీరాజానే. 1977లో వచ్చిన తమిళ మూవీ '16 వయదినిలే'తో దర్శకుడిగా మారిన ఆయన తన రెండో సినిమా 'కిళక్కే పొగమ్ రైల్‌తో రాధికను నటిగా కోలీవుడ్‌కు పరిచయం చేశారు. ఆ సినిమా హిట్ కావడంతో ఆమెకు వరుస అవకాశాలు వచ్చాయి. తనను స్టార్ హీరోయిన్‌గా తీర్చిదిద్దిన గురువుగా భారతీరాజా పై రాధికకు అపారమైన గౌరవం ఉంది. ఆయన కూడా తన విజయాల్లో రాధిక భాగమని ఎప్పుడూ చెప్పేవారు. ఇటీవల కూడా రాధిక ఆయన్ని కలవగా.. ఆమె నటించిన 'తాయ్‌కళావి'కి నేషనల్ అవార్డు వస్తుందని అభినందించారు. ' అవార్డు వస్తే మీ పాదాల దగ్గర పెడతాను' అని ఆమె తన గురువుపై ఉన్న గౌరవాన్ని చాటుకున్నారు. ప్రస్తుతం రాధిక షేర్ చేసిన పోస్టులు వైరల్ అవుతున్నాయి.

# చివరి కోరిక తీరకుండానే..



తన బంధువులందరినీ ఒకే చోటికి పిలిచి, పెద్ద విందు ఏర్పాటు చేసి అందరితో కలిసి చివరి రోజుల్లో సంతోషంగా గడపాలని దర్శక దిగ్గజం భారతీరాజా ఆశపడ్డారని, అయితే, ఆ కోరిక నెరవేరకుండానే ఆయన కన్నుమూశారంటూ బంధువులు కన్నీటిపర్యంతం అయ్యారు. బుధవారం చెన్నైలో కన్నుమూసిన భారతీరాజా పార్థివ దేహాన్ని స్వస్థలం తేని జిల్లాలోని అల్లి నగరం (కీరైకల్ స్ట్రీట్) తీసుకెళ్లారు. భారతీ రాజ తల్లిదండ్రులు పెరియమాయ దేవార్, కరుత్తమ్మ అక్కడే నివసించే వారు. భారతీరాజా తోబుట్టువులైన చెల్లెలు భారతి తన అన్నయ్యను గుర్తుచేసుకుంటూ రోదించారు. 'అన్నయ్యకు తాను అంటే చాలా ఇష్టమని, అందుకే తన అసలు పేరైన చిన్నస్వామిని మార్చుకుని.. తన పేరులోని మొదటి భాగాన్ని (భారతి), అన్నయ్య జయరాజ్ పేరులోని రెండో భాగాన్ని (రాజా) కలిపి 'భారతీరాజా' అని పేరు మార్చుకున్నారని పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచే కథలు చెప్పడం, నాటకాలు వేయడం ఆయనకు అలవాటు' అని కన్నీళ్లు పెట్టుకున్నారు.

ఆయన బంధువులు సుబ్బురాజ్,రవి మాట్లాడుతూ.. కొన్నేళ్ల క్రితం వరకు ఆయన సొంత ఊరికి, తను చిన్నప్పుడు పెరిగిన ఇంటికి తరచూవచ్చేవారన్నారు. గతంలో కంబమ్ ప్రాంతంలో జరిగిన ఒక కుటుంబ వేడుకకు వచ్చినప్పుడు బంధువులందరినీ చూసి ఎంతో సంబరపడ్డారని పేర్కొన్నారు. సొంత వాళ్లందర్నీ పిలిచి ఒక పెద్ద విందు ఇవ్వాలని ఎప్పుడూ అనేవారని, కుమారుడు మనోజ్ మరణించడంతో ఆయన మానసికంగా తీవ్రంగా కుంగిపోయారన్నారు. దాంతో ఆ విందు కోరిక నెరవేరకుండానే నిష్క్రమించారు అని పేర్కొన్నారు.

### తోటలోనే అంత్యక్రియలు..

తాను మరణిస్తే తేని జిల్లాలోని దేవదానపట్టి కాట్రోడ్ పరిసరాల్లో ఉన్న తన సొంత తోటలోనే (ఫామ్ హౌస్) అంత్యక్రియలు నిర్వహించాలని ఆయన తరచూ చెప్తుండేవారని, ఆయన చివరి కోరిక మేరకే భౌతికకాయాన్ని తేని జిల్లాకు తీసుకొచ్చి అక్కడే అంత్యక్రియలు నిర్వహించామని బంధువులు తెలిపారు.




# మొదటి వారం అదరగొట్టిన 'పెద్ది'

మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ 'పెద్ది' మొదటి వారం కలెక్షన్లు దుమ్మురేపింది. 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో రూపొంది, జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వచ్చిన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా చిత్రం 'పెద్ది'. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. కేవలం 7 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.345 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ను రాబట్టింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ మేకర్స్ అధికారికంగా ఓ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో రామ్ చరణ్ ఊరమాస్ లుక్, గుబురు గడ్డం, ముక్కుకు పోగు.. ఇలా సరికొత్త అవతారంలో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.